ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

సోమవారం, ఆగస్టు 24, 2009
తొమ్మిదవ సమావేశము, సంపుటము VI నంబరు 3
విరోధినామ సంవత్సర బాధ్రపద శు.4

**MONDAY, THE 24th AUGUST, 2009**

**NINTH SESSION, VOLUME VI, NO.3**

**2 BHADRA, 1931 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వి. భూపాల్‌రెడ్డి<br>శ్రీ వాసిరెడ్డి వరద రామారావు<br>డా. రాయపాటి శ్రీనివాస్<br>డా. మసాల పద్మజ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి. శివరావు<br>శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోస్<br>శ్రీ ఎ. రాంరెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీమతి వి. గిరిజాసుందరి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయి లక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| మార్షల్ | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎల్. తిరుమలరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

## సోమవారం, ఆగస్టు 24, 2009

### విషయ సూచిక

1. సభా కార్యక్రమము ః

విషయము : వాయిదా తీర్మానముల అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు ః

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు ః

4. అర్జీల సమర్పణ ః

5. లఘుచర్చ ః

విషయం : ప్రోటోకాల్, సౌకర్యాలు, విశేషాధికారాలతో సహా శాసనపరిషత్తు సభ్యుల విధులు, బాధ్యతలపై చర్చ.

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
**2009, ఆగస్టు 24వ తేది, సోమవారము**

**తొమ్మిదవ సమావేశపు పదిహేనవరోజు**

**(సభ ఉదయం గం.10.00 లకు ప్రారంభమయింది. అధ్యక్ష స్థానంలో గౌరవ ఛైర్మెన్ ఉన్నారు.)**

### సభాకార్యక్రమము

### వాయిదా తీర్మానముల అనుమతి గురించి

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (అసెంబ్లి) ః అధ్యక్షా, అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము.

శ్రీ దాడి వీరభద్రరావు (విశాఖపట్నం) ః అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించిన శ్రీ కోదండ రామస్వామి దేవస్థానంలో నగలు అపహరణ జరిగి కుదువ పెట్టడం జరిగింది. కాబట్టి ఈ అంశం మీద చర్చ జరపాలని అందుకుగాను తగిన సమయం కేటాయించాలని కోరుతున్నాము.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుః అధ్యక్షా, మంత్రిగారు ఉన్నారు. దురదృష్టవశాత్తు మేము కూడా అదే ఇచ్చాము.

మిస్టర్ ఛైర్మన్ః దురదృష్టం ఏమిటి?

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుః వెంకటరెడ్డిగారు మంత్రి అయ్యారు, నాకు సంతోషమే. కానీ దురదృష్టంఅని ఎందుకు అంటున్నానంటే ఇప్పుడు ఈ అంశం వారి క్రిందకు వచ్చిందనీ, వారు హ్యాండిల్ చేయాలనీ అంటున్నాను. ఆ దేవాలయంలో అపహరణలు జరిగాయి. ఇంతకుముందు గాదె వెంకటరెడ్డిగారి ఆధ్వర్యంలో ఒక కమిటి వేయడం జరిగింది. ఆ ఉత్తర్వును ఇంప్లిమెంట్ చేస్తే ఈ బాధలు ఉండవు.

మిస్టర్ ఛైర్మన్ః బిఏసి.,లో మీరు సజెస్ట్ చేశారు. It is a short discussion. It was approved in the B.A.C. and it was also circulated to the Members.

శ్రీ దాచూరి రామిరెడ్డి (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) ః అధ్యక్షా....

(అంతరాయం)

MR.CHAIRMAN: I will ask the Minister.

శ్రీ గాదె వెంకటరెడ్డి (దేవాదాయశాఖమంత్రి) ః అధ్యక్షా, వెంకటేశ్వరస్వామి అంటే వేలాదికోట్ల ప్రజానీకానికి ముఖ్యంగా హిందువులకు ఆరాధ్యదైవం. వేల కోట్ల రూపాయలకు సంబంధించింది. తిరుమల అనుబంధ దేవాల

యమైన శ్రీకోదండ రామస్వామి దేవాలయంలో ఒక ఇన్సిడెంట్ జరిగింది. దాని మీద అసెంబ్లీలో అడ్జర్న్మెంట్ మోషన్ ఇచ్చారు. I have clearly said that in the Assembly I will make a statement. ఇక్కడ కూడా స్టేట్మెంట్ చేయడానికి అభ్యంతరం లేదు. మళ్లీ చెబుతున్నాను. ఇదివరలో సజెస్ట్ చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం విషయంలో షార్ట్‌డిస్కషన్ అలా చేస్తే బాగుంటుందని అన్నారు. సజెస్ట్ చేశారు. అంగీకరించాను.

MR.CHAIRMAN: It was already approved by the B.A.C. Only you have to fix up the date.

శ్రీ గాదె వెంకటరెడ్డిః డిస్కషన్ అలా చేసినా సంతోషమే. First of all I will make a statement on this particular issue. Then you will have a special discussion. Tomorrow I will make a statement in the Assembly.

మిస్టర్ ఛైర్మన్ః స్టేట్మెంట్ ఇస్తామన్నారు.

శ్రీ దాడి వీరభద్రరావుః ఎప్పుడు ఇస్తారు?

SRI GADE VENKATA REDDY: If it is not possible tomorrow, day after tomorrow I will make a statement in the Assembly.

శ్రీ దాడి వీరభద్రరావుః మంత్రిగారు ఉంటారు, కాబట్టి చర్చ వారు ఉన్నప్పుడు తీసుకుంటే మంచిది.

SRI GADE VENKATA REDDY: There are two aspects here. ~~ఈ~~ ఇన్సిడెంట్ ఒకటి. ఇక టి.టి.డి., విషయంలో సభ్యుల అభిప్రాయాలు తెలుసుకోవాలని ఉంది. దాని గురించి ఒక సెపరేట్ డిస్కషన్ పెట్టినా మంచిదే. తమరి అభిప్రాయం మేరకు అలా కట్టుబడి ఉంటాను.

శ్రీ దాడి వీరభద్రరావుః టిటిడి., చర్చలో ఇది కూడా ఒక భాగం. ఎలాగూ మంత్రిగారు ఉంటారు. ఎల్లుండి పోస్ట్ చేస్తే సరిపోతుంది.

SRI GADE VENKATA REDDY: Statement is different from discussion. You want to combine both statement and discussion or you want separate issues? It is left to the choice of the Members and the Chair.

శ్రీ దాడి వీరభద్రరావుః రెండూ కలిపి చేయండి. రేపే మంత్రిగారు అసెంబ్లీలో స్టేట్మెంట్ ఇస్తారు. ఎల్లుండి ఇక్కడ ఇవ్వమనండి.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు

## ఎస్.ఎస్.సి., ఇంటర్మీడియట్ బోర్డుల విలీనం

ప్రశ్న నెం:131 (2625)

సర్వశ్రీ దాచూరి రామిరెడ్డి, గిడుగు రుద్రరాజు (తూర్పుగోదావరి), చిగురుపాటి వరప్రసాద్ (కృష్ణా, గుంటూరు);

గౌ. సెకండరీ విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) ఇంటర్మీడియట్ విద్యామండలి స్వయం ప్రతిపత్తిగల సంస్థయేనా;

ఆ) సెకండరీ పరీక్షల బోర్డును ఇంటర్మీడియట్ విద్యా మండలిని ఈఒకటిగా విలీనం చేసి, ఒకే విధమైన నియమావళిని రూపొందించే ప్రతిపాదన ఏదైనా ఉందా;

ఇ) నియామకాలు, పదోన్నతిలలో ఏకీకృత సర్వీసు నిబంధనలను రూపొందించే ప్రతిపాదన ఏదైనా ఉందా?

సెకండరీ విద్యాశాఖ మంత్రిగారు (శ్రీ డి. మాణిక్యవరప్రసాదరావు):

అ) అవునండి

ఆ) లేదండి

ఇ) లేదండి

శ్రీ దాచూరి రామిరెడ్డి: మాధ్యమిక విద్యాశాఖను విస్తరించి, ఇంటర్మీడియట్ బోర్డ్‌ను కూడా తన పరిధిలో తీసుకొని వచ్చిన తరువాత రెండు పరీక్షల బోర్డులలో ఒక దానిని అటానమస్‌గా, మరొక దానిని డిపార్ట్‌మెంట్‌లో భాగంగా ఉంచడం సరైనదా? అటనమస్‌గా ఉన్న సందర్భంలో ఏదైనా పరీక్షలకి సంబంధించిన పేపర్ వాల్యూ ్యషన్ ఉండాలంటే, వెంటనే అమలుచేస్తున్నారు. ఎస్‌ఎస్‌సి బోర్డ్‌లో అటువంటి ప్రతిపాదన వస్తే ప్రతీదీ ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ వారు ఆమోదిస్తున్నారా? తేడా ఉంది, కాబట్టి ఒకే శాఖ ఉంటే రెండిటిని అటానమస్ చేయమనండి. ప్రమోషన్ రూల్స్ ఇతరత్రా ఒక పద్ధతిలో చేయమనండి. అలా చేయడానికి ఆలోచన చేస్తారా?

శ్రీ బి. మోహన్‌రెడ్డి (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్) : అధ్యక్షా, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎగ్జామినేషన్, అదే విధంగా సెకండరి ఎగ్జామినేషన్ బోర్డ్‌ను రెండు శాఖలను ఒకే మంత్రి క్రిందకు తీసుకువచ్చారు. తరతరాలుగా హయ్యర్ ఎడ్యుకేషన్, స్కూల్ ఎడ్యుకేషన్ వేరువేరుగా ఉండేవి. ఈ రోజు రెండూ శాఖలు ఒక దగ్గరకు వచ్చాయి. ఇంటర్మీడియట్ వారు ఏమంటున్నారంటే, మెర్జ్ అవుతుంది కాబట్టి మా పరిస్థితి ఏమిటిని అడుగుతున్నారు. ఇప్పటికే స్కూల్ ఎడ్యుకేషన్ అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. దీనిలో రెండు బోర్డ్‌ల ఉద్యోగస్తులకు సంబంధించిన సర్వీస్ రూల్స్ ఎలా ఉంటాయి? ఒక శాఖలో వస్తే రెండు ఎగ్జామినేషన్స్ బోర్డ్ ఎలా కండక్ట్ చేస్తుంది. అనేక రకాల సమస్యలున్నాయి. ప్రమోషన్స్ ఏ విధంగా ఇస్తారు? సర్వీస్ రూల్స్ ఏ విధంగా చేస్తారు. ఈ సమస్యలన్నింటికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ గిడుగు రుద్రరాజు: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబేయే ఇటువంటి యాక్టివిటి ఇతర రాష్ట్రాలలో ఇంప్లిమెంట్ చేస్తున్నారా? కమిటిని ప్రభుత్వం ఏమైనా నిర్ణయించిందా? స్టడీ చేసిన తరువాత ఇంప్లిమెంట్ చేస్తారా? సబ్జక్ట్ ప్యాట్రన్ విషయంలో ఉద్యోగస్థులకు అభద్రతాభావం ఉంది. రెండూ మెర్జ్ చేయడంవల్ల ఎస్ఎస్సి. బోర్డ్‌లో ఉద్యోగవకాశాలు ఉంటాయి. దాని మీద ప్రభుత్వం వివరణ ఇవ్వాలి.

ఉ. 10.10

శ్రీ చుక్కా రామయ్య (నల్గొండ, వరంగల్, ఖమ్మం) : అధ్యక్షా, అన్ని రాష్ట్రాలలో ఇంటర్మీడియట్ విద్య కూడా పాఠశాల విద్యలో భాగంగా ఉన్నా, 1972 వ సంవత్సరంలో స్వర్గీయ పి.వి. నరసింహారావు గారు రాష్ట్రం యొక్క భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఇంటర్మీడియట్ విద్యకు ఒక అటానమస్ బాడీని నియమించిన మాట వాస్తవమేనా? అలా నియమించడం వల్ల ఈ 30 సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో ఏమైనా సాంకేతిక విద్యకు సంబంధించి ప్రగతి వచ్చినట్లు ప్రభుత్వం గుర్తించిదా? దీని మీద అధ్యయనం చేసి ఈ నిర్ణయం తీసుకున్నారా? ఇది పరిపాలనా సంబంధమైన నిర్ణయమా లేక రాజకీయపరమైన నిర్ణయమా తెలియచేయవలసిందిగా మంత్రి గారిని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూలు) : అధ్యక్షా, స్కూల్ ఎడ్యుకేషన్ మీద వివరంగా చర్చ జరిగినప్పుడు ప్రభుత్వం ఏకీకృత సర్వీసు రూల్సుకు కట్టుబడి ఉందని విద్యా శాఖ మంత్రి గారే అన్నారు. ఇక్కడ సమాధానమేమో లేదండీ అన్నారు. దీని మీద వివరణ ఇవ్వాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు (కృష్ణా, గుంటూరు) : అధ్యక్షా, ఇంటర్మీడియట్ విద్యను ప్రస్తుతం మాధ్యమిక విద్య శాఖ పరిధిలోకి తీసుకువచ్చారు. ప్లస్ 2 తో పాటు రాష్ట్ర సిలబస్ కూడా పార్లల్‌గా కొనసాగుతోంది. భవిష్యత్‌లో ఈ రెండింటిని కూడా కొనసాగిస్తారా అని మంత్రి గారిని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ పి. సుధాకర రెడ్డి (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాదు) : అధ్యక్షా, యశ్‌పాల్ కమిటి సిఫారసులకు అనుగుణంగా కేంద్ర మంత్రి సిబాల్ గారు అన్ని రాష్ట్రాలలోని ఎస్.ఎస్.సీ బోర్డులను రద్దు చేయాలని చేసిన ప్రతిపాదనకు అనుగుణంగా మన రాష్ట్రంలో ఎస్.ఎస్.సీ బోర్డును కూడా రద్దు చేసి ఇంటర్మీడియట్ బోర్డులో విలీనం చేస్తారన్న మాట వినపడుతోంది. యశ్‌పాల్ కమిటీ సిఫారసులను అమలుచేస్తారా లేదా స్పష్టంగా తెలియచేయవలసిందిగా మంత్రి గారిని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : అధ్యక్షా, రాష్ట్రంలో యస్‌యస్సీ బోర్డును, ఇంటర్మీడియట్ బోర్డు రెండింటిని విలీనం చేయడం లేదని మంత్రి చెప్పారు కాని, ఇప్పుడు హైస్కూళ్లు అన్నింటిలో సీబీఎస్‌ఈ సిలబస్‌గా ప్లస్ 2 వచ్చిన తరువాత ఇక విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్య చదివే అవకాశం ఎక్కడుంది? అట్టి పరిస్థితుల్లో ఇంటర్మీడియట్ బోర్డు యొక్క ఆవశ్యకత ఏముంటుంది? దీని మీద ఏమైనా దృష్టి పెట్టారా అని మంత్రి గారిని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ బి. చంగల్ రాయుడు (అసెంబ్లి) : అధ్యక్షా, ఇంటర్మీడియట్ సిలబస్‌ను ఎంపీసీ, బైపీసీ అనే రెండు రకాలుగా విభజించినందు వల్ల కొంత ఇబ్బంది వస్తోంది. అదేమిటంటే, ఎంపీసీ గ్రూపుతో చదివిన విద్యార్థులు మెడిసిన్‌కు వెళ్లే అవకాశం లేకుండా పోతుంది కాబట్టి ఎంబైపీసీని తిరిగి ప్రారంభిస్తే విద్యార్థి తరువాత

ఇంజనీరింగ్‌లోను, మెడిసిన్ లోను చేరడానికి అవకాశం ఉంటుంది. ప్రస్తుత విధానం వల్ల బైపీసీలో చదివే వారి సంఖ్య నానాటికి దిగజారుతోంది. 2004 వ సంవత్సరంలో బైపీసీ గ్రూపులో 2.50 లక్షల మంది చేరితే ఈ సంవత్సరం 65 వేలుకు కూడా మించలేదు. దీని వల్ల మెడిసిన్ మీద కాన్‌సెంట్రేషన్ తగ్గిపోతుంది కాబట్టి ఎంబైపీసీని తిరిగి ప్రవేశపెడితే ఇంజనీరింగ్‌లో, మెడిసిన్‌లో చేరడానికి రెండు విధాల ఉపయోగపడుతుంది కాబట్టి దీని గురించి ఆలోచించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు రామిరెడ్డి గారు, మోహన్ రెడ్డి గారు, రుద్రరాజు గారు, రామయ్య గారు, సుబ్బారెడ్డి గారు, సుధాకర రెడ్డి గారు, లక్ష్మణరావు గారు, బాలసుబ్రహ్మణ్యంగారు, చెంగల్ రాయుడు గారూ మాట్లాడుతూ వారి వారి అభిప్రాయాలు తెలియచేస్తూ, ఇంటర్మీడియట్ బోర్డు సెకండరీ ఎడ్యుకేషన్‌లో విలీనమవుతుందేమోననే ఆందోళనను వ్యక్తం చేశారు. ఇంటర్మీడియట్ బోర్డు అనేది యాక్ట్ 2, 1971 ప్రకారం అటానమస్ బాడీగా ఒక చట్టం ద్వారా ఏర్పడినది. దానిని రద్దు చేయడానికి ప్రభుత్వానికి సాధ్యం కాదు. ఇంటర్మీడియట్ బోర్డును రద్దు చేయాలంటే మరల చట్ట సభలలో అనుమతి పొందవలసి ఉంటుంది. ఇంటర్మీడి యట్ బోర్డును రద్దు చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదనీ, దానిని కొనసాగించడానికే ప్రభుత్వం నిర్ణయించిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. అదే విధంగా, పదవ తరగతికి సంబంధించి డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ క్రింద టెన్త్ క్లాస్ బోర్డును జీవో.ఎం.ఎస్.నం. 63, 1969 ప్రకారం క్రియేట్ చేయబడింది. ఈ బోర్డు పదవ తరగతికి మాత్రం పరీక్షలు నిర్వహిస్తోంది. వీటిని మెర్జ్ చేసే అవకాశం కాని, రద్దు చేసే ఆలోచన కాని ప్రభుత్వానికి లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ రెండు బోర్డులూ కొనసాగుతాయి. పరిపాలన సంబంధమైన విషయాలకు సంబంధించి మాత్రమే సెకండరీ ఎడ్యుకేషన్ కిందకు తీసుకోవడం జరిగిందని గౌరవ సభ్యులు రామయ్య గారికి తెలియచేస్తున్నాను. అదే విధంగా, ఏకీకృత సర్వీసు గురించి సుబ్బారెడ్డి గారు అడిగిన దానికి, ఏకీకృత సర్వీసు అనేది స్కూల్ స్థాయిలో, టీచర్ల స్థాయిలో, ప్రభుత్వ పాఠశాలల స్థాయిలో, లోకల్ బాడీస్ స్కూల్స్ స్థాయిలో ఒక ప్రయత్నం చేస్తున్నాం. ప్రస్తుతం ఈ అంశం రాష్ట్రపతి దగ్గర , సుప్రీంకోర్టు దగ్గర పెండింగ్‌లో ఉంది. ప్రభుత్వం ఏకీకృత సర్వీసుకు కట్టుబడి ఉందని మరోసారి సభకు తెలియచేస్తున్నాను. అదే విధంగా, ఇంటర్మీడియట్ స్థాయిలో పనిచేస్తున్న లెక్చరర్ల ఏకీకృత సర్వీసు విషయమై ప్రభుత్వం ఇంతవరకు ఆలోచించ లేదు. ఇంటర్మీడియట్ స్థాయిలో పనిచేస్తున్న లెక్చరర్లకు, ఉద్యోగుల విషయమై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వాళ్ల సర్వీసు రూల్సు ఇప్పుడు ఏ విధంగా కొనసాగుతున్నాయో అదే విధంగా కొనసాగుతాయని గౌరవ సభ్యులు రుద్రరాజు గారికి తెలియచేస్తున్నాను. మా ప్రభుత్వం ఏ విధానానికి కట్టుబడి ఉందో గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియచేస్తాను. ఈ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడిన ప్రభుత్వం. గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు గత ఐదు సంవత్సరాల కాలంలో ఉద్యోగుల కోసం ఎన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిందో సభ్యులందరికి తెలుసు. ఇంటర్మీడియట్ బోర్డులో పనిచేస్తున్న ఉద్యోగులు కాని, ఇతర బోర్డులలో పనిచేస్తున్న ఉద్యోగులు కాని ఎవరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదని, రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం ఉద్యోగుల శ్రేయస్సుకోసం పాటుపడే ప్రభుత్వమని మరొకసారి మీ ద్వారా తెలియచేస్తున్నాను. ఇంటర్మీడియట్‌లో ఎంబైపీసీని ప్రవేశపెడితే ఇంజనీరింగ్, మెడిసిన్ విభాగాలలో ఎవ్వరికి ఇష్టం వచ్చింది వాళ్లు చదివే అవకాశం ఉంటుందన్న చెంగల్ రాయుడు గారి సూచనను ప్రభుత్వం పరిశీలిస్తుందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. సుధాకర రెడ్డి గారు, లక్ష్మణరావు గారు మాట్లాడుతూ సక్సెస్ స్కూళ్లలో ప్లస్ 2 విధానం ద్వారా సీబీఎస్ఈ సిలబస్‌ను అమలు చేస్తున్నారని అన్నారు. ఈ సంవత్సరం సీబీఎస్ఈ సిలబస్ 7 వ తరగతి వరకే వచ్చింది. ఇంకా 8, 9, 10 తరగతులలో ప్రవేశపెట్టవలసి ఉంది కాబట్టి 10 వ తరగతి తరువాత సక్సెస్ స్కూళ్లలో

చదివిన విద్యార్థులు ప్లస్ 2 కు వెళ్లతారా లేక ఇంటర్మీడియట్‌కు వెళ్లతారా అనేది ఆ విద్యార్థులకే ఛాయిస్ ఉంటుందని, ప్రభుత్వం రెండు ఆప్షన్లను ఓపెన్‌గా ఉంచుతుందని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, ఎస్ఎస్‌సీ బోర్డును కూడా అటానమస్ బాడీగా చేస్తారా అనే దానికి సమాధానం రాలేదు.

శ్రీ పి. సుధాకర రెడ్డి : అధ్యక్షా, యశ్‌పాల్ కమిటీ సిఫారసులను కేంద్ర మంత్రి కపిల్ సిబాల్ గారు చెప్పినట్లు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందా లేదా? చేస్తామంటే చేస్తామని చెప్పండి లేదంటే లేదని చెప్పమని మీ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ చైర్మన్ : సుధాకర రెడ్డి గారూ, మొన్న ఎడ్యుకేషన్ మీద జరిగిన చర్చలో కూడా అడిగారు.

శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు : అధ్యక్షా, రామిరెడ్డి గారు అడిగిన దానికి ప్రస్తుతమున్న ఇంటర్మీడియట్ బోర్డు యొక్క స్వయంప్రతిపత్తినే కొనసాగిస్తాము. అది ఒక చట్టం ప్రకారం ఏర్పాటుచేయబడింది. అలాగే, ప్రభుత్వ పరీక్షల బోర్డు కూడా ఒక జీవో ప్రకారం ఏర్పాటుచేయబడింది కాబట్టి రెండు బోర్డులలోను ప్రస్తుత విధానాన్నే కొనసాగిస్తాం. ఆ విధానాలను మార్చే ఆలోచన ప్రభుత్వానికి లేదని తెలియచేస్తున్నాను. అదే విధంగా యశ్‌పాల్ కమిటీ సిఫారసుల అమలు గురించి సుధాకర రెడ్డి గారు అడిగిన దానికి యశ్‌పాల్ కమిటీ సిఫారసులు హయ్యర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించినవి. సెకండరీ ఎడ్యుకేషన్‌కు సంబంధించి ఇంకా ఎలాంటి ప్రతిపాదనలు చేయలేదు. It is meant for higher studies. యశ్‌పాల్ కమిటీ సిఫారసులు అంటే కపిల్ సిబాల్ గారు చెప్పింది హయ్యర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి మాత్రమే. ఆ రిపోర్టును రాష్ట్ర ప్రభుత్వం స్టడీ చేస్తోంది. ఆ రిపోర్ట్‌లో సెకండరీ ఎడ్యుకేషన్ గురించి లేదు.

శ్రీ పి. సుధాకర రెడ్డి : అధ్యక్షా, ఎస్ఎస్‌సీ బోర్డులను రద్దు చేస్తామని కపిల్ సిబాల్ గారు చెప్పిన దాని మీద రాష్ట్ర ప్రభుత్వం యొక్క కామెంట్ ఏమిటని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

మిస్టర్ చైర్మన్ : మొన్న జరిగిన చర్చలో ఈ పాయింట్ వచ్చింది కదా.

శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు : అధ్యక్షా, యశ్‌పాల్ కమిటీ సిఫారసులో యస్‌యస్‌సీ బోర్డులను రద్దు చేయాలనే రికమండేషన్ లేదు. కపిల్ సిబాల్ గారు తన వ్యక్తిగత అభిప్రాయంగా చెప్పారు. సిబాల్ గారి అభిప్రాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించాలి. 10th క్లాస్ బోర్డును, ఇంటర్మీడియట్ బోర్డును కొనసాగించాలని, ఇప్పుడున్న పరీక్షల విధానాలను కొనసాగించాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుందని తెలియచేస్తున్నాను. సిబాల్ గారి అభిప్రాయం ఆయన వ్యక్తిగత అభిప్రాయమే కాని రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ మోహన్ రెడ్డి : అధ్యక్షా, ప్లస్ 2 విధానం ప్రవేశపెట్టిన తరువాత ఇంటర్మీడియట్ ఏ విధంగా బలోపేతమవుతుందో తెలియచేయాలి.

మిస్టర్ ఛైర్మన్ ః ఇవ్వన్నీ కూడా not for clarification.

ఉ. 10.20

వెనుకబడిన ప్రాంతాల గ్రాంటు నిధి

ప్రశ్న నెం. 132 (2539)

సర్వశ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ (అసెంబ్లి), గిడుగు రుద్రరాజు;

గౌరవనీయులైన పంచాయతీ రాజ్ శాఖామంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా ;

అ) వెనుకబడిన ప్రాంతాల గ్రాంటు నిధులతో రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యకలాపాలను చేపట్టిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఈ పథకాన్ని రాష్ట్రంలోని ఏయే జిల్లాలలో అమలు చేస్తున్నారు; చేపట్టిన అభివృద్ధి పనుల స్వభావం ఏమిటి ;

ఇ) తూర్పుగోదావరి జిల్లాకు ఈ పథకాన్ని వర్తింపచేయాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా ?

పంచాయతీ రాజ్ శాఖామంత్రి (శ్రీ బొత్సా సత్యనారాయణ) ః

అ) అవునండీ.

ఆ) రాష్ట్రంలోని 13 జిల్లాలు అంటే 1. ఆదిలాబాదు 2.అనంతపురం 3. చిత్తూరు 4. కడప 5. కరీంనగర్ 6. ఖమ్మం 7. మహబూబ్‌నగర్ 8. మెదక్ 9. నిజామాబాద్ 10 నల్గొండ 11. రంగారెడ్డి 12. విజయనగరం 13. వరంగల్‌లలో ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతున్నది.

అంగన్‌వాడి, గ్రామ పంచాయతీల భవనాలు, ఎస్‌సి/ఎస్‌టి/బిసి హాస్ట ళ్లు, త్రాగునీరు, ఆరోగ్యం, పారిశుద్ధ్యం వంటి వాటితో కలుపుకొని బిఆర్‌జిఎఫ్ గ్రాంట్లతో అభివృద్ధి పనులను చేపట్టడమయింది.

అధ్యక్షా, గౌరవ సభ్యులు ఈ ప్రశ్నలోనే దీనిద్వారా ఏఏ పనులను చేపడుతున్నారని అడగడం జరిగింది. అందుకు సమాధానంగా విమెన్ అండ్ ఛైల్డ్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ ద్వారా అంగన్‌వాడీ బిల్డింగ్స్, కంప్యూటర్స్ మరియు కాంపౌండ్‌వాల్స్ కట్టడం జరుగుతున్నదని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. అదేవిధంగా, పంచాయితీ రాజ్ డిపార్టుమెంట్‌కు సంబంధించి గ్రామ పంచాయితీకి సంబంధించిన కంప్యూటర్స్, అకామడేషన్ తదితర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనులను చేపట్టడం జరుగుతోంది. అలాగే సోషల్‌వెల్ఫేర్ డిపార్టుమెంట్ నుండి ఎస్‌సి ఎస్‌టి, బిసి హాస్టళ్లు, బిల్డింగ్స్ కాంపౌండ్‌వాల్స్, అదే విధంగా బిసి వెల్ఫేర్ డిపార్టుమెంట్‌నుండి బిసి వెల్ఫేర్ హాస్టల్స్, బిల్డింగ్స్ మరియు కాంపౌండ్‌వాల్స్ వంటివి నిర్మించడం జరుగుతోంది. ప్రభుత్వం తరపునుండి పిడబ్ల్యు స్కీమ్కు నుండి, సిపిడబ్ల్యు స్కీమ్ను గానీ, ఎక్స్‌టెన్షన్ ఆఫ్ పైప్‌లైన్స్‌గానీ, బోర్‌వెల్స్, మోటార్ రిపేర్స్ వంటివన్నీ చేయడం జరుగుతోంది. యానిమల్ హస్బెండరీ నుండి వెటర్నరీ హాస్పిటల్స్ వంటివి చేయడం జరుగుతోంది. హెల్త్ డిపార్టుమెంట్‌నుండి పిహెచ్‌సి సబ్ సెంటర్లు, ఈ ఎమ్ ఆర్ ఐ వాటికి సంబంధించిన రిపేర్లు చెయ్యవచ్చు.

ఎలక్ట్రికల్స్‌కు సంబంధించి గ్రామ పంచాయితీలోని స్కూల్స్‌కి గానీ, హాస్టళ్లలో డ్రింకింగ్ వాటర్‌కు సంబంధించిన ఎలక్ట్రిఫికేషన్ అలాగే స్ట్రీట్‌లైట్‌కి సంబంధించిన పనులను చెయ్యవచ్చు. ఎడ్యుకేషన్‌కు సంబంధించి స్కూల్ బిల్డింగ్స్, కాపౌండ్‌వాల్స్, టాయలెట్స్, కిచెన్ వంటివి చెయ్యవచ్చు. అగ్రికల్చర్‌కు సంబంధించి హార్టికల్చర్, మార్కెట్ యార్డులకు సంబంధించిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ప్రొవైడ్ చెయ్యడం జరుగుతోంది. రోడ్లకు సంబంధించి పంచాయితీ పరిధిలో ఉన్న సి.సి రోడ్లు, పి.టి. రోట్లు, కల్వర్ట్స్, గ్రావెల్ రోడ్లు అలాగే శానిటరీకి సంబంధించి పైప్‌లైన్స్, కల్వర్ట్స్, ఇండివిడ్యువల్ టాయిలెట్లు వంటివి చెయ్యడం జరుగుతుంది. ఫిషరీస్‌కు సంబంధించి ఫిష్ పాండ్స్ రిపేర్సు గానీ, లేకపోతే కన్‌స్ట్రక్షన్ ఆఫ్ పాండ్స్‌గానీ, సిమెంట్ నర్సరీలు వంటివి ప్రొవైడ్ చెయ్యడం జరుగుతుంది. ఇవే కాకుండా కాటిల్ పాండ్స్, బరియల్ గ్రౌండ్స్, ఆడిటోరియంలు, బస్ షెల్టర్లు, కమ్యూనిటీ హాల్స్ వంటివి ఈ కార్యక్రమం ద్వారా తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

ఇ) లేదండీ.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, వెనుకబడిన ప్రాంతాలుగా గుర్తించబడిన జిల్లాలలో అభివృద్ధి కార్యక్రమాలకోసం ప్రత్యేకంగా రాష్ట్రప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు అభినందించతగ్గవే అయినప్పటికీ తూర్పుగోదావరి రాష్ట్రంలోనే చాలా పెద్ద జిల్లా, అందులో డిస్పారిటీలు చాలా ఎక్కువగా ఉన్నాయి. ఈ జిల్లాలో ఎంత పల్లపు ప్రాంతముందో, అంత మెట్ట ప్రాంతముంది, మరో ప్రక్క ఏజెన్సీ ప్రాంతముంది, ఇంకొక ప్రక్క నిత్యం వరదలు, తుఫానుల వల్ల చాలా ఇబ్బందికి గురవుతున్నది. అటువంటి జిల్లాలో బ్యాక్‌వర్డ్ రీజియన్ గ్రాంట్‌ను ఎక్స్‌టెండ్ చేసినట్లైతే అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు అభివృద్ధయ్యే అవకాశం ఉంటుందని ప్రభుత్వం ఉభయగోదావరి జిల్లాలను ముఖ్యంగా తూర్పుగోదావరి జిల్లాను ప్రత్యేకంగా గుర్తించవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ గిడుగు రుద్రరాజు : అధ్యక్షా, ఈ జిల్లాల ఎంపికలో ప్రభుత్వం తీసుకుంటున్న విధివిధానాలు, ప్రాతిపదికలు ఏమిటనేది తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. అదేవిధంగా సెలక్షన్ క్రైటీరియాలో ఒక ప్రాంతాన్ని గనక తీసుకున్నట్లైతే దాంట్లో ఏమైనా మార్పులు చేర్పులు వంటివి చేయడానికి ప్రభుత్వం నుండి ఏవైనా గైడ్‌లైన్స్ ఉన్నాయా? అంటే గ్రామసభనుండి చేయవలసి ఉంటుందా? డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ చేయవలసి ఉంటుందా లేక స్టేట్ అడ్మినిస్ట్రేషన్ చే స్తుందా మీ ద్వారా గౌరవ మంత్రిగారిని తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : అసలు డిస్ట్రిక్ట్ యూనిట్ తీసుకున్నారా? లేక మండల్ యూనిట్‌గా తీసుకున్నారా? I think they want to put like this.

శ్రీ బొత్సా సత్యనారాయణ : అధ్యక్షా, బిఆర్‌జిఎఫ్ నిధులు పూర్తిగా కేంద్రంనుండి వచ్చే నిధులు. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలను దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. ఆ ప్రాతిపదిక మీద ఆలోచించి తెలంగాణా ప్రాంతంలోని మొత్తం 12 జిల్లాలు, ఆంధ్రప్రాంతంలో ఉన్న విజయనగరం మొత్తం 13 జిల్లాలను దీనికింద ఎంపిక చేయడమైనదని తెలియచేస్తున్నాను. హైదరాబాదు మినహాయించి మిగతా తొమ్మిది జిల్లాలకు కూడా ఈ కార్యక్రమాలను రూపొందించాలని కేంద్రాన్ని కోరాము. ఈ విషయం కేంద్రప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని తమద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. పైన చెప్పిన13 జిల్లాలలోను 655 మండలాలోనూ సుమారు 12969 గ్రామాలలో ఈ కార్యక్రమం జరుగుతోంది. ఆయా జిల్లాలలోని 67 పట్టణప్రాంతాలకు కూడా ఈ కార్యక్రమాన్ని అమలు చెయ్యడం జరుగుతోందని తెలియచేస్తున్నాను. గౌరవ

సభ్యులు రుద్రరాజుగారు అడిగిన విషయమై, ఈ నిధులను ముందు గ్రామసభద్వారా ఎంపిక చెయ్యాలి, ఆ తరువాత మండలస్థాయిలో అప్రూవ్ చేశాక, జిల్లాపరిషత్‌కు పంపిస్తే అక్కడ డిస్ట్రిక్ట్ ప్లానింగ్ బోర్డులో ఎంపిక చెయ్యడం జరుగుతుంది. ఒకసారి ఎంపిక చేసిన తరువాత ఏఏ పనులను గుర్తిస్తామో, వాటిని కేంద్రప్రభుత్వానికి పంపించిన తరువాత వాటిని మార్పు చెయ్యడం కొంత ఇబ్బంది కరమైన విషయం. తదుపరి దీనిమీద జిల్లా ప్రజాప్రతినిధులనుండి చాలా ప్రతిపాదనలు వస్తున్నాయి. ఆయా పనులలో డూప్లికేషన్ వల్ల నిధులు దుర్వినియోగం జరుగుతున్నాయని అందుకని వారు వచ్చి టైం టు టైం దాని మార్పులు చేర్పుల గురించి కోరడమైనది. అందుకని రాష్ట్రంలో ఒక హైపవర్ కమిటీని ఏర్పాటు చేసి దానిద్వారా జిల్లాలనుండి వచ్చిన ప్రతిపాదనలను మార్పులుచేర్పులు చేసుకునే అవకాశాన్ని కేంద్రప్రభుత్వం అంగీకరించిందనే విషయాన్ని తమద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

పారిశుధ్ధ్యం విషయమై సభ్యులకు అందచేసిన సమాధాన పత్రంలో కొంత సమాచారం రాలేదు అందుకని ఇందాక నేను విడిగా చెప్పడం జరిగింది.

## కళాశాలల్లో అధిక మొత్తాల్లో ఫీజు వసూలు

ప్రశ్న నెం. 133 (2467)

సర్వశ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి, బి. మోహన్‌రెడ్డి, కపిలవాయి దిలీప్ కుమార్ (వరంగల్, ఖమ్మం, నల్గొండ)

గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా :

అ) వివిధ కళాశాలలు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు కన్నా ఎక్కువగా ఫీజులను వసూలు చేస్తున్నాయన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ;

ఆ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి ;

ఇ) సదరు కళాశాలల గుర్తింపును రద్దుచేయడం జరుగుతుందా?

ఉన్నత విద్యాశాఖ మంత్రి (శ్రీ డి. శ్రీధర్‌బాబు):

అ) అవునండీ.

ఆ) అట్టి కళాశాలలకు షోకాజ్ నోటీసును జారీచేయడం జరుగుతున్నది. నేరం చేసినట్లు కనుగొన్నట్లయితే, తగిన జరిమానాలను విధించడం జరుగుతుంది.

ఇ) యాజమాన్యం జరిమానాను చెల్లించడంలో, నియమాలను పాటించడంలో విఫలమైనట్లయితే, తగు రీతిగా ప్రక్రియను అనుసరిస్తూ అట్టి కళాశాలల గుర్తింపును రద్దుచేయడమవుతుంది.

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, నిన్ననే ఒక విద్యార్థి నా దగ్గరకి చాలా బాధపడుతూ వచ్చాడు. మేనేజ్‌మెంట్ కోటా ఫీజు కంటే రూ. 5లక్షలు ఎక్కువ డొనేషన్ కడితేనే గాని సీటు ఇవ్వమని కళాశాల యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నాయని బాధపడ్డాడు. టాప్‌టెన్ కాలేజీలలో హైదరాబాదులోనే ఈ విధమైన పద్ధతిలో జరుగుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా. బిల్డింగ్ ఫండ్ కోసం ఇంజనీరింగ్ కాలేజీలలో రూ. 10,000/-లు రశీదుల లేకుండా వసూలు చేస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? స్కూలు ఫీజుల నియంత్రణ విషయంలో కమిటీ వేశారు. అలాగే కాలేజీలెవల్లో ఏదైనా కమిటీ ఏర్పాటు చేశారా? అలా ఏర్పాటు చేస్తే దానికి సంబంధించిన విధివిధానాలపై సంబంధిత కాపీ సభ్యులకు అందజేయగలరా?

శ్రీ బి. మోహన్‌రెడ్డి : సార్, మన రాష్ట్రంలో మూడునాలుగు కాలేజీలు పెత్తనం చెలాయిస్తున్న మాట వాస్తవమేనా? మామూలు ఫీజులు వసూలు చేయడం వేరు. అదిగాక బిల్డింగ్ కడుతున్నామని రశీదు లేకుండా ఫీజు వసూలు చేస్తున్నారు. రెండవది, డొనేషన్ లక్షల్లో ఉంటోంది. అది బయటకు రాదు. దీనిని నియంత్రించడానికి టీచర్ ఎమ్ఎల్‌సీలు, అధికారులతోనూ ఒక కమిటీ వేయిస్తే బాగుంటుందని మా ఆలోచన. దీనికి మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. కళాశాలల్లో సర్టిఫికేట్లు ఇచ్చినతరువాత, విద్యార్థులు మేమింత ఫీజులు కట్టలేము వెళ్లిపోతామంటే సర్టిఫికేట్లు ఇవ్వడం లేదు. మీరు ఇంత ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికేట్లు ఇస్తామని యాజమాన్యం వారు అంటే ఒక విద్యార్థి ఉరి వేసుకుని చనిపోయాడని పేపర్లో చూశాము. కాబట్టి వీటిని నివారించడానికి తగు చర్యలు చేపట్టవలసిందిగా మంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాను.

ఉ. 10.30

SRI KAPILAVAI DILEEP KUMAR: Sir, through you, I would like to know from the Minister as to how many colleges have been identified that have violated the guidelines of the Government so far. Can we get the list of such colleges and what is the penalty imposed and against how many Colleges, such penalties have been imposed? Well the Minister be pleased to place the said information before the House?

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, గత శాసన సభ సమావేశాలలో కూడా కళాశాలలో ఎక్కువ డబ్బు వసూలు చేస్తున్నారంటే, ఇలాంటి సమాధానమే ఇచ్చారు. కాబట్టి రేపు మీ అధికారులు ఇన్‌స్పెక్షన్‌కు వెళ్లినపుడు, మమ్మల్ని కూడా తీసుకువెళ్ళినట్లయితే, వాస్తవాలను చెప్పడానికి అవకాశం ఉంటుంది కాబట్టి మమ్మల్నితీసుకువెళ్ళడానికి పర్మిట్ చేస్తారా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు : అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారిని అడిగేది ఏమిటంటే, ఫీజు రీఎంబర్స్‌మెంట్ పొందిన బి.సి., ఎస్.టి. విద్యార్థుల దగ్గర నుంచి కూడా రెండవ సంవత్సరం రాగానే కళాశాల యజమానులు ఫీజు కట్టమని ఒత్తిడి తెస్తున్నారు, కాబట్టి ఈ విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా అని అడుగుతున్నాను.

శ్రీ పి. సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, డిగ్రీ కళాశాలలో ప్రయివేటు యాజమాన్యం క్రింద నడుస్తున్నటువంటి వాటికి, నిర్దిష్టంగా ఇంత ఫీజు వసూలు చేయాలనేటటువంటి నిబంధన ప్రభుత్వం ఏమన్నా విధించిందా? అటువంటివి రూపొందించినట్లయితే, వాటిని ప్రతిఘటించినటువంటి కళాశాలల యాజమాన్యంపై ఏవిధమైన చర్యలు తీసుకున్నారో స్పష్టపరచవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎస్. ఇంద్రసేన్ రెడ్డి (అసెంబ్లి) : అధ్యక్షా, ప్రభుత్వం నిర్ణయించిన తరువాత కూడా మేనేజ్‌మెంట్ కోటాలో విపరీతంగా డొనేషన్లను వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం ఫీజును రూ.3లక్షలు, రూ.5 లక్షల రూపాయలకు ఫిక్స్ చేసిందా, లేకపోతే ప్రయివేటు యాజమాన్యం ఒక్కొక్క మెడికల్ సీటుకు రూ.10 లక్షలు, రూ.12 లక్షలు, మెడికల్ కాలేజీలలో అయితే రూ.15 లక్షల రూపాయలు తీసుకుంటున్నారు. ఈ విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా, వస్తే దీనిమీద ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. లేదా, ప్రభుత్వమే మేనేజ్‌మెంట్ కోటాని సెలెక్ట్ చేసి, డబ్బులు కలెక్ట్ చేసి ఇస్తే బాగుంటుందని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు : అధ్యక్షా, the year of 1983, Section 2 of Regulation of Admission, Prohibition of Capitation Fee Act ప్రకారం ఫీజు ఎక్కువ వసూలు చేస్తే, imprisonment of three to seven years with fine up to Rs.5,000/-. కళాశాలలలో అదనంగా వసూలు చేసిన ఫీజును రిఫండ్ చేయాలి, ఇందుకు statutory Provision ఉంది. సెక్షన్ 8 ప్రకారం ప్రస్తుతం జరుగుతున్న వాస్తవిక విషయాలపై మాకు కూడా బాధగా ఉంది. దానిని ఏ విధంగా అదుపుచేయాలన్న భావనతోనే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉంది. So as per Section 8, we want to......

(సభ్యులు శ్రీ బి. మోహన్ రెడ్డి వైపు నుంచి అంతరాయం)

ప్రభుత్వం ఆ మేనేజ్‌మెంట్‌ను కూడా take-over చేయడానికి అవకాశం ఉంది. ఆ provision ని ఉపయోగించే క్రమంలో చాలావరకూ విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు కూడా చాలా సందర్భాలలో కంప్లైంట్ ఇవ్వరు, ఒకవేళ ఇచ్చినా Council of Higher Education దృష్టికి రాలేదు. అంతేకాకుండా అధికార పరంగా మా దృష్టికి రాలేదు. ఎక్కడైనా అదనంగా fee collect చేస్తున్నా, capitation రూపంలో తీసుకువస్తున్నారనే విషయం మా దృష్టికి రాలేదు. ఈ మధ్యనే ఎం.బి.ఏ., ఎం.సి.ఏ.లకు సంబంధించి కొన్ని కళాశాలలపై వచ్చిన రిప్రజెంటేషన్లకి సంబంధించి ఆయా కళాశాలలకు నోటీసులు ఇవ్వడం జరిగింది. గౌరవ పెద్దలు సుబ్బారెడ్డిగారన్నట్లు టాప్ 10 కళాశాలలో ఈ విధమైన ప్రక్రియ జరుగుతోంది, దీనిమీద ఏమన్నా చర్యలు తీసుకుంటున్నారా అని అడిగారు. టాప్ 10 కళాశాలలకు సంబంధించి ఇప్పటివరకూ మాకు ఒక్క కంప్లైంట్ కూడా రాలేదు.

(అంతరాయం)

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, విద్యార్థులు విద్యాశాఖాధికారులకు ప్రత్యేకంగా ఒక రిప్రజెంటేషన్ ఇచ్చారు.

శ్రీ డి. శ్రీధర్ బాబు : అధ్యక్షా, కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్‌కి సంబంధించిన కంప్లైంట్ అందిన వెంటనే అధికారులు వెరిఫై చేస్తున్నారు. కంప్లైంట్ ఇచ్చిన దానిపై వెరిఫికేషన్‌కోసం అధికారులు ఆ కళాశాలలకు వెడితే ఆ విద్యార్థులే ఇక్కడ అటువంటిది ఏమీ లేదని, వారంతట వారే అన్న సందర్భాలున్నాయి. సపోజ్ సుబ్బారెడ్డిగారే వారి పిల్లలను ఆ కళాశాలలో జాయిన్ చేసినట్లయితే, నా పిల్లల భవిష్యత్తును నేనెందుకు తప్పుదారి పట్టించాలన్న ఉద్దేశ్యంతోనో, లీగల్‌గా, అఫీషియల్‌గా కంప్లైంట్ ఇవ్వని పరిస్థితి ఉన్నది, దానిని ఏ విధంగా అధిగమించాలో కూడా ఆలోచన చేయడం జరుగుతుంది. అదేవిధంగా బిల్డింగ్ ఫండ్ విషయంలో కూడా...

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, మంత్రులు మారు వేషంలో వెళ్ళి పరిశీలిస్తే...

(అంతరాయం)

శ్రీ డి. శ్రీధర్ బాబు : (నవ్వుతూ...) అధ్యక్షా, శ్రీ బి.మోహన్‌రెడ్డి మారువేషంలో కళాశాలల తనిఖీలకు వెళ్ళే విషయంపై హోం మంత్రిగారితో చెప్పి తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : మా దగ్గర కళాశాలలు ఏమీ లేవు, అలా ఎవరైనా ఉన్నారేమో నాకు తెలియదు.

MR. CHAIRMAN :- Subba Reddy garu I am not allowing the discussion.

(అంతరాయం)

శ్రీ డి. శ్రీధర్ బాబు :- మీ పిల్లలు అదే కళాశాలలో చదువుతుంటే, తల్లిదండ్రులుగా మీరేమి చేస్తారు. ఆ పిల్లల భవిష్యత్తు బాగుండాలని, మంచి కాలేజీ అనే అభిప్రాయంతో పెడతారు. సీటు వచ్చిన తరువాత ఆ కళాశాలమీద కంప్లైంట్ ఇస్తే, పిల్లలకు ఏమన్నా ఇబ్బందవుతుందన్న దృష్టితో తల్లిదండ్రులున్నారు. మేనేజ్‌మెంటు విషయంలో కూడా ఆ విధమైన పరిస్థితి ఏర్పడుతున్నది.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : అధ్యక్షా, మినిస్టరుగారు అడ్మిట్ చేస్తున్నారు, ఇది జరుగుతున్నది, యదార్థమని అంటున్నారు. పేరెంట్స్ కంప్లైంట్ చేయడం లేదు, పిల్లలు కంప్లైంట్ చేయడం లేదు, కాబట్టి మేము యాక్షన్ తీసుకోలేమని ప్రభుత్వం యొక్క అశక్తతను వ్యక్తపరుస్తున్నారా? This is very unfortunate. ఒక హౌస్ కమిటీని వెయ్యండి, Because somebody is not complaining, you cannot say that the Government is not in a position to take action.

(అంతరాయం)

శ్రీ కె.వి.వి. సత్యనారాయణ రాజు (తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి) : అధ్యక్షా, the Chairman has allowed me. This my right to express views. You cannot intervene like this. దీనిమీద ఒక స్పెషల్ డ్రైవ్, టాస్క్‌ఫోర్స్ బృందాన్ని పంపిస్తే వాస్తవాలన్నీ తెలుస్తాయని, తద్వారా తగు చర్యలు తీసుకోవాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. కంప్లైంట్ వచ్చినా, రాకపోయినా సభలో సభ్యులు చెబుతున్న అభిప్రాయాలను మీరు పరిగణనలోనికి తీసుకుని, స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చెయ్యండి. కళాశాలలలో ఫీజును అక్రమంగా వసూలు చేస్తున్నారు, ఇది వాస్తవం కనుక దీనిని కంట్రోల్ చెయ్యవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ. 10.40

డా.కె. నాగేశ్వర్ (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాదు) : అధ్యక్షా, ఇంతవరకు కంప్లయిట్ రాలేదని మంత్రిగారన్నారు. దయచేసి శాసనమండలి రికార్డులను చూడండి. గత సమావేశాల్లో సాక్ష్యాధారాలతో మీకు ఇచ్చాము. కంప్లయింట్ లేకపోవడం ఏమిటి? రెండవది, రెగ్యులేషన్ ఆఫ్ క్యాపిటేషన్ చట్టం ప్రకారం మూడేళ్లు నుండి ఏడేళ్ల వరకు శిక్ష విధించవచ్చునని మంత్రిగారు చెప్పారు. ఇప్పటివరకు ఆ విధంగా ఎంత మందికి శిక్ష విధించారు? ఆయా కళాశాలల యాజమాన్యాలకు సంబంధించి ఎన్ని విద్యా సంస్థల రికగ్నిషన్ రద్దు చేశారో మంత్రిగారిని చెప్పమనండి.

శ్రీ కనుకుల జనార్దన రెడ్డి (నామినేటెడ్) : సార్, మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. కంప్లయింట్స్ రాలేదని అన్నారు. నిన్నటి రోజున వార్తా పత్రికలో వచ్చింది ( ఒక వార్తా పత్రిక క్లిప్పింగును చూపిస్తూ) కంప్లయింట్స్ చేసిన స్టూడెంట్స్‌ను ఆయా విద్యా సంస్థల యాజమాన్యాలు ఇబ్బందులు పెడుతున్నాయి. ఇది వాస్తవం.

MR. CHAIRMAN: Again, it is a general point. Nobody wants to mention the name, then what else can be done?

శ్రీ బి. చంగల్ రాయుడు : అధ్యక్షా, కావాలంటే, ఎ మరియు బి క్యాటగిరిలతోపాటు, మెరిటోరియస్ స్టూడెంట్స్‌కు ప్రత్యేకంగా సి క్యాటగిరి పెట్టి ఒక రేటు ఫిక్స్ చేయండి.. కావాలంటే పది రూపాయలు పెంచి అటువంటి వారికి అడ్మిషన్లు కల్పించండి.

శ్రీ డి. శ్రీధర్ బాబు : అధ్యక్షా, విద్యా సంస్థలను నిర్వహించే ప్రక్రియలో భాగంగా అకడమిక్ స్టాండర్డ్స్ మేయిన్‌టేయిన్ చేయాలని, అదే విధంగా ప్రభుత్వ జోక్యం అకడమిక్ కార్యక్రమాల్లో ఉండరాదనే అభిప్రాయంతో ఉన్నత విద్యకు సంబంధించి ఈ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోంది. గౌ.దిలీప్‌కుమార్‌గారు మాట్లాడుతూ, ఎన్ని విద్యా సంస్థల మీద చర్య తీసుకున్నారో తెలుపవలసిందిగా కోరారు. వార్తా పత్రికల్లో వచ్చిన కథనాలను ఆధారంగా చేసుకుని SUO MOTU గా కూడా కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ అనేక సందర్భాల్లో చర్యలు తీసుకోవడం జరిగింది. గౌ. నాగేశ్వర్‌గారు మాట్లాడుతూ, గతంలో ఇదే హౌజ్‌లో కంప్లయింట్ ఇచ్చాం, ఇంతవరకు దానిపైన ఎటువంటి చర్య తీసుకోలేదన్నారు. అయితే స్పెసిఫిక్‌గా ఫలానా విద్యార్థి దగ్గర నుండి ఫలానా కళాశాల యాజమాన్యం ఈ విధంగా అధికంగా క్యాపిటేషన్ ఫీజు వసూలు చేసిందని మా దృష్టికి తీసుకుని వచ్చినట్లయితే తప్పకుండా చర్య తీసుకుంటాము. అయితే ఆ విధంగా ఇంతవరకు కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్‌కు గాని, మా డిపార్టుమెంట్‌కు గాని ఏ విధమైన కంప్లయింట్స్ రాలేదు.

డా.కె. నాగేశ్వర్ : నేను స్పెసిఫిక్‌గా ఇచ్చాను. డి.డి. జిరాక్స్ కాపీ కూడా ఇచ్చాను.

MR. CHAIRMAN: I am not allowing. I have already given you the chance.

శ్రీ డి. శ్రీధర్ బాబు : నేను చెక్ చేస్తాను. గవర్నమెంట్ పరంగా, మా అధికారుంల పరంగా మీరిచ్చిన కంప్లయింట్‌ను వెరిఫై చేయిస్తాను. అయితే వారు చెప్పింది ప్రస్తుతం ఈ ప్రశ్నకు సంబంధించినది కాదు కాబట్టి వారు అడిగిన దానికి నేను జవాబు చెప్పలేకపోతున్నాను. అదే విధంగా సుబ్బారెడ్డిగారు మాట్లాడుతూ, కాలేజ్ లెవల్

కమిటీ వేయడం జరిగిందా అని అడిగారు. హయ్యర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి, జస్టిస్ బయ్యపురెడ్డి మరియు జస్టిస్ రంగారావులు అనే ఇద్దరు హైకోర్టు మాజీ న్యాయమూర్తులతో కమిటీ వేయడం జరిగింది. ఫీజు ఫిక్సేషన్ మరియు అడ్మిషన్ల ప్రక్రియకు సంబంధించి ఈ కమిటీ విధి విధానాలు రూపొందిస్తుంది. 2000 వ సంవత్సరం నుండి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఫీజు రీస్ట్రక్చర్ విషయంలో, అదే విధంగా ఫీజు ఫిక్సేషన్ మరియు అడ్మిషన్ల ప్రక్రియలో ఏయిడెడ్ మరియు అన్‌ఏయిడెడ్ విద్యాసంస్థలకు సంబంధించి ఈ కమిటీ ఇచ్చే సూచనల్ని, సలహాల్ని కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ అమలు చేయడం జరుగుతోంది. అదే విధంగా ప్రతి సంవత్సరం పెరిగే inflationను దృష్టిలో పెట్టుకుని పది శాతం ఫీజును పెంచే కార్యక్రమం తీసుకుంటున్నాము. ఎందుకంటే విద్యా సంస్థలను నిర్వహించే వారి ఇబ్బందులను కూడా దృష్టిలో పెట్టుకుని చేస్తున్నాము. అదే విధంగా పెద్దలు మోహన్ రెడ్డిగారు మాట్లాడుతూ, ఒక కమిటీని వేస్తే బాగుంటుందని చెప్పారు. ప్రభుత్వ పరంగా ఒక టాస్క్‌ఫోర్స్‌ను వేయడం జరిగింది. ఉన్నత విద్యకు సంబంధించి ఒక రెగ్యులేటరీ కమీషన్‌ను ఏర్పాటు చేయబోతున్నాము. ఆ ప్రక్రియలో భాగంగానే మీరు చెప్పిన అనేక సలహాలు, సూచనలు ఈ కమీషన్ పరిధిలోకి తీసుకుని వెళ్ళే కార్యక్రమం చేయడం జరుగుతుంది.

శ్రీ బి. మోహన్ రెడ్డి : టీచర్ ఎమ్.ఎల్.సి.లను ఆ కమిటీల్లో సభ్యులుగా వేయమని అడిగాను. వేస్తారా లేదా చెప్పమనండి.

శ్రీ డి. శ్రీధర్ బాబు : అధ్యక్షా, మనం చట్టాలు చేసేందుకే ఇక్కడ ఉన్నాము....

శ్రీ బి. మోహన్ రెడ్డి : ఈనాడు ఉన్నత విద్య అంతా ఇద్దరు, ముగ్గురు చేతుల్లోనే ఉంటోంది. అది అంత మంచి ఆరోగ్యకరమైన విషయం కాదు.....

MR. CHAIRMAN: You cannot intervene. Please sit. I have given chance. You have not said then.

శ్రీ డి. శ్రీధర్ బాబు : అధ్యక్షా, వారి ఆవేదనను గవర్నమెంట్ అర్థం చేసుకుంటున్నది. ఈ సభను వేదికగా చేసుకుని వారి వారి సందేహాలను నివృత్తి చేయడానికి, అదే విధంగా మీరు చెప్పిన అనేక అంశాలు పరిశీలించేందుకు ఒక సిస్టమ్ ఉంది. అందుకే మీకు ఉన్న ఇబ్బందుల్ని దృష్టిలో పెట్టుకుని సమస్యల పరిష్కారం కోసం ఈ రోజు ఈ ప్రభుత్వం మరియు అధికారులు పనిచేస్తున్నారు. పెద్దలు సుబ్రమణ్యంగారు ఒక విషయం ప్రస్తావించారు. అదే విధంగా దిలీప్‌కుమార్‌గారు మాట్లాడుతూ, అధిక ఫీజులు చేస్తున్న ఎన్ని కళాశాలలను మీరు ఐడెంటిఫై చేశారు అని అడిగారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యల్ని చూసి, ఎంబిఏ, ఎంసిఏ కళాశాలల యాజమాన్యాలు కొన్ని ముందుకు వస్తున్నాయి. పది, పదిహేను రోజుల కిందటనే రెండు, మూడు కంప్లయింట్స్ వస్తే, వారికి నోటీసులు పంపించడం జరిగింది. ప్రతి ఒక్క కంప్లయింట్‌ను కూడా చాలా సీరియస్‌గా తీసుకుని ముందుకు వెళ్ళే ప్రక్రియ కొనసాగుతోంది. పెద్దలు చుక్కా రామయ్యగారు మాట్లాడుతూ, విద్యా సంస్థల తనిఖీకి సంబంధించి, ఎమ్.ఎల్.సి.ల పార్టిసిపేషన్ ఉండాలని కోరారు. అంతకు ముందు మోహన్‌రెడ్డిగారు కూడా అదే అంశాన్ని ప్రస్తావించారు. దీనికి సంబంధించి మీ యొక్క సలహాలను, సూచనలను తప్పకుండా దృష్టిలో ఉంచుకోవడం జరుగుతుంది. అయితే విద్యా సంస్థల ఇన్‌స్పెక్షన్ అనేది ఒక ఎగ్జిక్యూటివ్ ఫంక్షన్. కాబట్టి ఎగ్జిక్యూటివ్ ఫంక్షనింగ్‌లో ఎమ్.ఎల్.సి.ల పార్టిసిపేషన్ విషయమై నిర్ణయం మేము చేయలేము.

శ్రీ చుక్కా రామయ్య : మేము పార్టిసేషన్ అడగటం లేదు. మీరు ఇన్‌స్పెక్షన్ చేసేటప్పుడు మమ్మల్ని తీసుకుని వెళ్లండని అడుగుతున్నాము. మీకు రిపోర్టు వచ్చింది. కాని దాన్ని బయట పెట్టడం లేదు. రెండు, మూడు కాలేజీలకు వెళ్లి రశీదులు అన్నీ కూడా చూసి వచ్చారు. వారు రిపోర్టు అందించారు. కాని దాన్ని బయట పెట్టడం లేదు. దాన్ని బయట పెట్టినట్లయితే, ఎవరెవరు ఎంతెంత డబ్బు తీసుకున్నారో తెలిసేది.

శ్రీ డి. శ్రీధర్ బాబు : గౌరవ సభ్యులు చెప్పినట్లు, రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బయ్యపురెడ్డిగారి మరియు రంగారావుగారి నాయకత్వంలో ఒక కమిటీ ఉంది. వీరిద్దరు కూడా న్యాయ వ్యవస్థలో పేరుగాంచిన వారు. ఆ కమిటీ ఇచ్చే సలహాలు, సూచనల్ని తీసుకుని ఉన్నత విద్యకు సంబంధించి కార్యక్రమాల్ని ముందుకు తీసుకుని వెళ్లతాం. అదే విధంగా పెద్దలు లక్ష్మణరావుగారు మాట్లాడుతూ, రెండవ సంవత్సరంలో బిసి, ఎస్సీ, ఎస్టీ , మైనార్టీ విద్యార్థులకు సంబంధించి ఫీజు రీఇంబర్స్‌మెంట్ సరిగా జరగడం లేదు కొన్ని కళాశాలలకు సంబంధించి అని అన్నారు. అటువంటివి ఇప్పటి వరకు మా దృష్టికి రాలేదు. వచ్చినట్లయితే, ఆ కళాశాలల మీద కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మీ దగ్గర అటువంటి సంఘటనలు ఉన్నట్లయితే మా దృష్టికి తీసుకుని రండి, తప్పకుండా చర్య తీసుకుంటాము. ఫీజు రీఇంబర్స్‌మెంట్ అనేది ఒక prestigious కార్యక్రమం. రాజశేఖర్‌రెడ్డిగారు దీన్నొక pet కార్యక్రమంగా తీసుకుని అమలు చేస్తున్నారు. కాబట్టి ఈ కార్యక్రమంలో ఎక్కడైనా అవకతవకలు, ఇతరత్రా జరిగినట్లయితే మా దృష్టికి తీసుకుని రండి, తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము. పెద్దలు సుధాకర్‌రెడ్డిగారు మాట్లాడుతూ, ప్రయివేటు యాజమాన్యాలకు సంబంధించి గవర్నమెంట్‌పరంగా ఏదైనా రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ఫ్రేమ్ చేయడం జరిగిందా అని అడిగారు.

ఉ. 10.50

ఎ, బి, క్యాటగిరీలలో వుండే సీట్లకు సంబంధించి ఏ కళాశాల ఎంత ఫీజు కలెక్ట్ చేయాలనేదానికి సంబంధించి, ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది, పూర్తి స్థాయిలో సూచికలను పంపించడం జరుగుతుంది. అట్లాగే ఇంద్రశయన్ రెడ్డి గారు మాట్లాడుతూ, మేనేజ్‌మెంట్ కోటాలో అఫిషియల్ గానే, క్యాపిటేషన్ ఫీజు ఇంత కలెక్ట్ చేస్తే బాగుంటుందని సలహా చెప్పడం జరిగింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకించి యాజమాన్య కోటాలో సీట్లు పొందుతున్న విద్యార్థుల విషయంలో కూడా ప్రత్యేక దృష్టి సారించాలనే ఆలోచనను కూడా చెప్పడం జరిగింది. మీరు చెప్పిన సూచనలను, అకడమిక్ స్టాండర్డ్స్ తగ్గిపోకుండా వుండేలా పరిశీలన చేయడం జరుగుతుంది.

ఈ నేపద్యంలో ఎక్కడైనా ఎవరైనా ఇబ్బంది పడిన విషయం మా దృష్టికి వస్తే, మా ఉన్నత విద్యకు సంబంధించి, ఉన్నత విద్యా మండలి కాని, ప్రభుత్వ పరంగా కమీషనర్, హయ్యర్ ఎడ్యుకేషన్, కాలేజియేట్ ఎడ్యుకేషన్, కమీషన ర్, టెక్నికల్ ఎడ్యుకేషన్ కాని తప్పకుండా తగు చర్యలు తీసుకునేందుకు వెనుకాడకుండా ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

<u>డి.ఆర్.డి.ఎ డి. బ్ల్యూ.ఎం. ఎం. ను జిల్లా పరిషత్‌లలో విలీనం చేయుట</u>

Q.No. 134 (2811)

SRI T. BHANUPRASADA RAO (KARIMINAGAR), SRI V. BHUPAL REDDY (MEDAK):

MR. CHAIRMAN: LCQ No. 2811 is postponed at the request of the Member.

## పాఠశాలల అక్రమ రిజిస్ట్రేషను

Q.No. 135 (2680)

SRI CHUKKA RAMAIAH, SRI DACHURI RAMI REDDY:

MR. CHAIRMAN: LCQ No. 2680 is postponed at the request of the Member.

## పాఠశాలల గుర్తింపునకు గల నిబంధనలు

Q.No. 136 (2947)

SRI TELUKUTLA GOPALA VENKATA KRISHNA REDDY (GUNTUR):

Will the Minister for Secondary Education be pleased to state:-

a) Whether it is a fact that several irregularities are taking place while sanctioning recognition to schools;
b) The District-wise number of recognized schools in the State;
c) Whether they have Governing Bodies as per the terms and conditions of recognition; and
d) Whether it is a fact that 50% of the recognized schools are not in Conformity with the prescribed norms?

MINISTER FOR SECONDARY EDUCATION (SRI D. MANYKYA VARA PRASADA RAO):

a) No, Sir,
b)) 18,147 Private Unaided Recognized Schools exist in the State as follows;

| S.No. | Name of the District | No of Schools |
|---|---|---|
| 01. | Srikakulam | 392 |
| 02 | Vizianagaram | 410 |
| 03 | Visakhapatnam | 531 |
| 04 | East Godavari | 765 |
| 05 | West Godavari | 544 |
| 06 | Krishna | 6+55 |
| 07 | Guntur | 276 |
| 08 | Prakasham | 392 |
| 09 | Nellore | 405 |
| 10 | Chittoor | 892 |
| 11 | Kadapa | 789 |
| 12 | Anantapur | 661 |
| 13 | Kurnool | 705 |
| 14 | Mahaboobnagar | 781 |
| 15 | Ranga Reddy | 2017 |
| 16 | Hyderabad | 1828 |
| 17 | Medak | 554 |
| 18 | Nizamabad | 685 |
| 19 | Adilabad | 736 |
| 20 | Karimnagar | 1516 |
| 21 | Warangal | 1238 |
| 22 | Khammam | 452 |
| 23 | Nalgonda | 923 |
| | Total | 18147 |

c) Yes, Sir,
d) a) No, Sir,
b) Permission and Recognition are accorded as per rules in force.

శ్రీ తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణారెడ్డి : అధ్యక్షా, గుర్తింపు పొందిన పాఠశాలల్లో మొట్టమొదట జారీ చేసిన జిఒకు ఎన్నో అనుబంధాలు జరిగాయి. దాని తరువాత తొలగింపులు జరిగాయి. తొలగింపులు జరిగిన తరువాత ప్రభుత్వం వారు ఏ చర్యలు తీసుకోవడానికి ప్రయత్నాలు చేసారు ? క్రింది స్థాయి అధికారులు ప్రైవేటు యాజమాన్యాలు చూపెట్టే ప్రలోభాలకు లోబడి కొన్ని ఒమిషన్స్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఆ ఒమిషన్స్ లేకుండా చూసేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందా ?

అట్లాగే ఫీజుల కష్టాల గురించి అంతం ఎపుడని తల్లితండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఎందుకంటే పాఠశాలలకు పాలక మండలలు లేవు కాబట్టి. కాని మినిస్టర్ గారు చెబుతూ, పాఠశాలలల్లో పేరెంట్స్ కమిటీలు వున్నాయని చెబుతున్నారు. పేరెంట్స్ కమిటీలు వున్న పక్షంలో తల్లితండ్రులు ఎందుకు ఆందోళన జరుపుతున్నారు?

అట్లాగే గుర్తింపు పొందిన పాఠశాలల పట్ల ఎక్కువ మంది ఆకర్షితులవుతున్నారు. కాని ప్రభుత్వ పాఠశాలలలో మనం వసతులు కల్పించనందువల్ల గుర్తింపు పొందిన పాఠశాలలకు విద్యార్థులు ఎక్కువ మంది పోతున్నారు. దీంట్లో నేను ఒక సూచన చేస్తాను. గుంటూరు జిల్లాలో సంగంకు చెందిన ఒక ఎన్ఆర్ఐ రూ.5 కోట్ల విరాళం ఇచ్చి, జిల్లాలో వున్న ప్రభుత్వ ఆసుపత్రికి మిలీనియం బ్లాకు కోసం ప్రకటించారు. అదే విధంగా, పాఠశాల విద్యా శాఖా మంత్రి గారికి చెప్పేది, మీకు తగిన మెషినరీ వుంది కాబట్టి, గ్రామ గ్రామాలలో వున్న ఎన్ఆర్ఐల లిస్ట్ తయారు చేసి, వారిని ప్రేరేపించి, ప్రైవేటు పాఠశాలలు అభివృద్ధి జరగడానికి ప్రభుత్వం చేస్తున్న కృషికి తోడుగా ఎన్ఆర్ఐ ల సహకారం కూడా తీసుకోవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని నేను కోరుతున్నాను.

శ్రీ కె.ఎస్. లక్ష్మణ రావు : అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారిని అడిగేది, గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో ఎటువంటి విద్యార్హతలు లేని ఉపాధ్యాయులు ఎక్కువ మంది వున్న మాట వాస్తవమేనా ?

శ్రీ పి. సుధాకర రెడ్డి : అధ్యక్షా, ప్రైవేటు యాజమాన్యాలు గుర్తింపు పొందడానికి ప్రభుత్వం అనుమతినిస్తుంది. కాని ప్రభుత్వ యాజమాన్యంలో వుండే పాఠశాలలకు 8వ తరగతికి అనుమతి ఇవ్వకపోవడానికి గల కారణం ఏమిటి? ఇప్పటి వరకు 8వ తరగతి అనుమతి కొరకు ప్రభుత్వం దగ్గర వున్న పాఠశాలల సంఖ్య ఎంత ? వాటిని స్పష్టపరచవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలో ప్రైవేటు పాఠశాలలు డామినేట్ చేస్తున్నాయి. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారంగా నడుచుకోవడం లేదు. ప్రభుత్వం నిర్దేశించిన సిలబస్‌ను వారు పాటించనట్లయితే, వారి సొంత సిలబస్ ప్రకారం తరగతులను నిర్వహించినట్లయితే అట్టి పాఠశాలల గుర్తింపును రద్దు చేసే అవకాశం వుందా లేదా అని అడుగుతున్నాను. ఈ రాష్ట్రంలో 4 ప్రైవేటు పాఠశాలల వారు తమ ఇష్టానుసారంగా నడుపుకుంటున్నారు. తల్లితండ్రులు కూడా వాటిలో చేర్చడానికి ఎక్కువ మక్కువ చూపిస్తున్నారు.

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు : సర్, టిజివి కృష్ణా రెడ్డి గారు, లక్ష్మణ రావు గారు మోహన్ రెడ్డి గారు, సుధాకర రెడ్డి గారు, ఈ ప్రశ్నకు సంబంధించి చాలా అనుబంధమైన ప్రశ్నలను వేసారు. రికగ్నిషన్ ఆఫ్ స్కూల్స్ గురించి చాలా స్పష్టంగా తెలియజేసాము.

జిఒ ఎంఎస్ నెం 1 ఆఫ్ 1994 అని ఒక జిఒ వుంది. దీని ప్రకారంగా ఏ పాఠశాలైనా అనుమతి కోరితే, ఆ జిఒలో వున్న కండిషన్లన్నిటినీ ఫుల్‌ఫిల్ చేయాల్సి వుంటుంది. ఆ విధంగా ఫుల్‌ఫిల్ చేసిన తరువాత, సంబంధిత అధికారులు వెరిఫై చేసి వారికి అనుమతిని ఇవ్వడం జరుగుతుంది. అట్లా ఫుల్‌ఫిల్ చేయని పాఠశాలలకు, అనుమతి పొందని పాఠశాలలకు, ఎటువంటి పరిస్థితులలోనూ రికగ్నిషన్ ఇచ్చే పరిస్థితి లేదు. అనుమతి పొందని పాఠశాలలపై ప్రభుత్వం తప్పకుండా తగిన చర్యలను తీసుకోవడం కూడా జరుగుతుంది.

అదే విధంగా ఫీజు రెగ్యులేషన్ గురించి టిజివి కృష్ణారెడ్డి గారు అడిగారు. దానికి సంబంధించి, ఏ రాష్ట్ర ప్రభుత్వం కంటే కూడా ముందుగా మన గౌరవ ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో ఒక కమిటీని వేసి, దాని రిపోర్టును తెప్పించి, ఒక జిఒను కూడా ఇవ్వడం జరిగింది. ఆ జిఒ ఇంప్లిమెంటేషన్ కోసం త్వరలో చర్యలు చేపట్టబోతున్నాము. కొన్ని గైడ్‌లైన్స్‌ను కూడా ఇస్తున్నాము. కాబట్టి ఎగ్జార్బిటెంట్ ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై తప్పకుండా ఆ జిఒ ప్రకారం చర్యలు తీసుకుంటాము. అదే విధంగా ప్రైవేటు పాఠశాలలకు, ప్రభుత్వ పాఠశాలలకు వున్న వ్యత్యాసం గురించి ఆందోళన వ్యక్తం చేసారు, ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు, సౌకర్యాలు పెంచాలని కృష్ణారెడ్డిగారు తెలియజేసారు.

వారికి ఈ సభ ద్వారా తెలియజేసేది ఏమిటంటే, రానున్న రోజులలో రాష్ట్రీయ మాధ్యమిక విద్యా మిషన్ అనే పథకం రాబోతోంది. దానికి రాష్ట్ర ప్రభుత్వం కూడా జోడించి, హైస్కూల్స్‌లో బిల్డింగ్ ఫెసిలిటీస్ వంటి సౌకర్యాలను పెంచే విధంగా ప్రభుత్వం కొన్ని ప్రత్యేక చర్యలు తీసుకోబోతోంది. ఫిబ్రవరి కల్లా ఆ ప్రణాళిక క్రింద మనకు నిధులు వస్తాయి. ప్రభుత్వం అన్ని ఫెసిలిటీస్‌ను కల్పించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

అదే విధంగా ఓల్డ్ స్టూడెంట్స్ సహకారం తీసుకోమని కూడా సూచన చేసారు. తప్పకుండా ఆ కాన్‌సెప్ట్‌ను మేనము టేకప్ చేసామని మీ ద్వారా తెలియజేస్తున్నాను. 'ఫండ్ యువర్ ఓన్ స్కూల్' అనే కార్యక్రమాన్ని మేము టేకప్ చేసామని తెలియజేస్తున్నాను. నేను స్కూల్ ఎడ్యుకేషన్ మీద డిబేట్ జరిగినపుడు స్పష్టం చేసాను. సెప్టెంబర్ 5 నాడు ఉపాధ్యాయ దినోత్సవం. సెప్టెంబరు 9 వ తేదీ నాడు నేను చదువుకున్న స్కూల్‌లో ఫండ్ యువర్ ఓన్ స్కూల్ కాన్‌సెప్ట్‌ను ప్రారంభించబోతున్నాము. ఆ కార్యక్రమానికి కృష్ణా రెడ్డి గారిని తప్పకుండా ఆహ్వానిస్తాము. లక్ష్మణ రావు గారు మాట్లాడుతూ, ప్రైవేటు స్కూల్స్‌లో క్వాలిఫైడ్ టీచర్లు పని చేయడం లేదని చెబుతున్నారు.

ఉ.11.00

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం క్వాలిఫైడ్ టీచర్స్ పనిచేయాలి. ఆ నిబంధనలను తప్పకుండా ఇంప్లిమెంట్‌చేసే చర్యలు తీసుకుంటాం. సుధాకరరెడ్డిగారు ప్రభుత్వ పాఠశాలలకు రికగ్నిషన్ ఇవ్వలేదని, ఎనిమిది, తొమ్మిది తరగతులకు సంబంధించినవి పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అటువంటివి 93 ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. గైడ్‌లైన్స్ ప్రకారం రాష్ట్రంలో ఉన్న పాఠశాలలన్నింటికి కూడా అప్‌గ్రేడేషన్ ఇవ్వడం జరుగుతుందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. గౌరవసభ్యులు మోహన్‌రెడ్డిగారు గుర్తింపు రద్దు గురించి అడిగారు. వాటి గురించి కూడా పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను.

## విశ్వవిద్యాలయాల ఫ్రాంఛైజులు

ప్రశ్న నెంబరు.137(2772)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (అసెంబ్లి), శ్రీ పోట్ల నాగేశ్వరరావు (ఖమ్మం), శ్రీ దాడి వీరభద్రరావు;

గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈకింది సమాచారం తెలియజేస్తారా;

అ) నియమాలకు విరుద్ధంగా, ఏదేని విశ్వవిద్యాలయాలు లేదా డీమ్డ్ విశ్వవిద్యాలయలు వారి క్యాంపస్‌లు, స్టడీ సెంటర్లు లేదా ఫ్రాంచైజ్‌లను నడుపుతున్నాయా;

ఆ) మన రాష్ట్రంలో ఇతర రాష్ట్రాల విశ్వవిద్యాలయాలు, విదేశీ విశ్వవిద్యాలయాలు కూడా అదే విధంగా నడుస్తున్నాయా;

ఇ) అయితే, అట్టి సంస్థల వివరాలు, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

ఉన్నత విద్యాశాఖ మంత్రి (శ్రీ డి. శ్రీధర బాబు) ః

అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ) రాష్ట్ర ప్రభుత్వ ముందస్తు అనుమతి లేకుండా డీమ్డ్ యూనివర్సిటీలు స్టడీ సెంటర్లను/ఆఫ్ క్యాంపస్‌లను రాష్ట్ర ప్రభుత్వ అనుమతి లేకుండా నడిపిస్తున్నారు. వీటి విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఏవిధమైన ఇన్ఫర్మేషన్ లేదు. వీటి విషయంలో పూర్తి స్థాయిలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ వీటిని రెగ్యులేట్ చేయడానికి ఆఫ్ క్యాంపస్‌లను, స్టడీ సెంటర్లను రెగ్యులేట్ చేయడానికి కాంపెటెంట్ అథారిటీ అని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు ః అధ్యక్షా, చాలా ప్రైవేట్ విద్యా సంస్థలు శాండ్‌విచ్ ప్రోగ్రామ్స్ కింద ఫారిన్ యూనివర్సిటీలతో టై-అప్ చేసుకుని రెండు సంవత్సరాల చదువు ఇక్కడ, రెండు సంవత్సరాలు అక్కడ అని చెబుతూ చాలా మంది విద్యార్థులను మోసం చేస్తున్నాయి. విదేశీ విద్య పేరుతో ఎక్కువ ఫీజులు వసూలు చేస్తుండడంతో చాలా మంది విద్యార్థులు మోసపోతున్నారు. ఈ పరిస్థితిని రెగ్యులేట్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వంద్వారా ఏదైనా రెగ్యులేటింగ్ అథారిటీని నియమించే అవకాశం ఉందా అని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు ః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన అంశం ఇంతకు ముందు కూడా చెప్పాను. మొన్న జరిగిన షార్ట్ డిస్కషన్‌లో కూడా చెప్పడం జరిగింది. ఈరోజు ఒక రెగ్యులేటరీ కమీషన్, టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుచేసి వారు చెప్పిన ప్రత్యేకమైన అంశాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని అధిక ఫీజుల గురించి, అకడమిక్ స్టాండర్డ్స్ గురించి, పేద విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూసే ప్రక్రియను ప్రత్యేకంగా చేపట్టడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో నియమావళికి విరుద్ధంగా ఫ్రాంఛైజీలు, స్టడీ సెంటర్లు నడుపుతున్నారా అంటే అవునన్నారు. ఇతర రాష్ట్రాల విశ్వవిద్యాలయాలు, విదేశీ విశ్వవిద్యాలయాలు నడుస్తున్నాయా అంటే అవునన్నారు. మూడవ ప్రశ్నగా – అయితే, ఆ వివరాలు చెప్పండి అంటే మా దగ్గర ఎటువంటి సమాచారం లేదన్నారు. ముందు ప్రశ్నలో పాఠశాల విద్యాశాఖమంత్రిగారు కూడా చెప్పారు. రాష్ట్రంలో 18 వేల పాఠశాలలు రికగ్నైజ్డ్ ఉన్నాయన్నారు. వారు చాలా ఎఫిషియెంట్‌గా లెక్కలు చెప్పగలిగారు. నేను ఉన్నత విద్యాశాఖ మంత్రిగారిని ఒక ప్రశ్న అడుగుతున్నాను. నియమాలకు విరుద్ధంగా నడుస్తున్న డీమ్డ్ విశ్వవిద్యాలుయాల స్టడీ సెంటర్లను లేదా ఫ్రాంఛైజీలను గురించి సమాచారం సేకరించవలసిన బాధ్యత ప్రభుత్వంమీద, ఉన్నత విద్యాశాఖ మీద ఉంది. ఇక్ఫాయ్ హైదరాబాద్ క్యాంపస్ సర్టిఫికెట్లు చెల్లవని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీచేసింది. ఇతర రాష్ట్రాలలో ఉన్న ఆ విశ్వవిద్యాలయ ఫ్రాంఛైజీలను, స్టడీ సెంటర్లు గుర్తింపు లేనందున వాటిని మూసివేయాలని ఆదేశాలిచ్చింది. డీమ్డ్ విశ్వవిద్యాలయాలు అనగా భారతిదాసన్, భారతియార్, అన్నామలై, పువ్వంపు లాంటి చాలా విశ్వవిద్యాలయాల స్టడీ సెంటర్లు ఇక్కడ నడుస్తున్నాయి. వారు ప్రదానంచేసిన డిగ్రీలు చెల్లవని, వాటిని మేం గుర్తించడంలేదని అంటున్నారు. మన రాష్ట్రంలో కొన్ని ఉద్యోగాలు ఆ సర్టిఫికెట్లు ఉన్నవారికి ఇవ్వడంలేదు. ఈ రాష్ట్రంలో ఆ విశ్వవిద్యాలయాల సర్టిఫికెట్లు పొందినవారు నష్టపోయే పరిస్థితి వస్తుంది. మంత్రిగారు సమాధానం ఇచ్చేటప్పుడు కొంచెం జాగ్రత్త తీసుకొని స్టడీ చేసి సమాధానం ఇవ్వాలి తప్ప ముందు ఒక లాగ తరువాత ఒకలాగ సమాధానం ఇవ్వకూడదు. డిపార్టుమెంట్‌వారు ఏదో రాస్తే దానిమీద సంతకం పెట్టే పరిస్థితి రాకూడదు. మంత్రిగారు చాలా ఎఫిషియెంట్‌గా సమాధానం చెబుతున్నారు కానీ డిపార్టుమెంటు నుంచి సరైన సమాధానం మంత్రిగారు తీసుకోవాలి. ఏవైతే అనథరైజ్డ్‌గా నడుస్తున్నాయో వాటి విషయాన్ని యూజీసీ మీద తోసేయకూడదు. యూజీసీ, ఏఐసీటీఈ అనుమతించిన విశ్వవిద్యాలయాలు, కళాశాలల లిస్టు మన దగ్గర కూడా ఉండాలి. వాటినన్నింటిని సమకూర్చుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆ విధంగా ఏవైతే రికగ్నైజ్ అయ్యాయో, ఇక్కడ అనగా మన రాష్ట్రంలో స్టడీ సెంటర్లు నిర్వహిస్తున్నారనే లిస్టు పబ్లిష్ చేయడానికి సిద్ధంగా ఉన్నారా అని అడుగుతున్నాను. డీమ్డ్ యూనివర్సిటీల విషయంలో మీ వైఖరి ఏమిటని అడుగుతున్నాను. ఇంజనీరింగ్ కాలేజీల వారు కూడా డీమ్డ్ యూనివర్సిటీ కింద ప్రకటించుకుంటున్నారు. వాటిమీద మీ వైఖరి ఏమిటి? డీమ్డ్ యూనివర్సిటీలను ఎంకరేజ్ చేయదలచుకున్నారా, డిస్కరేజ్ చేయదలచుకున్నారా? యశ్‌పాల్ కమిటీ డీమ్డ్ విశ్వవిద్యాలయాలను గుర్తించడానికి డిస్కరేజ్ చేయాల్సిందిగా రికమెండ్ చేసింది. డీమ్డ్ విశ్వవిద్యాలయాల విషయంలో ప్రభుత్వ వైఖరి ఏమిటని ప్రశ్నిస్తున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, మన రాష్ట్రంలో ఈ మధ్య జరిగిన జూనియర్ లెక్చరర్ల ప్రమోషన్లలో డీమ్డ్ విశ్వవిద్యాలయాలు ప్రదానం చేసిన సర్టిఫికెట్లు చెల్లని కారణంగా చాలా ఉద్యోగాలు పెండింగ్‌లో పెట్టడం గానీ, లేకపోతే తరువాత చేస్తామని కూడా చెప్పడం జరిగింది. వాటిమీద నిర్దిష్టంగా ఫలానా కాలపరిమితి లోపల డీమ్డ్ యూనవర్సిటీలనన్నింటినీ వెరిఫై చేసి, అవి జెన్యూనా, కాదా అని తేల్చి కన్ఫర్మ్ చేయవలసిందిగా కోరుతూ, ఎప్పుడు చేస్తారని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, మంత్రిగారు మొదటి రెండు ప్రశ్నలకు అవునండీ అన్నారు. అవునన్నారు కాబట్టే నేను ఉప ప్రశ్నను వేయడానికి మీ అనుమతిని కోరడం జరిగింది. అయితే పేర్లు చెప్పమని అడగడం జరిగింది. మీ దగ్గర ఎటువంటి సమాచారం లేదు. అది విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘానికి సంబంధించినదని అన్నారు. మిమ్మల్ని అడిగితే మేం పర్మిషన్ ఇవ్వలేదని, ఎన్‌ఓసీ మేం ఇవ్వలేదని చెప్పారు. మొదటి రెండు ప్రశ్నలకు అవునన్న తర్వాత ఆ విధంగా నిర్ధారణకు రావడానికి కొంత సమాచారం ఇక్కడ ఉండి

ఉండాలి. కాబట్టి ఆ సమాచారాన్ని సభకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. What are those institutions. "ఎ" ప్రశ్నకు సమాధానంగా అవునన్నారు. I am asking, what are those institutions? "బి" ప్రశ్నకు సమాధానంగా కూడా అవున్నారు. ఆ విద్యాసంస్థలు ఏవి? దయచేసి వాటి పేర్లను తెలియజేయండి. ఇప్పుడైనా సమాచారం ఇవ్వడానికి ప్రయత్నం చేయండి.

(శ్రీ దాడి వీరభద్రరావు మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరసాగారు)

మిస్టర్ ఛైర్మన్ : మెయిన్ ప్రశ్నలో మీరు ఆ డీటైల్స్ అడగలేదు. Let the Minister give reply. You are converting it into discussion. వీరభద్రరావుగారూ, మీరు, నేనైనా అబ్జర్వ్ చేయాలి. మనమిద్దరం చేస్తే అందరూ అబ్జర్వ్ చేసినట్లే.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, నేను మెయిన్ కొశ్చన్‌లో అడగలేదని అన్నారు. అట్టి సంస్థల వివరాలు, ఆ విషయంలో తీసుకొన్న చర్యలేమిటని అడిగాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు : అధ్యక్షా, పెద్దలు వీరభద్రరావుగారు, రామిరెడ్డిగారూ, నాగేశ్వరరావుగారు మాట్లాడుతూ మూడు ప్రశ్నలకు అనుసంధానం గురించి అడిగారు. ఈరోజున ఏ ఏ డీమ్డ్ యూనివర్సిటీలు, సంస్థలు ఆఫ్ క్యాంపస్‌లు రన్ చేస్తున్నారని అడిగారు. ఉన్నాయనే విషయం చెప్పాను. Whether the Universities of other States and Foreign Universities are also running the same in our State అన్నారు. అవునన్నాను. ఆ డీటైల్స్ అడిగారు. పూర్తి స్థాయిలో వీటి విషయాలను కూడా కనుగొనడానికి ఈరోజున కొన్ని విశ్వవిద్యాలయాలు మనకు తెలియకుండానే కొని చిన్న క్యాంపస్‌లను నడుపుతున్నారు.

ఉ. 11.10

ఎక్కడెక్కడ ఏ పరిస్థితుల్లో ఏ విధంగా నడుస్తున్నారో ఇంకా సూక్ష్మంగా కూడా ప్రభుత్వం దృష్టికి అసలు రాలేదు. కొన్ని యూనివర్సిటీల విషయంలో Deemed Universities గానీ ఇతర రాష్ట్రాలకు సంబంధించిన యూనివర్సిటీలు, వాళ్లు ఏదో విధంగా పేపర్‌లో నోటిఫికేషన్ ఇస్తారు. నోటిఫికేషన్ ఇచ్చి పరీక్ష ఎక్కడో చిన్న సెంటర్‌లో కండక్ట్ చేస్తుంటారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని సమగ్రంగా హయ్యర్ ఎడ్యుకేషన్‌కి సంబంధించి యాక్షన్ ప్లాన్ తయారుచేశామని మొన్న చెప్పడం జరిగింది. అందుకోసమే ఈ రెగ్యులేటరీ కమీషన్‌ని టాస్క్ ఫోర్స్‌ని కాన్‌స్టిట్యూట్ చేస్తున్నాము. ఏ ఒక్క యూనివర్సిటీ ఇతర రాష్ట్రాలకు సంబంధించింది గానీ Deemed Universitiesకి సంబంధించిన విషయంలో గానీ.....

శ్రీ దాడి వీరభద్రరావు : అడిగిన దానికి సమాధానం చెబితే చాలు. మళ్లా ఛైర్మన్ గారు మైక్ కట్ చేస్తారు. నియమాలకు విరుద్ధంగా కొన్ని సంస్థలు నడుస్తున్నాయని మీరు చెప్పారు. నియమాలకు విరుద్ధంగా నడుస్తున్న సంస్థల పేర్లు ఏమిటో మీ దగ్గర ఉన్న సమాచారం మేరకు వివరాలు చెప్పండి.

శ్రీ డి. శ్రీధర్‌బాబు : ఆ సంస్థల వివరాల విషయంలో I will try to communicate the status relating to all the universities. ఎందుకంటే కొన్ని యూనివర్సిటీలు.... మొన్న యశ్‌పాల్ కమిటీ రిపోర్టు ఇచ్చిన విషయంలో కూడా Deemed Universities డిస్టన్స్ విషయానికి సంబంధించిన కొన్ని యూనివర్సిటీలు వీటి విషయంలో స్పష్టంగా క్లారిఫికేషన్ ఇవ్వడానికి ముందుకు పోయే ప్రక్రియ చేస్తున్నాం. మీరు చెప్పినట్లుగా

మేము అన్ని యూనివర్సిటీలకు సంబంధించి వివరాలు ఇవ్వాలి. అందుకోసం ఒక టాస్క్‌ఫోర్స్‌ని కాన్‌స్టిట్యూట్ చేస్తున్నాం. ఎక్కడెక్కడ ఫలానా సెంటర్ నడుస్తున్నదో అది ఏ రాష్ట్రానికి సంబంధించిన యూనివర్సిటీ ఏ విధంగా నడుస్తున్నాయో పూర్తి స్థాయి విషయ సూచికను మేము ఈరోజు తయారు చేస్తున్నాం. దాని విషయంలో కూడా మీకు పూర్తి స్థాయిలో జాబితాను అతి త్వరలోనే ఇవ్వబోతున్నాము. ఎందుకంటే అనేక యూనివర్సిటీలు ఉన్నాయి. ఒక్కటే కాదు. ప్రతి రాష్ట్రానికి సంబంధించిన ఒక యూనివర్సిటీ. ఉదాహరణకు జార్ఖండ్ విషయానికి వస్తే అక్కడ ఒక యునివర్సిటీ ఏర్పాటుచేశారు. అది ఏర్పాటు చేసిన రెండవ రోజే ఇక్కడ ఆఫ్‌షోర్ క్యాంపస్‌ని ఏర్పాటు చేసుకునే ప్రక్రియలు అనేకంగా ఉన్నాయి. నా దృష్టికి ఒకటి, రెండు, మూడు, నాలుగు అని కాదు. అనేకంగా ఉన్నాయి. అన్నింటిని కూడా డిటెయిల్డ్ రిపోర్టుని తయారు చేయడానికి టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశాం. అతి త్వరలో ఆ లిస్టుని ఈ సభ ముందు ఉంచటం జరుగుతుంది. మీ ద్వారా గౌరవ సభ్యులకు కూడా తెలియచేయడం జరుగుతుందని తెలియచేస్తున్నాను. Deemed Universities కి ఎక్కడైతే యుజిసీ పర్మిషన్ ఇచ్చిందో ఏ సంవత్సరం వరకు పర్మిషన్ ఇవ్వడం జరిగిందో ఆ యుజిసీ గానీ అదేవిధంగా **డెక్** గానీ క్లియర్ చేసిన అంశాలు ఆ సంవత్సరం వరకూ ఉన్న సర్టిఫికేట్లని వాలిడిటీలో తీసుకుంటామని గౌరవ సభ్యులు రామిరెడ్డి గారు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతున్నాను.

పెద్దలు నాగేశ్వరరావు గారు అడిగిన విషయ సూచికకు సంబంధించి నేను ఖచ్చితంగా టాస్క్‌ఫోర్స్‌ని ఏర్పాటు చేసి అతి తొందరలోనే చిన్న యూనివర్సిటీ అయినా గానీ ఒక చిన్న ప్రాంతంలో ఎక్కడున్నా లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అథారిటీని ఉపయోగించుకొని జిల్లా యంత్రాంగాన్ని కూడా ఉపయోగించుకుని విషయ సేకరణ చేసి పూర్తి స్థాయిలో మీకు లిస్టు సబ్‌మిట్ చేయడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

**<u>అనంతపురం జిల్లాలో వాణిజ్య పన్ను చెక్‌పోస్టువద్ద టోల్‌టాక్స్ వసూలు</u>**

ప్రశ్న నెం.138 (2571)

శ్రీ జి.తిప్పేస్వామి (అసెంబ్లి) ;

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) అనంతపూర్ జిల్లాలోని 7వ జాతీయ రహదారి వద్ద గల కోడికొండ వాణిజ్య పన్నుల చెక్‌పోస్టు వద్ద కొంత మంది అనధికార వ్యక్తులు టోల్‌టాక్స్‌ను వసూలు చేస్తున్న విషయం మీ దృష్టికి వచ్చిందా ;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి, సంబంధిత వ్యక్తులపై తీసుకున్న చర్య ఏమిటి?

ముఖ్యమంత్రి గారి తరఫున రోడ్లు మరియు భవనాల శాఖా మంత్రి (శ్రీమతి గల్లా అరుణ కుమారి)ః

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ జి. తిప్పేస్వామి ః అధ్యక్షా, అనంతపురం జిల్లాలో ఎన్‌హెచ్–7లో ఉన్న కొడికొండ చెక్‌పోస్ట్ బెంగుళూరు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకి కేవలం 70 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ చెక్‌పోస్టు దగ్గర మన ముఖ్యమంత్రి గారి

దయతో 10 వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ ఏరియా కూడా డెవలప్ చేస్తున్నారు. ఈ చెక్‌పోస్టులో పనిచేసే వాణిజ్యపన్నుల అధికారులు దాదాపు కొన్ని లక్షల రూపాయలు అనధికారికంగా దాదాపు 30, 40 మందిని పెట్టి వసూలు చేస్తున్నారు. మీ ద్వారా ప్రభుత్వాన్ని ఏమడుగుతున్నానంటే ఈ చెక్‌పోస్ట్ ద్వారా ప్రభుత్వానికి రోజుకి ఎంత ఆదాయం వస్తున్నది? నేను చెబుతున్నాను, అనధికారికంగా ప్రతిరోజు అనంతపురం జిల్లాలో పేపర్లన్నీ దీనిపైన పుంఖాను పుంఖాలుగా వ్యాసాలు రాస్తున్నాయి. దాదాపు రూ.5 లక్షలనుంచి రూ.10 లక్షల దాకా అనధికారికంగా 30 మంది వసూలు చేస్తున్నారు. అక్కడ వసూలు చేయడమే కాకుండా ఈ అనధికార వ్యక్తులు తమిళనాడు, కర్ణాటకకు వెళ్లి కూడా వసూలు చేసుకొని వస్తున్నారు. ప్రభుత్వానికి రావలసిన ఆదాయం అనధికార వ్యక్తులు, అక్కడున్న అధికారులు కలిసి ఈరకంగా కబ్జా చేస్తుంటే, ఎక్కడైతే అనధికారికంగా వసూలు చేస్తున్నారో అక్కడ ప్రభుత్వం దీనిపైన చర్యలు తీసుకొని ఆ డబ్బును ప్రభుత్వానికి వచ్చే విధంగా చేయడానికి ఏమైనా చర్యలు తీసుకొంటున్నారా?

(ఆ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని కోరారు)

MR.CHAIRMAN: I am not allowing. It is already 11.15 AM. You are aware about the rules and regulations. మరలా డిస్కషన్స్ ఉన్నాయి.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, మన రాష్ట్రం నుండి ఇతర రాష్ట్రాలకు వెళ్లే సరుకుల తనిఖీ కోసం 5 ఉమ్మడి చెక్‌పోస్టులు, 12 సరిహద్దు చెక్‌పోస్టులున్నాయి. 2005 వ్యాట్ చట్టం ప్రకారం పన్ను చెల్లించాల్సి ఉన్న సరుకుల వాహనాల రాకపోకల నమోదు చెకపోస్టుల్లో ప్రధాన విధి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మీదుగా ఇతర రాష్ట్రాలకు వెళ్లే రవాణా వాహనాల వివరాలను కూడా నమోదు చేస్తారు. ఈ వాహనాల్లో వెళ్లే సరుకుల వివరాలన్నీ చెక్‌పోస్టులోని కంప్యూటర్‌లో నమోదు చేసి ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారా హైదరాబాదులోని కేంద్రీయ కంప్యూటర్ విభాగానికి పంపిస్తారు. కొడికొండ బోర్డర్ చెకపోస్టు గౌరవసభ్యులు చెప్పినట్లుగా అనంతపురం జిల్లాలో హిందూపూర్‌కి దగ్గరగా హైదరాబాదు నుండి బెంగుళూరుకు వెళ్లే ఎన్‌హెచ్-7 పైన ఉంది. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక బోర్డరులో ఉన్న బోర్డర్ చెక్‌పోస్టుల్లో ఈ కోడికొండ చెక్‌పోస్టు ముఖ్యమైనది. ఇక్కడ ప్రభుత్వ సిబ్బంది మినహా అనధికార వ్యక్తులెవరూ పనిచేయరు.కమ్మర్షియల్ ట్యాక్సెస్ డిపార్టుమెంటు స్టాఫ్ మాత్రమే ట్యాక్సును వసూలు చేస్తున్నారు. మీరు నవ్వాల్సిన అవసరం లేదు (శ్రీ పి.సుబ్బారెడ్డిని ఉద్దేశించి) సరుకుల రవాణాలో ఏదైనా పొరపాటు...... నేను చెప్పేది విన్న తరువాత మీ హావభావాలు చేస్తే బాగుంటుంది (శ్రీ జి.తిప్పేస్వామిని ఉద్దేశించి) సరుకుల రవాణాలో ఏవన్నా పొరపాట్లు గుర్తించినట్లైతే దానికి ఏపీ వ్యాట్ యాక్ట్, 2005 లో సూచించిన ప్రొవిజన్స్ ప్రకారం పెనాల్టీ వసూలు చేయబడుతుంది. మన రాష్ట్రం ద్వారా ఇతర రాష్ట్రాలకు వెళ్లే ప్రతి వాహనానికి ట్రాన్సిట్ పాసులు ఇవ్వడం కోసం యూజర్ ఛార్జీల క్రింద రూ.50 వసూలు చేయబడుతుంది. ఇవిగాక ఎటువంటి టోల్ ట్యాక్సు గానీ ఇంకేవిధమైన ట్యాక్సులు గానీ కమ్మర్షియల్ ట్యాక్సు డిపార్టుమెంటు అధికారులు వసూలు చేయడం లేదు.

శ్రీ జి. తిప్పేస్వామి : అధ్యక్షా, మీ ద్వారా నేను మంత్రి గారిని కోరేదేమంటే ఒక సీక్రెట్ ఎంక్వైరీ వేయించమనండి. మంచి హానెస్ట్ ఆఫీసర్‌తో ఒక ఎంక్వైరీ వేయించండి, నిజా నిజాలు తేలుతాయి. ఎందుకంటే మేము కళ్లారా చూశాము. ఆ విధంగా మంత్రి గారు హామీ ఇవ్వాలి.

(ఈ సందర్భంలో శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి మరలా అవకాశం ఇవ్వమని కోరసాగారు)

మిస్టర్ ఛైర్మన్ : సుబ్బారెడ్డి గారూ దయచేసి కూర్చోండి.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : తప్పకుండా సీక్రెట్ ఎంక్వైరీ వేస్తాము. అదేవిధంగా ఒక ఎంక్వైరీలో 16.03.2007 లో కొన్ని నిజాలు తేలాయి. అందులో రూ.22445/- లతో ముగ్గురు ప్రైవేటు వ్యక్తులు చెక్‌పోస్టు ప్రాంగణంలో దొరికారు. ఈ ఎసిటివోల కప్‌బోర్డులోని ఫైళ్ల మధ్యలో రూ.1095/-లు దొరికింది. పే బిల్లు రిజిష్టరులో నమోదు చేయని 30 వేల బిల్లులు కూడా దొరికాయి. ఇందులో శ్రీ వి.సుబ్బారాయుడు, శ్రీ కె.ప్రకాశరావు, శ్రీ కె.నాగరాజు, శ్రీ వి.నాగ సుబ్రహ్మణ్యం, శ్రీ పి.లేపాక్షయ్య, జూనియర్ అసిస్టెంట్లు, శ్రీ బి.ఆంజనేయులు, అటెండరు, శ్రీ జె.విశ్వమూర్తి, అటెండర్లు. విచారాణాధికారిగా నియమింపబడ్డ వాణిజ్య పన్నుల అధికారి శ్రీ బి.లక్ష్మణ్ ఇచ్చిన ఎంక్వైరీ రిపోర్టును వాణిజ్య పన్నుల కమీషనరు తగు ఆదేశాల కొరకు ప్రభుత్వానికి 05.03.2009 నాడు సమర్పించారు. రిపోర్టు ఇంకా రావలసి ఉంది.

శ్రీ జి. తిప్పేస్వామి : సార్ మంత్రిగారు ఒప్పుకున్నారు. నేనేమంటున్నానంటే......

MR.CHAIRMAN: I am not allowing. Answer has come to your question.

శ్రీ జి. తిప్పేస్వామి : సార్, ప్రభుత్వానికి రావలసిన ఆదాయం .......

MR. CHAIRMAN: I am not allowing. Please take your seat. Answer has come to your question and beyond that you want to seek reply from the Minister.

<u>టి.వి. ఛానళ్లలో నేర కథనాలపై నిషేధం</u>

ప్రశ్న నెం. 139 (2512)

శ్రీ దాడి వీరభద్రరావు, శ్రీమతి నన్నపనేని రాజకుమారి, డా. మసాల పద్మజ (అసెంబ్లి) ;

అ) టి.వి. ఛానళ్ల ద్వారా ప్రసారం చేసే నేర కథలను నిషేధించాలని శాసన పరిషత్తులో అన్ని పార్టీలు చేసిన డిమాండ్‌పై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి ;

ఆ) అయితే, ఎప్పటిలోగా అది అమలులోకి వస్తుంది ?

హోంశాఖా మంత్రి (శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి) :

అ) నేర సంబంధ కథల ప్రసారాల వల్ల సాధారణంగా సమాజంపై ముఖ్యంగా పిల్లలపై ప్రతికూల ప్రభావం చూపడంపై ఎలక్ట్రానిక్ మీడియా యాజమాన్యాలతో ప్రభుత్వం ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసింది. నేర సంబంధ కథలను ప్రసారం చేయడంలో వారి పాత్రను క్రమబద్ధం చేసేందుకు ప్రయత్నించాలని, అట్టి కార్యక్రమాలను ప్రసారం చేయకుండా నిరోధించాలని కూడా ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు తెలియజేయడం జరిగింది. ఈ విషయంలో వారి అభిప్రాయాలను స్థిర పరచుకోవాలని, త్వరలో ఏర్పాటు కాబోయే తరువాత సమావేశంలో వారి స్పందనతో రావాలని వారిని కోరడమయినది. 1994, కేబుల్ టెలివిజన్ నెట్‌వర్క్ నియమాలలో పేర్కొన్న కార్యక్రమ

కోడ్/అడ్వర్‌టైజ్‌మెంట్ కోడ్‌ను ఉల్లంఘించరాదని, సహించబోమని, ఉల్లంఘించిన వారిపై చర్య తీసుకోవడం జరుగుతుందని ప్రభుత్వం ఎలక్ట్రానిక్ మీడియాకు స్పష్టం చేసింది.

ఆ) ఈ విషయాన్ని చురుకుగా పరిశీలించడం జరుగుతున్నది.

ఉ. 11.20

శ్రీ దాడి వీరభద్రరావుః ఇది ప్రజలందిరిని ఆందోళనపరచే విషయం. క్రైమ్ స్టోరీస్ మీద ఎన్నో పర్యాయాలు చర్చ జరిగినప్పటికి టివి ఛానల్స్ ముందుకు వచ్చి స్వచ్ఛంధంగా ఈ క్రైమ్ స్టోరీస్ ఆపుతారని ఆశించాము. ప్రతీ ఛానల్‌లో దీనిని చూపించే పరిస్థితి ఉంది. ప్రతీ రోజూ, ప్రతీ ఛానల్ అరగంట, గంట వరకు దీనిని ఇచ్చే పరిస్థితి ఉంది. వీటిలో ఉన్న స్టోరీస్ చూసి మేము క్రిమినల్స్‌గా తయారయ్యామని చెప్పిన సంఘటనలున్నాయి. దాని తాలుకా ప్రభావం పిల్లల మీద ఉంది. సెన్సార్ లేకపోవడంవల్ల ఇది ఉంది. సినిమాలకు సెన్సార్ ఉంది. దీనికి లేదు. చాలా దారుణంగా వీటిని చూపిస్తున్నారు. క్రైమ్ ఎలా చేయాలని స్పష్టంగా చూపిస్తున్నారు. సెన్సార్ నిబంధనలకు అతీతంగా చేయడం జరుగుతోంది. సమాజానికి నష్టం కలుగుతోంది. దీని మీద గత మంత్రిగారు సమావేశం ఏర్పాటు చేసి ఉంటారు. ముఖ్యమంత్రి గారికి కూడా గతంలో పర్సనల్‌గా కలిసి చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రి గారు చర్య తీసుకోవలసిందిగా అప్పుడు చెప్పారు. ముఖ్యమంత్రిగారు దీని మీద ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకున్నారు. క్రైమ్ స్టోరీస్‌కి సంబంధించి టి.వి. వారు ఒప్పుకోకపోతే వాటిని నిషేధించే చర్యలు తీసుకుంటారా?

శ్రీ పి. సబితా ఇంద్రారెడ్డిః అధ్యక్షా, గత హోమ్ మినిస్టర్‌గారి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. నేరాలు ఘోరాలు, క్రైమ్ వాచ్, ఫింగర్ ప్రింట్స్ మరియు క్రైమ్ ఫైలు మొదలైనవి వివిధ ఛానల్స్‌లో ప్రసారమవుతున్న వాటిని ఆపడానికి గౌరవ సమాచార మరియు పౌరసంబంధాలు, సినిమాటోగ్రఫీ, హోంశాఖ మంత్రుల సమక్షంలో ఒక మీటింగ్ జరిగింది. వీటిని నియంత్రించాలంటే ఇది కేంద్ర ప్రభుత్వం పరిధిలోకి వస్తుంది. కేబుల్ టివి నెట్‌వర్క్ (రెగ్యులేషన్) యాక్ట్, 1995 (సెంట్రల్ యాక్ట్ ) మరియు రూల్స్ భారత ప్రభుత్వం పరిధిలోకి సంబంధించినవి కేబుల్ టీవీ ఆపరేటర్లపై సెక్షన్ 3, కేబుల్ టీవీ నెట్‌వర్క్స్ యాక్ట్ 1995 ప్రకారం ఎవరిపైనైనా ఫిర్యాదులు వస్తే వారిపై చర్యను తీసుకునే అధికారం ఆథరైజ్డ్ ఆఫీసర్లుగా కమీషనర్ ఆఫ్ పోలీస్ మరియు జిల్లా కలెక్టర్‌కు అధికారం కల్పించడం జరిగింది. దీని ప్రకారంగా 2.9.2008న ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. దాని ప్రకారంగా జిల్లాలవారీగా డిస్ట్రిక్ట్ లెవల్ మానిటరింగ్ కమిటీలను వారి, వారి జిల్లా/ పట్టణాల్లో ఏర్పాటు చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లు, మరియు అన్ని కమీషనరేట్ల పోలీస్ కమీషనర్లను కోరడం జరిగింది. రాష్ట్ర స్థాయిలో ఒక కమిటిని ఏర్పాటు చేయడం జరిగింది. దాని ప్రకారంగా కేబుల్ టివి నెట్‌వర్క్ యాక్ట్ ప్రకారంగా జిల్లాలో చట్టం అతిక్రమించిన వారి మీద యాక్షన్ తీసుకునే అవకాశం కలుగుతుంది. సెక్షన్ 16 ప్రకారంగా ఫిర్యాదు చేయడం జరుగుతుంది. ప్రత్యేకంగా నియమించబడిన ఆథరైజ్డ్ అధికారులకు శాటిలైట్ ఛానెళ్లపై చర్య తీసుకునే అదికారం కలదు. అసభ్యకరమైన, అభ్యంతరకరమైన ప్రసారాలు ప్రసారమవుతుంటే, వాటిని నిలిపివేయాలని ప్రజల నుంచి వచ్చే పిర్యాదులను డిస్ట్రిక్ట్ లెవల్ కమిటి మరియు ఆథరైజ్డ్ అధికారులు స్టేట్ లెవెల్ మానిటరింగ్ కమిటి ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరుగుతుంది. ఈ మధ్య 2008లో ఒక మీటింగ్ ఢిల్లీలో జరిగింది. కేబుల్ నెట్‌వర్క్ యాక్ట్ 1995ని పటిష్టం చేయాలని కొన్ని సవరణలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తరఫున సూచనలు చేయడం జరిగింది. అప్పుడు మంత్రిగారి సమక్షంలో ఎలక్ట్రానిక్ మీడియా మేనేజ్‌మెంట్‌వారిని పిలిపించారు. అయితే సదరు సమావేశంలో కొంత మంది రాలేదు. వారి ప్రతినిధులను పంపించడం జరిగింది. ఆ రోజు చాలా క్లియర్‌గా ప్రభుత్వం తరఫున వారికి చెప్పడం జరిగింది. ప్రభుత్వానికి మీడియాని నియంత్రించే ఉద్దేశ్యం లేదు. కానీ ఎలక్ట్రానిక్ మీడియా స్వీయ నియంత్రణ చేయాలనేదే ప్రభుత్వం తరఫున వారికి క్లారిఫికేషన్ క్లియర్‌గా చెప్పడం జరిగింది.

మరొకసారి సమావేశం ఏర్పాటు చేసినప్పుడు ఎలక్ట్రానిక్ మీడియావారు వారి యాజమాన్యంతో రావాలని ప్రభుత్వం తరఫున క్లియర్‌గా చెప్పడం జరిగింది. అతి త్వరలోనే వారి మేనేజ్‌మెంట్‌ని పిలిపించి స్వీయనియంత్రణ చేసు కుంటారా, ప్రభుత్వం తరఫున చర్యలు తీసుకోవాలా అని చెప్పడానికి సమావేశం ఏర్పాటు చేయాలని అనుకున్నాము. ఇంతలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదలైనందున మరొక సమావేశం అప్పట్లో జరగలేదు. అది పోస్ట్‌పోన్ అయింది. కాబట్టి త్వరలో మీటింగ్ ఏర్పాటు చేసి ప్రభుత్వం తరఫున వారు నియంత్రించుకుంటారా, ప్రభుత్వం నియంత్రించా లాఅని కోరడం జరుగుతుంది. దీనికిగాను అన్ని రాజకీయ పార్టీల సలహాలు, సూచనలు తీసుకోదలచాము. కాబట్టి సభ్యులందరూ తమ సలహాలను, సూచనలను ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. సమాజం మీద వీటి ప్రభావం పడ కుండా ఉండాలని, మన రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వానికి సభ్యులిచ్చే ప్రతిపాదనలు పంపడం జరుగుతుందని తెలి యచేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : జిల్లా స్థాయిలో కేబుల్ నెట్‌వర్క్ మీద చర్య తీసుకోవడం కాదు. మంత్రిగారు చెప్పి నట్లుగా రాష్ట్ర స్థాయిలో వారి యాజమాన్యాలతో మాట్లాడి చేస్తామన్నారు. సదరు సమావేశానికి ఫ్లోర్ లీడర్స్‌ని పిలిస్తే మేము కూడా ప్రభుత్వం తరఫున ఉండి మాట్లాడతాము. దానిని డిమాండ్ చేస్తాము. దాని మీద చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాము. కాబట్టి మమ్ములను కూడా పిలవమనండి.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డిః గతంలో జరిగిన సమావేశంలో కొన్ని నిర్ణయాలు వారు చెప్పడం జరిగింది. ఆ నిర్ణయాలు తీసుకున్నారో లేదో వారిని పిలిపించి మాట్లాడడం జరుగుతుంది. వారు ఆ విధంగా నియంత్రించుకో లేమని అంటే, తరువాత అవసరమయితే సభ్యుల సలహాలు, సూచనలు తీసుకోవడం జరుగుతుంది.

## వక్ఫ్ బోర్డులో ఫైళ్లు మాయం

ప్రశ్న నెంః 140 (2803)

శ్రీ షేక్ హుస్సేన్ (నామినేటెడ్)

గౌ. మైనారిటీ సంక్షేమ, ప్రాథమిక విద్య, ఎస్ఎస్ఏ, గ్రంథాలయాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) వక్ఫ్ ఆస్తుల కౌలుకు సంబంధించిన వంద ఫైళ్లు కనిపించకుండా పోయిన విషయం వాస్తవమేనా;
ఆ) అయితే, ఆ వివరాలేమిటి? బాధ్యులైన వ్యక్తులపై తీసుకున్న చర్య ఏమిటి?

మైనారిటీ సంక్షేమ, ప్రాథమిక విద్య, ఎస్ఎస్ఏ., గ్రంథాలయాల శాఖ మంత్రి (శ్రీ మహమ్మద్ అహ్మదుల్లా సయ్యద్):

అ) లేదండి, వక్ఫ్ బోర్డులో కొన్ని ఫైళ్లు కనిపించకుండాపోయాయి. హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి చేసిన ఫిర్యాదు ఆధారంగా కనిపించకుండాపోయిన ఫైళ్లను తదుపరి తనిఖీ చేస్తున్నారు.

ఆ) బాధ్యులైన అధికారుల, సిబ్బందిపై క్రమశిక్షణా చర్యను తీసుకుంటున్నామని హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి నివేదించారు. ఆయన విచారణా అధికారిని నియమించారు.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం॥ 24 – ఎ (140 ఎ)

సర్వశ్రీ ఎస్. ఇంద్రసేన్‌రెడ్డి, తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణారెడ్డి, కందుల లక్ష్మీదుర్గేష్ ప్రసాద్;

గౌ. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, యువజనాభ్యుదయం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) ఎస్ఎపి పరిధిలోని ఫతే మైదాన్ క్లబ్బు సభ్యులను నమోదు చేసుకునేటప్పుడు కార్యవిధానాన్ని అనుసరించడం లేదన్న విషయం వాస్తవమేనా;
ఆ ) ఫతేమైదాన్‌క్లబ్బుకు నూతన సభ్యులు నమోదు కాలేదన్న విషయం కూడా వాస్తవమేనా;
ఇ ) ఎస్ఎఎ ప్రధాన కార్యాలయాన్ని టోలిచౌకికి తరలించే ప్రతిపాదన ఏదైనా ఉందా;
ఈ) హైదరాబాద్ పొలిమేర్లలో అనుబంధ భవనాన్ని నిర్మించాలనే ప్రతిపాదన ఏదైనా ఉందా?

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, యువజనాభ్యుదయం శాఖ మంత్రి ( శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి )

అ) అవునండి
ఆ) లేదండి

1983 సంవత్సరానికి ముందు సభ్యులుగా ఉన్నవారి పిల్లలకు మాత్రమే సభ్యత్వం దొరుకుతుంది. దేశానికి ప్రాతినిధ్యం వహించిన వారికి, ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ(శాప్ ) వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సిఫారసు చేసిన వారికి మాత్రమే సభ్యత్వం లభిస్తుంది.

ఇ) లేదండి
ఉ) లేదండి

శ్రీ తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణారెడ్డి॥ మంత్రిగారు చెప్పారు. ఫతేమైదాన్ క్లబ్‌లో ప్రొసీడ్యూర్ ఫాలో కాకుండా మెంబర్స్‌ని ఎన్‌రోల్ చేస్తున్నారన్నారు. దానిని నియంత్రించడానికి ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలని కోరుతున్నాము. ఇంతకుముందు ఇన్‌ఛార్జ్‌గా ఉన్న మంత్రిగారు సభ్యులందరికి శాసన సభ సభ్యులకి, శాసన మండలి సభ్యులకు ఫతేమైదాన్ క్లబ్‌లో సభ్యత్వం ఇవ్వడానికి ప్రయత్నం చేస్తామని ప్రకటించారు. దాని ప్రతి తమ దగ్గరకు పంపిస్తాను. కౌన్సిల్‌లో జరిగిన అష్యూరెన్స్ ఉంది.

మిస్టర్ ఛైర్మన్: అదొక్కటే తక్కువ ఉంది. Why did you come with this supplementary? We will have a discussion during the tea break. నాకు చాలా సార్లు చెప్పారు. ఇవన్నీ ఇక్కడ మాట్లాడకూడదు. ' టీ బ్రేక్ ' సమయంలో మాట్లాడదాము.

SRI S. INDRASAIN REDDY: Sir, we are very lucky that our beloved Chief Minister is here. I think that we can send the assurance given by the former Minister to the Hon'ble Chief Minister. I request the Hon'ble Chief Minister to see that amount is given to the Fatehmaidan Club and annexe may be granted and all the Members (M.L.Cs., and M.L.As.,) are given membership in the Government Club.

SRI B. MOHAN REDDY: Sir, …

MR. CHAIRMAN: It is not good. Please take your seat. Now, I am going to the next question.

ఉ.11.30

స్వల్ప వ్యవధి ప్రశ్న నం. 26-ఎన్ (140 బి)

శ్రీ బి. మోహన్ రెడ్డి ;

గౌరవనీయులైన సెకండరీ విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీసు నియమావళిని తీసుకొనిరావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందా;

ఆ) అయితే, ఎప్పటిలోగా ఏకీకృత సర్వీసు నియమావళి అమలులోకి వస్తుంది?

సెకండరీ విద్యాశాఖ మంత్రి (శ్రీ డి. మాణిక్యవర ప్రసాద రావు):

అ) అవునండీ.

ఆ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వ హోం శాఖ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో చురుకుగా సంప్రదిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతి వచ్చిన తరువాత, రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో తదుపరి చర్యలను తీసుకోవడమవుతుంది.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఇటు రాష్ట్రంలోను అటు కేంద్రంలోను కూడా కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నాయి కాబట్టి ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్సు లేకపోవడం వల్ల రాష్ట్రంలోని సుమారు 3 లక్షల మంది ఉపాధ్యాయులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీని గురించి గతంలో గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు చాలా ప్రయత్నం చేశారు. ఇప్పుడు రెండవసారి ముఖ్యమంత్రిగా వచ్చిన రాజశేఖర రెడ్డి గారు ఇంకా బలంగా తయారయ్యారు కాబట్టి కేంద్రంలో రాజశేఖర రెడ్డిగారికి మంచి ప్రాముఖ్యాన్ని ఇస్తున్నారు.

(ట్రెజరీ బెంచస్ నుండి హర్షధ్వానాలు)

ముఖ్యమంత్రి గారు అనుకుంటే 10, 15 రోజులలో అయిపోతుంది. ముఖ్యమంత్రి గారు జోక్యం చేసుకొని కేంద్ర మంత్రి గారితో మాట్లాడి ఏకీకృత సర్వీసును తీసుకువస్తే శాశ్వతంగా ఉపాధ్యాయ మనస్సులలో నిలచిపోతారు. ఏకీకృత సర్వీసు విధానం లేకపోవడం వల్ల ఎంఈవో పోస్టులు, డెప్యూటీ డీఈవో పోస్టులు, డీఈవో పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ముఖ్యమంత్రి గారు ఢిల్లీ వెళ్లి చిదంబరం గారితో మాట్లాడి త్వరలో ఉత్తర్వులు ఇప్పిస్తే టీచర్లంతా చాలా సంతోషపడతారు. తద్వారా ఎంఈవో పోస్టులు, డెప్యూటీ డీఈవో పోస్టులు, డీఈవో పోస్టులన్నీ భర్తీ కావడానికి అవకాశం ఉంటుందని మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

(నవ్వులు)

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి. నేను కూడా సంతకం చేశాను.

మిస్టర్ ఛైర్మన్ : సుబ్బారెడ్డి గారూ, మంత్రి గారు సమాధానం ఇస్తారు కదా. దయచేసి కూర్చోండి.

శ్రీ డి. మాణిక్యవర ప్రసాద రావు : అధ్యక్షా, ఇక్కడున్న ఎం.ఎల్.సీలే కాదు ఉపాధ్యాయ లోకం అంతా ఏకీకృత సర్వీసు కోసం ఎదురు చూస్తోన్న విషయాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ విషయమై రాష్ట్రపతిని, కేంద్ర ప్రభుత్వ అధికారులను ప్రత్యక్షంగా వెళ్లి కలవడం జరిగింది. దీనికి సంబంధించి పోయిన నెలలో సుప్రీం కోర్టులో కేసు వస్తే సెక్రటరీ స్థాయి అధికారులు ఢిల్లీ వెళ్లి పర్సనల్‌గా హాజరయ్యి ఒక స్టేటస్‌కో ఆర్డర్ తీసుకురావడం వల్లనే ట్రాన్స్‌ఫర్ ప్రక్రియ కాని, పదోన్నతులు కాని జరిగాయని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. అదే విధంగా, కోర్టు కేసు పెండింగ్‌లో ఉన్నందున, కేంద్ర ప్రభుత్వంలోను, రాష్ట్రపతి దగ్గర ఉన్న ఆర్డినెన్స్ మీద కూడా క్లియర్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. ఇటీవలనే కేంద్రప్రభుత్వం అడిగిన క్లారిఫికేషన్లకు కూడా సమాధానం పంపించడం జరిగింది. వచ్చే నెలలో అవసరమైతే మంత్రిత్వ స్థాయిలో కాని, అధికారుల స్థాయిలో కాని అవసరమైతే ఎంఎల్‌సీలను కూడా ఢిల్లీ తీసుకువెళ్లి కేంద్ర ప్రభుత్వం దగ్గర ఉన్న అంశాన్ని పర్‌స్యూ చేసి దానిని రాష్ట్రపతి దగ్గరకు తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం ఏకీకృత సర్వీసు కట్టుబడి ఉందనే విషయాన్ని మరోసారి గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

MR.CHAIRMAN: Now, Question Hour is completed. The House is adjourned for 15 minutes tea break.

(The House adjourned at 11.34 A.M. for tea break)

మ. 12.00

(THE HOUSE REASSEMBLED AT 12.03 P.M. WITH HON'BLE CHAIRMAN IN THE CHAIR)

<u>అర్జీల సమర్పణ</u>

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : అధ్యక్షా, ఖమ్మం జిల్లాకు సంబంధించి ఆదివాసీ సంక్షేమ సంఘం యొక్క ప్రతినిధి నాకు ఒక రిప్రజెంటేషన్ ఇచ్చారు. మీ ద్వారా దానిని నేను గౌరవ ముఖ్యమంత్రిగారికి పంపిస్తున్నాను. ఖమ్మం జిల్లాలో Act 1 of 1970 ను violate చేస్తూ చాలా కంపెనీలు mining activity చేస్తున్నాయి. కొందరైతే bogus Cooperative Societiesను ట్రైబల్స్ పేరుమీద పెట్టుకొని lot of mining activity చేస్తున్నారు. అదే

పనిని బిపిఎల్, సింగరేణి కూడా చేస్తున్నాయి. ఈ విషయాన్ని పరిశీలించి, తగు చర్యలు తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాను.

(పిటీషన్‌ను సమర్పించడమైనది)

శ్రీ షేక్ హుస్సేన్ : సార్, విశాఖపట్టణం జిల్లాలో మర్రిపాలెంలో ఒక ఈద్ గాహ్ ఉన్నది. గతంలో అందులో కొంత భాగం రోడ్డు విస్తరణ కార్యక్రమంలో పోయింది. తిరిగి మరొక రోడ్డు వేస్తూ ప్రస్తుతం ఉన్న స్థలాన్ని కూడా తీసుకునే పరిస్థితిలో ఉన్నది. అటువంటి పరిస్థితులలో వారు రెండు గంటలు, మూడు గంటలు ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతున్నా ప్రార్థనలు చేసుకోవాల్సిన దుర్భర పరిస్థితి ఏర్పడుతున్నది. అందుచేత వాళ్లకు ఆల్టర్నేటివ్ స్థలం ఇప్పించవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(పిటీషన్‌ను సభకు అందించడమైనది)

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలో విజిలెన్స్ కమీషన్ 2006వ సంవత్సరంలో చిత్తూరు, నెల్లూరు, కడప జిల్లాలలోని ఎయిడెడ్ పాఠశాలలను రెయిడ్ చేసి అనేక అవకతవకలను బయటపెట్టారు. అందులో ముఖ్యంగా మధ్యాహ్న భోజనంలో పిల్లల స్ట్రెంగ్త్‌ను అదనంగా చూపించడం ఒకటి, రెండవది ఉపాధ్యాయులు బినామీ పేర్లతో జీతాలను తీసుకోవడం వంటి విషయాలపై విజిలెన్స్ కమీషన్ వారు రిపోర్టు ఇచ్చినప్పటికి, ఇంతవరకు దాన్ని అమలు చెయ్యకపోవడంపై ఒక పిటీషన్‌ను సభకు సమర్పిస్తున్నాను. దీనిమీద ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

(పిటీషన్‌ను అందచేయడమైనది)

శ్రీ డి.వి. సూర్యనారాయణరాజు (విశాఖపట్నం) : సార్, విశాఖపట్టణం జిల్లా, కేంద్ర సహకార బ్యాంకులో పాత పాలకవర్గం వారు చేసిన దుర్వినియోగంపై ప్రభుత్వం ఎన్క్వైరీ వేసింది. అందుకు సంబంధించిన పిటీషన్‌ను సభకు సమర్పిస్తూ, దానిమీద తగు చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని తమ ద్వారా కోరుతున్నాను.

(పిటీషన్‌ను సమర్పించడమైనది)

(ఈ దశలో డా. పి. వి. రంగారావు లేచి నిలబడ్డారు)

MR. CHAIRMAN : Rangarao garu, you have not mentioned to me in the Chambers.

డా. పి.వి. రంగారావు (నామినేటెడ్) : అధ్యక్షా, ఇది మానవీయ దృక్పథంతో ఒక డాక్టరు ముఖ్యమంత్రిగా ఉన్న మంచి సన్నివేశాన్ని ఉపయోగించుకొని ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకురాదల్చుకున్నాను. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి, సోంపేట, వజ్రకొత్తూరు, మందస, పలాస మండలాలలో కిడ్నీ వ్యాధితో గత పది సంవత్సరాలలో దాదాపు పదివేలమంది బలైపోయారు. ఏ ఇంటిని తట్టినా అక్కడ కన్నీటి గాథే వినబడుతున్నది. ప్రత్యేకించి ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేసేదేమంటే వైద్య బృందాలను కొన్నింటిని ఏర్పాటు చేసి ఇకపై ఏ

ఒక్కరూ ఈ వ్యాధిబారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా అభ్యర్థిస్తున్నాను. అధ్యక్షా, ఈ విషయంపై వార్త పేపర్లో వివరంగా వ్రాయడం జరిగిందని తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

MR. CHAIRMAN: You have to come with the Petition.

DR. P.V. RANGA RAO: It was brought to the notice of the Officers and they would give it to you.

శ్రీమతి పుల్లా పద్మావతి (అసెంబ్లి) : వరంగల్ జిల్లా చెన్నారావు పేట మండలం గుర్రాల గండ్రాజుపల్లి శివారు ప్రాంతానికి చెందిన పుట్టారాజు అనేరైతు నిన్న విద్యుత్తు షాక్‌వల్ల చనిపోవడం జరిగింది. అదే జిల్లాకు సంబంధించి పర్వతగిరి మండలం, దౌలత్ నగర్ అజ్మీర్ గంగాధర్ అనే 36 సంవత్సరముల వ్యక్తి కూడా విద్యుత్తుషాక్ వల్ల చనిపోవడం జరిగింది. గతంలో ఉన్న ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిన సందర్భంలో రాజశేఖరరెడ్డిగారు ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద రైతులను ఆదుకోవాలని ఉచిత విద్యుత్తు ఇస్తున్నారు. ట్రాన్స్‌కో సిబ్బంది నిర్లక్ష్యం వల్ల రైతులు చనిపోవడం జరుగుతున్నది. మా జిల్లాలో ఇవి ఇంకా కొనసాగుతున్నాయి. వీటిమీద చర్యలు తీసుకోవాలని, బాధితులైన ఒక్కొక్క కుటుంబానికి రెండులక్షల రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ముందు ముందు ఇటువంటివి జరగకుండా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తమ ద్వారా పిటీషన్‌ను అందచేస్తున్నాను.

(సదరు పిటీషన్‌ను అందచేయడమైనది)

MR. CHAIRMAN: Now short discussion on duties and responsibilities of the Members.

<u>లఘుచర్చ</u>

<u>ప్రోటోకాల్, సౌర్యాలు, విశేషాధికారాలతో సహా శాసనపరిషత్తు సభ్యుల విధులు, బాధ్యతలపై చర్చ</u>

(అనుబంధం)

శ్రీ దాడి వీరభద్రరావు : ఈ చర్చకు అవకాశమిచ్చిన ఛైర్మన్‌గారికి ధన్యవాదాలు. ఈ విషయంపై డిస్కషన్‌ను ముఖ్యమంత్రిగారు ఉన్నప్పుడు చర్చిస్తామని చెప్పడం జరిగింది. వారు హాజరై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నందుకు వారికి కూడా కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను.

మ. 12.10

అధ్యక్షా, 2 సంవత్సరముల క్రితం ఈ కౌన్సిల్‌ని ఏర్పాటు చేయడంలో ముఖ్యమంత్రిగారు శ్రద్ధ తీసుకుని పునఃస్థాపించడం జరిగింది. అన్ని పార్టీలకు సంబంధించిన సభ్యులు ఛైర్మన్‌గారి సారథ్యంలో వీలైనంతవరకూ సభను సజావుగా నిర్వహించుకోవడం జరుగుతోంది. అన్ని విషయాలకు సంబంధించి సభలో చర్చలు కూడా చాలా సమర్థవంతంగా జరుగుతున్నాయని ముఖ్యమంత్రిగారు, ఫైనాన్స్ మినిస్టర్ గారు కూడా అభినందించడం జరిగింది. ఈ కౌన్సిల్‌ని ఏర్పాటు చేసిన తరువాత కొన్ని బాలారిష్టాలున్నాయి. ప్రతి విషయానికి విధులు, బాధ్యతలు, ప్రివిలేజెస్ మొదలైన విషయాలకు సంబంధించి, జీవోలు ఇవ్వవలసిన పరిస్థితి వస్తోంది. అన్ని విధులకు ప్రోటోకాల్స్ రూల్స్‌కి సంబంధించి ఎప్పటికప్పుడు సరిచేసుకోవలసిన పరిస్థితి వస్తున్నది. కొన్ని సవరణలను, కొన్ని జీవోలను

కూడా ప్రభుత్వం ఇష్యూ చేయడం జరిగింది. అయినప్పటికీ ఇంకా మర్చిపోయినటువంటివి, ఒమిషన్లు ఉన్నటువంటి వాటిని తమ దృష్టికి తీసుకురావడం జరుగుతుంది.

ముందుగా లైవ్ టెలికాస్ట్ గురించి, గతంలో కూడా మేము ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడం అనేది జరిగింది. శాసన మండలిలో లైవ్ టెలికాస్ట్‌ను ప్రవేశపెట్టవలసిందిగా కోరుతున్నాము. అసెంబ్లీకి, కౌన్సిల్‌కి కలిపి జాయింట్ కమిటీలు ఉన్నాయి. ఈ కమిటీలకు సంబంధించి అన్నింటికీ ఛైర్మన్లుగా అసెంబ్లీకి సంబంధించిన సభ్యులే ఛైర్మన్లుగా ఉంటున్నారు కాబట్టి కౌన్సిల్‌కి సంబంధించిన సభ్యులను కూడా 3,4 కమిటీలలో ఛైర్మన్లుగా వేసినట్లయితే బాగుంటుందని రిక్వెస్ట్ చేస్తున్నాము. ఎం.ఎల్.సి.ల తాలూకు విధులలో ఇంకా కొంచెం Ambiguity, ఉంది. సభ్యులందరూ ఏ ఏ సంస్థల నుంచి, ఏ ఏ నియోజకవర్గాల నుంచి ఎన్నుకోబడ్డారో, ఆయా సంస్థలలో మేము చర్చలలో భాగస్వామ్యం కావాలని కోరుకుంటున్నాము. చాలా చోట్ల ఏ సంస్థల నుంచి ఎన్నుకోబడ్డామో, ఆ సంస్థల తాలూకు సమావేశాలలో పాల్గొనేటటువంటి అవకాశాలు మాకు ఉండడం లేదు. గవర్నర్ చేత కానీ, ఎం.ఎల్.ఏ ల చేత ఎన్నుకోబడి, నామినేట్ చేయబడినటువంటి సభ్యులు ఎవరైతే ఉన్నారో, వారందరూ కూడా, ఒక జిల్లాని ఎంచుకోవడం అనేది జరిగింది. ఆ జిల్లాలలో అన్ని సంస్థలలో ఉన్న డిస్ట్రిక్ట్ బాడీస్, జిల్లాపరిషత్తులు, మున్సిపల్‌కార్పొరేషన్లు, ITDA, DRDA, District Food Committees వీటన్నింటిలో కూడా ఎం.ఎల్.సి.లను, సభ్యులుగా గానీ, స్పెషల్ ఇన్వైటీస్‌గా గానీ పార్టిసిపేట్ చేయడానికి అవకాశం ఇవ్వాలి. ఇంతవరకూ District Review Committee లో పార్టిసిపేట్ చేయడానికి అవకాశం ఇచ్చారు, అంతేకాకుండా District Planning Committees లో కూడా Invitees గా అవకాశం ఇవ్వడం జరిగింది. డిఆర్‌సిలో ఇన్వైటీస్‌గా కాకుండా సభ్యులుగా, డిస్ట్రిక్ట్ ప్లానింగ్ కమిటీలలో స్పెషల్ ఇన్వైటీస్‌గా కాకుండా సభ్యులుగా ఇవ్వాలని కోరుతున్నాము. మిగిలిన డిస్ట్రిక్ట్ బాడీస్ అన్నింటిలోనూ ఇన్వైటీస్‌గా యిచ్చినట్లయితే, ప్రజల తాలూకు events అన్నింటిలో కూడా రెప్రజెంట్ చేయడానికి అవకాశం ఉంటుంది. అదేవిధంగా లోకల్ బాడీస్ కాన్‌స్టిట్యూషన్స్‌కి జిల్లా ఒకటే ఉంటుంది కాబట్టి ఆ జిల్లాకు సంబంధించిన వారందరూ ఎన్నుకుంటేనే వారందరూ ఇక్కడకు రావడం జరిగింది. కానీ మున్సిపాలిటీలలో ఎవరికైతే సభ్యత్వం ఉందో, ఓటర్ల లిస్టులో పేరు ఎవరికైతే ఉందో, వారికి జిల్లా పరిషత్‌లో provision ఇవ్వలేదు. దానివలన ఈ సభ్యులు జిల్లాపరిషత్‌లకు హాజరగుటకు కుదరడం లేదు. రూరల్ ఏరియాలలో ఓటు హక్కు ఉన్నవారికి మాత్రమే జిల్లా పరిషత్‌లకు వెళ్లేందుకు అవకాశం ఉంది. ఈ విషయానికి సంబంధించి గత సమావేశాలలో శ్రీ దివాకర్ రెడ్డి దృష్టికి తీసుకురావడం జరిగింది, ఒక బిల్లుకు సంబంధించి అన్ని పార్టీల సభ్యులు కూడా వాటి మీద ఒత్తిడి చేయడం జరిగింది. దానిమీద ఆయన చాలా స్పష్టంగా assurance ఇవ్వడం జరిగింది. తప్పకుండా దీనికి executive orders ఇస్తాను, సభ్యులందరూ జిల్లాపరిషత్‌లకు హాజరయ్యేలాగా ఆర్డర్లు ఇస్తానని చెప్పడం జరిగింది. ఎందుకనో ఆయన ఇవ్వలేకపోయారు. మరొకసారి హౌస్‌లో ఇదే విషయం గురించి చెప్పినప్పుడు ఆ ఎస్యూరెన్స్‌కి సంబంధించి ఇంకా ఫుల్ ఫిల్ చేయలేదని ఆయన దృష్టికి తీసుకువచ్చినప్పుడు చేస్తానని చెప్పడం జరిగింది. తిరిగి ఇదే విషయానికి సంబంధించి ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాము. సార్, లోకల్ బాడీస్ రెప్రజెంటేటివ్స్ అందరూ కూడా Zilla parishads, Municipal Corporations, ITDA, DRDA, District Hospitals, District Food Committees, district level committees లో పార్టిసిపేట్ చేసేలాగా, అదేవిధంగా స్థానికంగా ఆ జిల్లాలలో ఉన్నటువంటి మున్సిపాలిటీలలో, మండలపరిషత్‌లలో కూడా ఇన్వైటీస్‌గా హాజరయ్యే అవకాశం ఇవ్వవలసిందిగా మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

గ్రాడ్యుయేట్స్ అండ్ టీచర్ కాన్‌స్టిట్యుయేషన్స్‌కి ప్రతివారికి రెండు నుంచి నాలుగు జిల్లాల వరకు వారికి jurisdiction ఉంటుంది. రెండు నుంచి నాలుగు జిల్లాల వరకు ఉండే జ్యూరిస్‌డిక్షన్‌లో వీరికి అన్ని District

Bodies లో పార్టిసిపేట్ చేయడానికి అవకాశం ఉండడం లేదు. కనీసం జిల్లా బాడీస్‌లో ఎం.ఎల్.సి.లకు ఎప్పుడు అవకాశం ఉంటే, అప్పుడు వారు పాల్గొనడానికి అవకాశం కల్పిస్తే, ఆ జిల్లాకు సంబంధించిన ఇష్యూస్ ఏమన్నా వచ్చినట్లయితే, ఆ జిల్లా తాలూకు బాడీస్‌లో రెప్రజెంట్ చేయడానికి అవకాశం ఉంటుంది. ఆ విధంగా గ్రాడ్యుయేట్స్, టీచర్స్ కాన్‌స్టిట్యుయేషన్స్‌లో ఉన్నటువంటి వారందరికీ కూడా తమ concerned jurisdiction area లో జిల్లాబాడీలు అన్నింటికీ అటెండ్ అయ్యేలాగా, మరియు వారు choose చేసుకున్న జిల్లాలలో స్థానికంగా ఉన్నటువంటి మున్సిపాలిటీలలోనూ, మండలపరిషత్‌లలో కూడా హాజరయ్యేలాగా అవకాశం కల్పించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. Assessment Committees, Food Committees, Hospital Advisory Committee, PHC Committee, Electricity Committee మొదలైనవి స్థానిక నియోజకవర్గానికి సంబంధించిన కమిటీలు. వాటికి స్థానికంగా ఉన్న ఎం.ఎల్.ఏ.లు ఛైర్మన్లుగా కొన్నింటికిఉండడం జరిగింది. అలాగే కొన్నిచోట్ల RDOs, ఉన్నారు. అలాగే ఎం.ఎల్.ఏ.లతో పాటు ఎం.ఎల్.సి.లను కూడా సభ్యులుగా చేసినట్లయితే, వారికి రెప్రజెంటేషన్స్ చేయడానికి అవకాశం ఉంటుంది.

శాసన సభ సమావేశాలలో అనేక చర్చలు జరుగుతున్నప్పుడు ఛైర్మన్‌గారు ప్రభుత్వానికి ఒక సలహా ఇవ్వడం జరిగింది. చర్చలు విస్తృతంగా జరగాలంటే, స్టాండింగ్ కమిటీస్‌ను constitute చేస్తే బాగుంటుందనే సూచనను ఛైర్మన్‌గారు చేయడం జరిగింది, అందుకు సభ్యులందరూ సపోర్టు చేయడం జరిగింది. పార్లమెంట్‌లో లోక్‌సభలోనూ, రాజ్యసభలోనూ, స్టాండింగ్ కమిటీలు ఉండడం వల్ల, ఎవరి ఆసక్తి ఉన్న సబ్జెక్టులలో వారు సభ్యులుగా ఉండి, సబ్జెక్టుని క్షుణ్ణంగా చర్చించి, ప్రభుత్వానికి తగు సూచనలివ్వడం, రెవ్యూ చేయడం, బడ్జెట్‌కి సంబంధించిన విషయాలని కూడా క్షుణ్ణంగా పరిశీలించి, రిపోర్టులను ఇవ్వడం జరుగుతుంది. పార్లమెంట్‌లో ఉన్నటువంటి సభ్యులు టీచర్లుగా, స్టూడెంట్లుగా వర్క్ చేసి, అక్కడున్నటువంటి మెంబర్లు చాలా exercise చేసి, వాటి మీద తగు సలహాలు, రిపోర్టులు ఇవ్వడం జరుగుతుంది. చాలావరకు ఈ రిపోర్టులు బేస్ చేసుకుని ప్రభుత్వం నడిచేటటువంటి పరిస్థితి పార్లమెంట్‌లోని రెండు సభలలో ఉంది. బడ్జెట్ మీద జరిగేటటువంటి చర్చలు నామమాత్రంగా జరిగినప్పటికీ కూడా ముఖ్యంగా standing Committees తాలూకు నివేదికలను ఆధారం చేసుకుని ప్రభుత్వం బడ్జెట్‌ని తయారు చేయడం, ఇతర విధాన నిర్ణయాలు తీసుకోవడం జరుగుతోంది. కావున ఇటువంటి విధానాన్ని శాసన సభ, శాసన మండలిలో ప్రవేశపెట్టవలసిందిగా కోరుతున్నాం. దీనిని రెండు సభలలోనూ వేయవలసిన అవసరం ఉందని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తీసుకువెడతానని క్రిందటి సభలో ఫైనాన్స్ మినిస్టర్‌గారు చెప్పారు. ఈ సభ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరేది స్టాండింగ్ కమిటీ ఇతర రాష్ట్రాలలో ఉందో, లేదో తెలియదు కానీ మొదటిసారిగా మన రాష్ట్రంలో శాసన మండలి, శాసన సభలలో ప్రవేశపెట్టినట్లయితే, we will be the first of its kind అని చెప్పి ముఖ్యమంత్రిగారికి తెలియపరుస్తున్నాము. గతంలో శ్రీ ఎన్.టి.రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు Consultative Committees ఉండేవి, సి.ఎం.గారే అప్పుడు ప్రతిపక్షనాయకులుగా ఉన్నారు. Consoltative committees క్రింద department wise Standing Committees ఉండేవి. అప్పుడు కూడా చాలా ఎఫెక్టివ్‌గా డిస్కషన్స్ జరిగేవి. దానికంటే ఇప్పుడు మోర్ పవర్‌ఫుల్‌గా ఈస్టాండింగ్ కమిటీస్ అనేవి ఉన్నట్లయితే, Statutory Bodies క్రింద ఉంటే, దానిని consider చేయవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాము. ప్రధానంగా డ్యూటీస్‌కి సంబంధించిన విషయాలనే మీ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఎమినిటీస్ మొదలైన విషయాలలో కూడా మేము ప్రస్తావించదలచుకోలేదు. ఇతర సభ్యులు కూడా తమ అభిప్రాయాలను ముఖ్యమంత్రిగారికి తెలియపరచడం జరుగుతుంది. ఈ సభ అర్థవంతమైన బాడీగా రూపుదిద్దుకోవాలంటే సభ్యులందరూ దీనిని ఎఫెక్టివ్‌గా తమ తమ బాధ్యతలను నిర్వహించాలనుకుంటే ఈ మార్పులు అన్నీ జరగాలి. ప్రోటోకాల్‌కి సంబంధించిన విషయాలు మాత్రమే కాకుండా,

మిగిలిన అన్ని అవకాశాలను, ప్రివిలేజెను ఇచ్చినట్లయితే, వారు తమ నియోజకవర్గాలలో ఎక్కడైనా తమ కర్తవ్య నిర్వహణ చేయడానికి అవకాశం ఉంటుంది. ఛైర్మన్‌గారికి మెమోరాండం క్రింద అందరం కూడా తయారు చేసి ఇస్తాము. ఈ మెమోరాండంని ఛైర్మన్‌గారు దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వానికి తగు సలహాలు ఇచ్చి, వీటిని ఇంప్లిమెంట్ చేసి, తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

మ.12.20

శ్రీ ఎస్. ఇంద్రసేన్ రెడ్డి : సార్, వీరభద్రరావుగారు ఒక ముఖ్యమైన విషయం చెప్పడం మరచిపోయారు. ఇది మన సభ్యులందరికీ సంబంధించిన విషయం. గౌరవనీయ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారు మనకు చాలా సహాయం చేశారు. మనందరికీ హౌజ్ సైట్స్ ఇచ్చారు. దాన్ని వారు మెన్షన్ చేసి ఉంటే చాలా బాగుండేది.

శ్రీ దాడి వీరభద్రరావు : అది అధికార పక్షం వారి చెప్పితే బాగుంటుంది.

శ్రీ ఎస్. ఇంద్రసేన్ రెడ్డి : మీరు చెప్పితేనే బాగుంటుంది.

శ్రీ తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణా రెడ్డి : అధ్యక్షా, ఎమ్.ఎల్.సి.ల విధులు, బాధ్యతలు, ప్రోటోకాల్‌కు సంబంధించి ప్రివిలేజెస్, ఫెసిలిటీస్ గురించి జరుగుతున్న చర్చ సందర్భంగా మన గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రిగారు కూడా ఇక్కడ ఉండటం చాలా మంచి అవకాశం. ఎందుకంటే మేము చెప్పిన విషయాలన్నీ కూడా వారు దృష్టిలో ఉంచుకుని ఎమ్.ఎల్.సి.లు తమ బాధ్యతలు, విధులు నిర్వహించుకోవడానికి తగినటువంటి పద్ధతులు, అవకాశాలు కల్పిస్తారని ఆశిస్తూ, మీ ద్వారా కొన్ని విషయాలను విన్నవిస్తాను.

19-06-2007 వ తేదీన ప్రోటోకాల్ విషయాల గురించి, ప్రివిలేజెస్ గురించి ప్రభుత్వం మూడు జి.ఓ.లను జారీ చేసింది. కాని ఆ విషయాలు కిందిస్థాయి వరకు sensitisedగా వెళ్లినట్లుగా కనపడటం లేదు. 1-7-2009వ తేదీన లెజిస్లేటివ్ కౌన్సిల్ డిప్యూటీ ఛైర్మన్ నాయకత్వంలోని ప్రివిలేజెస్ కమిటీ కూడా ఈ అభిప్రాయాన్ని వ్యక్తపరిచింది. దానికి సోదాహరణంగా మీ దృష్టికి ఒక సంఘటనను తీసుకుని వస్తాను. గుంటూరు జిల్లాలో మిలీనియం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఇచ్చిన ఆహ్వాన పత్రాన్ని సభకు మీ ద్వారా సమర్పిస్తాను. అలాగే బి. వెంకటరెడ్డి, ప్రాజక్టు డైరక్టరు, డిఆర్‌డిఏ, గుంటూరు వారు 30వ తారీఖున మీటింగు ఉందని చెప్పి మెంబర్స్‌ను ఇన్‌వైట్ చేశారు. అందులో ఎమ్.ఎల్.ఏ.లు, మినిస్టర్స్ వరకు ప్రోటోకాల్‌ను కరెక్టుగానే పాటించారు కాని, కౌన్సిల్ డిప్యూటీ ఛైర్మన్ పేరును ఎమ్.ఎల్.ఏ.ల పేర్ల కింద వ్రాశారు. అలాగే ఎమ్.ఎల్.సి.ల పేర్లను కూడా ఎమ్.ఎల్.ఏ.ల పేర్ల కింద వ్రాస్తూ సర్క్యులర్ జారీ చేశారు. దాన్ని మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. ....

శ్రీ బి. మోహన్ రెడ్డి : బసవ పున్నయ్య పేరు ఉందా?

శ్రీ తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణా రెడ్డి : ఆయన పేరు కూడా లేదు. ఈ ఉదాహరణను ఎందుకు మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను అంటే ప్రివిలేజెస్ కమిటీ ఛైర్మన్ చెప్పినా కూడా .............

MR. CHAIRMAN: Deputy Chairman is Deputy Chairman, whether his name is below or above.

శ్రీ తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణారెడ్డి : అయినా ప్రోటోకాల్ పాటించాలి కదా !

MR. CHAIRMAN: I got your point. ఒకటి కృష్ణారెడ్డిగారూ, పాజిటివ్‌గా ఏమేమి కావాలి, ఏమేమి చేయాలో చెప్పండి. ఇట్లా ఇన్సిడెంట్స్ అన్నీ కోట్ చేస్తూ పోతే, రెండు రోజుల చర్చ జరుగుతుంది. Lapses are there. Since lapses are there, discussion is fixed for today.

శ్రీ బి. మోహన్ రెడ్డి : సార్, ముఖ్యమంత్రిగారు ఉన్నప్పుడే డిస్కషన్ జరగాలనే ఉద్దేశ్యంతో మేము దీన్ని పోస్ట్‌పోన్ చేసుకుంటూ వచ్చాము. ఇప్పుడు అన్న ఉన్నాడు కాబట్టే మాట్లాడుతున్నాము. మాకు అవకాశం ఇవ్వండి...

(సభలో నవ్వులు )

ఇచ్చే వాళ్లనే అడుగుతారు. ఇవ్వని వాళ్లను అడగం కదా ! కాబట్టి ముఖ్యమంత్రిని ఇవ్వమని అడుగుతున్నాము.

మిస్టర్ ఛైర్మన్ : కాబట్టి అందరూ కలిసి మీ మీద పెట్టారు. నువ్వు ఏమి చేయకపోతే, వారంతా నా దగ్గరకు వచ్చారు.

శ్రీ తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణా రెడ్డి : అధ్యక్షా, సర్క్యులర్ ప్రకారం కలెక్టర్లు కానివ్వండి, డిస్ట్రిక్ట్ అఫీషియల్స్ కానివ్వండి మాకు ఇన్‌ఫర్మేషన్ ఇవ్వాలి. అది కూడా జరగడం లేదు. అందుకే మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను.

దాని తర్వాత, ఎమ్.ఎల్.సి.లు అనేక రకాలుగా ఎలక్ట్ అయి ఇక్కడకు వస్తారు. గ్రాడ్యుయేట్లు, టీచర్లు, లోకల్ బాడీస్, గవర్నర్ నామినేట్ చేయడం ద్వారా వస్తారు. ఉదాహరణకు లోకల్ బాడీల ద్వారా ఎన్నికైన ఎమ్.ఎల్.సి.లు మున్సిపల్ కార్పొరేషన్లో కానివ్వండి, మున్సిపల్ కౌన్సిల్‌లో కానివ్వండి, మిగిలిన మండల పరిషత్, జెడ్‌పిటిసిలో కానివ్వండి. ఓటర్లుగా ఉన్నారు. ఇప్పుడేమి చేశారంటే, ప్రోటోకాల్ ప్రకారం మీరు ఏ నియోజకవర్గంలో అయితే ఓటరుగా రిజిస్టర్ చేసుకున్నారో, అక్కడే మీకు ప్రోటోకాల్ వర్తిస్తుందని చెపుతున్నారు. అది ప్రస్తుతం నడుస్తోంది. కాని నేను చెప్పేదేమిటంటే, రూరల్ ఏరియాలో ఉన్న వారిని జెడ్.పి.లకు పిలుస్తున్నారు. అర్బన్‌లో ఉన్న వాళ్లను మున్సిపల్ కార్పొరేషన్లకు పిలుస్తున్నారు. కాని మాకు అన్ని చోట్ల ఓటర్లు ఉన్నారు. మండలాల్లో, మున్సిపాలిటీల్లో, కార్పొరేషన్లో, నగర పంచాయితీల్లో ఉన్నారు. కాబట్టి వీటన్నింటిలోనూ స్పెషల్ ఇన్వైటీలుగా ఏర్పాటు చేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

అలాగే గ్రాడ్యుయేట్ల నియోజకవర్గాలకు వచ్చినట్లయితే, రెండు, మూడు జిల్లాలకు కలిపి గ్రాడ్యుయేట్ ఎమ్.ఎల్.సి.లు ఎంపిక అవుతున్నారు. వారికి కూడా లక్షల ఓటర్లు ఉన్నారు. వారు ఎంచుకునే నియోజకవర్గమే కాకుండా, మిగతా జిల్లాల్లో కూడా వారిని స్పెషల్ ఇన్వైటీలుగా ఇన్వైట్ చేసినట్లయితే, వారికి ఉన్న అవకాశాన్ని బట్టి వారు ఆ సమావేశాల్లో పాల్గొంటారని మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి తెలియచేస్తున్నాను.

అట్లాగే, గవర్నర్ చేత నామినేట్ కాబడే ఎమ్ఎల్‌సిలు ఉన్నారు. వారు ఏమిటంటే, they are applicable for all over the State. కాని వాళ్లు ఎంచుకున్న జిల్లాలో అన్ని సందర్భాల్లో వారిని ఇన్వైట్

చేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. అలాగే స్థానిక సంస్థల ద్వారా ఎన్నికయ్యే ఎమ్.ఎల్.సి.లకు సంబంధించి, వారు ఎంచుకున్న నియోజకవర్గంలో ఉండే అసైన్‌మెంట్ కమిటీకి ఛైర్మన్‌గా చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. మిగతా జిల్లాల అసైన్‌మెంట్ కమిటీల్లో వారిని స్పెషల్ ఇన్‌వైటీలుగా చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

అలాగే శాసనసభ, శాసనమండలికి సంబంధించి జాయింట్ లెజిస్లేటివ్ కమిటీలున్నాయి. ఇప్పుడే వీరభద్రరావుగారు చెప్పారు. ఈ కమిటీల్లో ఫైనాన్షియల్ కమిటీలు అని, వెల్ఫేర్ కమిటీలని ఉన్నాయి. కాబట్టి జాయింట్ కమీటీల్లో కొన్నింటికి అయినా ఎమ్.ఎల్.సి.లను ఛైర్మన్లుగా నియమిస్తే బాగుంటుందని మీ ద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుని వస్తున్నాను.

అట్లాగే అటానమస్ బాడీస్ ఉన్నాయి. ముఖ్యంగా యూనివర్సిటీలు, టి.టి.డి. పాలక మండలి వంటివి ఉన్నాయి. వీటిల్లో కూడా కొంత మంది ఎమ్.ఎల్.సి.లను నామినేట్ చేసినట్లయితే సముచితంగా ఉంటుందని ఈ సందర్భంగా గౌ.ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుని వస్తున్నాను.

ఫెసిలిటీస్ గురించి నేను ఎక్కువుగా మాట్లాడను. ఎందుకంటే ఫెసిలిటీస్ అనేవి క్రమంగా వస్తాయి. కాబట్టి మేము వాటి గురించి పెద్దగా పట్టించుకోవడం లేదు. కాని మొన్నటి ఎన్నికల ముందు సి.ఎం.గారు ఒక అస్యూరెన్స్ ఇచ్చారు. విధానపరిషత్ గురించి కొత్త బిల్డింగ్ నిర్మాణం కొరకు ప్లాను రూపొందిస్తున్నామని, ఎన్నికలు పూర్తి కాగానే ఆ ప్రక్రియను అమల్లో పెడతామని అన్నారు. ఆ ప్రక్రియను చేపట్టే విషయంలో సెక్రటరీలతో, ఎమ్.ఎల్.సి.లతో, మినిస్టర్స్‌తో ఒక కమిటీ వేయవలసిందిగా కోరుతున్నాను. అలాగే డెవలప్‌మెంట్ వర్క్స్‌ల్లో నియోజకవర్గాల లెవల్‌లో ఎమ్.ఎల్.ఏ.లను వేస్తున్నారు. వారితోపాటుగా ఎమ్.ఎల్.సి.లను కూడా వేసినట్లయితే 50 శాతం కాకపోయినా, కనీసం 30, 40 శాతం అయినా వారు చెప్పిన పనులు టేకప్ చేసే దానికి అవకాశం ఉంటుంది. ఆ విధంగా చేయవలసిందిగా కోరుతున్నాను.

అలాగే విధానపరిషత్ సమావేశాల లైవ్ టెలికాస్ట్ గురించి ......

మిస్టర్ ఛైర్మన్ : దాని గురించి ఇంతకు ముందే చెప్పారు. రిపీటిషన్ వద్దు.

శ్రీ తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణా రెడ్డి : అలా అయితే ఒ.కే.సార్.

మ.12.30

శ్రీ దాడి వీరభద్ర రావు : సర్, అన్ని పార్టీలకు సంబంధించిన ఫ్లోర్ లీడర్లు, గ్రూప్స్‌కు సంబంధించిన ఫ్లోర్ లీడర్లు సంతకాలు చేసి ఇచ్చిన మెమోరాండంను మీ ద్వారా ప్రభుత్వానికి పంపిస్తున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, గత కొంత కాలంగా అత్యవసరంగా చర్చించాల్సిన అంశంగా మనం భావించినా కూడా మనకు సరియైన ముహూర్తం కుదరలేదు. ఈ రోజు మనకు అటువంటి ముహూర్తం వచ్చింది. మోహన్‌రెడ్డి కొంచం బండగా చెప్పారు. కాని అల్టిమేట్‌గా చేయాల్సింది ప్రభుత్వమే.

ఈ హౌజ్ కోసం మీరు కూడా చాలా కష్టపడ్డారు. బైకెమెరల్ సిస్టమ్‌లో అప్పర్ హౌజ్ ఈజ్ మస్ట్ అని పుస్తకం మీరు చాలా కష్టపడి వ్రాసారు. నేను ఈ సబ్జక్ట్ మీద గతంలో ఇనీషియేట్ చేసిన రోజున సిఎం గారు టైమ్ వున్న రోజున పెట్టుకుందామని అన్నారు. నేను ఆ రోజున ఇనీషియేట్ చేసి ఒక సెంటెన్స్ చెప్పి ఆగిపోయాను. ఆయన హయాంలో ఈ కోర్కె నెరవేరబడింది. నాకు తెలిసి, రద్దయిన లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో మీరూ, నేనూ, బసవపున్నయ్య గారు, జగదీష్ గారు, పుగాకు యాదగిరి గారు, రోశయ్య గారు, రామిరెడ్డి గారు, 1985, మే 31 నాడు వున్న మెంబర్స్‌మి.

ఆనాడు ప్రభుత్వం సెకండ్ ఛాంబర్ అవసరం లేదని రద్దు చేసింది. మేము కూడా అవసరం వుందా లేదా అని ఆనాడు చర్చించి, అవసరం లేదని భావించాము. ఆ తరువాత మా పార్టీ పరంగా అభిప్రాయాన్ని మార్చుకున్నాము. 1989లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లే ముందు వారి ఎలక్షన్ మానిఫెస్టోలో ఈ అంశాన్ని పెట్టారు, చెన్నారెడ్డి గారు అధికారంలోకి వచ్చారు. కాని కారణాలు ఏమైనా పర్స్యూ చేయలేదు. కాని at that time, it was not pursued. Here is the Chief Minister. ఎన్నికలకు ముందూ చెప్పారు, తరువాతా చెప్పారు. దీనికి కమిట్ అయ్యారు. వారి ఫుల్ ఎఫర్ట్ వుంది.

ఉన్నది ఉన్నట్లుగా చెప్పుకోడానికి అభ్యంతరం ఏమీ లేదు. సెకండ్ హౌజ్ ఎగ్జిస్టెన్స్‌లోకి వచ్చిందంటే, It is because of Sri Y.S. Rajasekhara Reddy. ఆ క్రెడిట్ ఆయనకే దక్కుతుంది. అందులో మీరందరూ భాగస్వాములు. అందులో డౌటే లేదు. మన ఎగ్జిస్టెన్సే ఈ డెమాక్రటిక్ సిస్టమ్‌లో ఎన్నికలకు ముందు ప్రామిస్ చేసి, ప్రజల ఆమోదం పొంది, ఆ అంశం మీద ఎగ్జిస్టెన్స్ మనకు వచ్చింది.

మేము కోరేది, సీనియర్ మెంబర్స్ అనుకోండి, కొలీగ్స్ అనుకోండి, లేకపోతే ఇక్కడా అక్కడా వున్న అనుభవం కానివ్వండి, ఈ అనుభవాల దృష్ట్యా, సిఎం గారికి 3, 4 అంశాలు మీ ద్వారా చెప్పదలచుకున్నాను. సమదృష్టితో ఈ రాష్ట్రంలో రెండు సభలు నడుస్తున్నాయి. సరియైన ప్రజా ప్రాతినిధ్యంతో వచ్చింది ఆ సభ. కాన్స్టిట్యూషన్ ద్వారా వచ్చింది సెకండ్ ఛాంబర్. అయితే ఈ సెకండ్ ఛాంబర్ కావాలని ఆ సభ తీర్మానం పాస్ చేసింది. The Assembly has passed the same legislation. వారు ఎన్నుకోబడ్డారు. మేము కూడా అట్లానే అసెంబ్లీ మెంబర్స్ ద్వారా ఎన్నుకోబడి వచ్చాము. అట్లాగే, టీచర్ల ద్వారా, గ్రాడ్యుయేట్ల ద్వారా, గవర్నరు గారి నామినేషను ద్వారా, లోకల్ బాడీస్ ద్వారా ఎన్నికైన సభ్యులున్నారు. 5 విభాగాల ద్వారా వచ్చాము. అందులో 3 ఖాళీలున్నాయి. బహుశ రెండు నెలల్లో గ్రేటర్ ఎన్నికలు కూడా పూర్తయితే 90 మంది సభ్యులూ వుంటారు. ఫుల్ హౌజ్ కాన్స్టిట్యూట్ అయినట్లుగా వుంటుంది. ఏది ఏమైనా మిమ్మల్ని, చీఫ్ మినిస్టర్ గారినీ ప్రభావితం చేయాలి.

సిఎం గారు ఏ పట్టుదలతోనైతే కాన్స్టిట్యూట్ చేసారో, అదే పట్టుదలతో ఈ హౌజ్‌ను సమదృష్టితో ఫంక్షనింగ్ చేయించాలి. కొంతమందైతే సెకండ్ ఛాంబర్ వల్ల డబ్బులు దండగ అనుకొంటున్నారు. అయితే లక్ష కోట్ల రూపాయలతోనో, లేక రూ.97 లక్షల కోట్లతోనో మనం బడ్జెట్‌ను పెట్టుకునేటపుడు రూ.10 కోట్లతో ఒక హౌజ్‌ను క్రియేట్ చేసినందువల్ల తప్పు లేదు. మనలాగే తొందరపడి తమిళనాడు రాష్ట్రం వారు రద్దు చేసుకున్నారు. మరి ఎందుకనొ తెలియదు కాని, శాసన మండలిని పునరుద్ధరించడం వారికి సాధ్యం కాలేదు. But, Tamil Nadu could not bring it back.

నాకు తెలిసి, సిఎం గారు ఢిల్లీ వెళ్లినపుడు, he made it a point. ఆనాడు భరద్వాజ్ గారు బిల్లు పెట్టడానికి, బిల్లు రాష్ట్రపతి ఆమోదం పొందడానికి చేసిన ప్రయత్నాల వెనుక ఒక లక్ష్యం వుండి వుండాలి. వట్టిగా సరదాగా చేసింది కాదు. ఆ లక్ష్యం సంపూర్తిగా నెరవేరాలంటే, ఈ హౌజ్‌ను సమ దృష్టితో చూస్తున్నామనే అభిప్రాయం మనకు రావాలి. అటువంటి అభిప్రాయం క్రియేట్ చేయడంలో మేము విఫలమయ్యామా, లేక ప్రభుత్వం ఏమైనా విఫలమైందా అనే ఆలోచనను చేయాలి. ఈ విషయంలో నా లాంటి వారు చెప్పేటపుడు మర్యాదగానే చెబుతాము. కించపరిచే విధంగా కాదు. అయినా కాని కొంచం కటువుగా వుంటుంది. అయినా కాని, Please bear with me for few minutes.

కొన్ని కోర్కెలను మా మిత్రులు కోరారు. కమిటీలలో రిప్రజెంటేషన్ గురించి, ఈక్వాలిటీ గురించి, ప్రోటోకాల్ గురించి చెప్పారు. ఇవన్నీ చిన్న చిన్న వ్యవహారాలు. It can be given. మోర్ రిప్రజెంటేషన్ వుంటే మరీ మంచిది. మనం సెకండ్ ఛాంబర్ కావాలని ఎందుకు అనుకున్నామంటే, it is a check. సెకండ్ ఛాంబర్ ఎందుకు కావాలనుకున్నామంటే, దానికి చాలా అనుభవాలున్నాయి. ఈ మధ్యనే మీ బుక్‌ను మళ్లీ చదివాను. పాపులిస్ట్ మెథడ్స్‌తో వచ్చే ప్రభుత్వాలకు అప్పర్ హౌజ్ ద్వారా ఇంకా మరింత పరిపుష్టి కలిగించడానికి, లోటుపాట్లు జరిగితే సరి చేయడానికి ప్రయత్నాలు చేయవచ్చు. ఇంకా మెరుగైన ప్రయత్నాలు చేయవచ్చు. Nothing wrong in it, it is a correct thing.

ఒకోసారి వారికి తోస్తుంది, మరొకసారి మాకు తోచవచ్చు. ఒకోసారి మాకు తోచింది వారికి కరెక్టనే అభిప్రాయం వస్తుంది. దీనికి పెట్టే ఖర్చు పెద్ద ఖర్చుగా నేను భావించడం లేదు. ఈరోజు మన ప్రైమ్ మినిస్టర్ మన్‌మోహన్ సింగ్ గారు వున్నారు. He is a Member of the Upper House. రద్దయిన శాసన మండలిలో భవనం వెంకట్రామ్ గారు మెంబర్. He became the Chief Minister of this State, may be of Congress. ఆ విషయాన్ని నేనేమీ డిస్ప్యూట్ చేయడం లేదు.

ఇక్కడ ఒక అనామలీ వుంది. ఈ హౌజ్ నుంచి ఎన్నికైన ఎంఎల్‌సిలలో మేము ఎట్లాగూ అపోజిషన్‌లో వున్నాము. ప్రిరోగేటివ్ మీది. It is the prerogative of the Chief Minister to select his own cabinet colleagues. నేను మీ ద్వారా చీఫ్ మినిస్టర్ గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. గత 2 సంవత్సరాల 4 నెలల కాలంగా, మొన్నటి రోశయ్య గారు ఇక్కడ లీడర్ అయ్యే దాకా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని పరిపాలిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి గారి క్యాబినెట్‌లో ఎవరూ రిప్రజెంట్ కాకుండా వున్నారు. అయినా కూడా ఆయనకు చెప్పాము, ఆయన నవ్వారు. We know pretty well.

వారికి వున్న ఇతర ఆబ్లిగేషన్లను దృష్టిలో పెట్టుకుని ఈ అనామలీని కరెక్ట్ చేస్తారనే ఉద్దేశ్యంతో వున్నాను. రోశయ్య గారు ఈ హౌజ్‌కు లీడర్‌గా వచ్చారు కాబట్టి, It is a right, which is being represented, కాని చీఫ్ మినిస్టర్ గారిని ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తున్నాము. ఎంత మందిని పెట్టుకుంటారనేది it is your prerogative. ఎవరిని పెట్టుకుంటారనేది. It is your prerogative, we do not want to enter into it. With due respect to this House and to the Hon'ble Chief Minister Sri Y.S. Rajasekhara Reddy garu, I appeal to him to involve more Members in the Cabinet from this House.

మ.12.40

మీద్వారా మొదటి అప్పీల్‌గా వారికి చెబుతున్నాను. ఇప్పుడు వీలైతే సరిచేయదలిస్తే ఇక్కడనుంచి గెలిచినవారు ఈ సభకు ప్రాతినిథ్యం వహించినవారు కేబినెట్ కొలీగ్స్‌గా వచ్చిన తరువాత ఉండే ఈక్వాలిటీ వేరు. ఇక్కడ నుంచి మీరు తీసుకోవడంలేదంటే అంటే ఉండే ఈక్వాలిటీ వేరు. మొన్న ఎన్నికలకు ముందు ఈ సభలో సభ్యులుగా ఉన్నవారు సాధారణ ఎన్నికలలో ఎన్నికై ఆ సభకు వెళ్లిన వారున్నారు. ఆ సభనుంచి రోశయ్యగారు ఈ సభకు వచ్చారు. వారు సంతోషంగా ఉన్నారు. అందుకు నేను పూర్తి సంతోషంగా ఉన్నాను. మీరందరూ కూడా సంతోషంగా ఉన్నారని అనుకుంటున్నారు. ఇది ఎగువ సభ. అనడానికి బాగానే ఉంది. నాకూ సంతోషంగానే ఉంది. అందరూ అలాగే సంతోషంగా ఉండాలనేదే నా కోరిక. ఉండడానికి ఏమైనా ప్రయత్నాలలో లోపముంటే సరిచేయాల్సిన అవసరముంది. మన విధులు నిర్వర్తించడానికి, నిష్పక్షపాతంగా ప్రవర్తించడానికి ప్రయత్నం చేయాలి. అందుకు కష్టపడాల్సిందే. ఈ సభ పర్పస్‌ఫుల్‌గా నడవాలి. ప్రజల సమస్యల గురించి చర్చించాలి. ప్రభుత్వ వ్యవహారాల్లో భాగస్వామ్యం కావాలి. లాభనష్టాల్లో, కష్ట సుఖాల్లో పాలుపంచుకోవాలి. అందులో రెండో అభిప్రాయానికి తావు లేదు. వాటిని నెరవేర్చడానికి, ఏ ప్రాతినిథ్యం అవసరమైతే, జిల్లాల్లో, జిల్లా పరిషత్తులో, మున్సిపాలిటీల్లో లేకపోతే మన జాయింట్ కమిటీలలో కూడా కాన్స్టిట్యూట్ చేస్తారు. Why can't a Member from the Council become Chairman of the Committee? Is there any hurdle for it? కానీ చేయడంలేదు. అందుకు నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. మూడు, నాలుగు కమిటీలలో అనామలీస్‌ను సరిచేయాలని కోరుతున్నాను. Chairman of that Committees, either nominated by the Speaker or you or elected by the Speaker and you viz. Estimates, P.A.C., Public Undertaking - మనకు ఎస్టిమేట్, పబ్లిక్ అకౌంట్స్, పబ్లిక్ అండర్‌టేకింగ్ కమిటీలు జాయింట్ కమిటీలుగా ఉన్నాయి. ఎక్కడ అవసరమైతే అక్కడ ఈ సభనుంచి కూడా ఛైర్మన్‌ను నియమించేట్లు చూడమని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు ఇవ్వాలని, చేయాలనుకుంటే చేయవచ్చు కూడా. శాసనసభలో మొన్నటిదాకా శాసనసభా నియోజకవర్గ నిధులుండేవి. శాసనపరిషత్తు సభ్యులకు కూడా అభివృద్ధి నిధులు కేటాయించమని కోరితే, శాసనసభ్యులకు కూడా తీసివేస్తామని అన్నారు. మాకు ఇవ్వడంకోసం వారికి తీసివేయాల్సిన అవసరరలేదు. We will not come in the way. మంచి ఉద్దేశంతో వారికి ఇవ్వకూడదనే అభిప్రాయం ఉంటే there is school of thought. కానీ ఈ సంవత్సరం కాకపోతే ఇంకొక సంవత్సరం ఉండాలనిపిస్తే చేయవచ్చు. పార్లమెంటులోని ఉభయసభల సభ్యులకు నియోజకవర్గ అభివృద్ధి నిధులున్నాయి. రాజ్యసభ సభ్యులకు, లోక్‌సభ సభ్యులకు ఉన్నాయి. అలానే ఉభయసభలున్న ఇతర రాష్ట్రాలలో అనగా ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్‌లలో కూడా శాసనపరిషత్తు సభ్యులకు కూడా నిధులు కేటాయించారు. ఉత్తరప్రదేశ్‌లో కోటీ పాతిక లక్షల రూపాయలు ఇస్తుండగా, బీహార్‌లో మూడు కోట్ల రూపాయలు శాసనపరిషత్తు సభ్యులకు ఇస్తున్నారు. నేను వారితో పోల్చుకోవడంలేదు. 1992వ సంవత్సరం నుంచి నియోజకవర్గానికి యాభై లక్షల రూపాయలను అభివృద్ధి పనులకు ఇచ్చేవారు. చెన్నారెడ్డిగారి తరువాత జనార్ధనరెడ్డిగారు వచ్చిన తరువాత కూడా ఇచ్చారు. అది ఆ తరువాత కూడా కొనసాగింది. మీరు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత కంటిన్యూ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు లేనప్పుడు, కరవు కాటకాలు ఉన్నప్పుడు మేం కోరడంలేదు కానీ, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి మెరుగుపడిన తరువాత సభ్యులు అభివృద్ధి పనులకోసం వారి వద్దకు వచ్చే ప్రజానీకం యొక్క చిన్న చిన్న అవసరాలకోసం కోరినపుడు కేటాయించడానికి వీలుంటుంది. నాకు అంత సరదాగా ఏమీ లేదు. రాసి తిట్టించుకోవడం అవుతుందేమో! మాలాంటివారు అసలు శాటిస్‌ఫై చేయలేరు. Members from various States అడుగుతున్నారు. మన రాష్ట్రంలో మీరు ఈ సభను పునరుద్ధరించారు. Equality along with Members of A.P. Legislative Council and Assembly Members. కావాలంటే అసెంబ్లీ సభ్యులకు ఏమి ఉంటే అవి ఇక్కడ కూడా ఇవ్వాల్సిందే. వేరే మార్గం లేదు.

(బెల్)

పెద్దల సభలో సభ్యులున్నారు, అలాగే దిగువ సభలో సభ్యులున్నారు. ఎవరి హక్కులు లాక్కున్నదీ లేదు. ఎవరి గౌరవం వారికి ఉంటుంది. అక్కడ చర్చించాల్సిన అంశాలు అక్కడ చర్చించాల్సిందే, ఇక్కడ చర్చించాల్సిన అంశాలు ఇక్కడ చర్చించాల్సిందే. ఇక్కడకు సెలక్టివ్ ప్రాసెస్‌లో వస్తున్నారు అంటే శాసనసభ్యులు ఎన్నుకున్న సభ్యులు కావచ్చు, రాజకీయ రంగం నుంచి వచ్చినవారు కావచ్చు. మంచివారిని ఈ సభకు పంపించడానికి ప్రయత్నం చేస్తున్నారు. లేకపోతే టీచర్ల నియోజకవర్గాలనుంచి, గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గంనుంచి గెలిచేవారు school of thought. మేధావులు, ఉన్నత విద్యావంతులు, వివిధ రంగాల్లో నిష్ణాతులు ఈ సభకు వస్తుంటారు. గవర్నర్‌గారు ఆయా రంగాల్లో నిష్ణాతులైనవారికి ఈ సభకు నామినేట్ కూడా చేస్తుంటారు. బోయి భీమన్న గారు ఈ సభలో ఉన్నప్పుడు మనమెంతో ఎంజాయ్ చేశాం. బి.పి. రాఘవాచారి, గుర్రం జాషువా లాంటివారు ఈ సభలో గతంలో సభ్యులుగా ఉన్నారు. మగ్దూం మొహియుద్దీన్ గారైతే స్వాతంత్ర్య సమరయోధులు. అలాంటి పెద్ద పెద్దవారు ఈ సభలో మంచి ఆనవాయితీలు పెట్టి మనకు మార్గదర్శకత్వం చేశారు. వారి అడుగుజాడల్లో మేం నడిచేవారం. మన వంతు కర్తవ్యం మనం నిర్వహిద్దాం. అక్కడ మీరు ఏమి కేటాయించినా సరే ఇక్కడ అది కూడా ఉండాలి. ఫలానా దానికి అది ఉందని, లేదని అందుకు అడగవలసిన పరిస్థితి తీసుకరావలసిన పనిలేదు. మీ చుట్టూ అందరూ తిరగవలసిన అవసరం లేదు. మంచి ఉద్దేశంతో ఎగువసభను క్రియేట్ చేశారని అనుకుంటున్నాను. ఆ ఉద్దేశాన్ని మనం మనచా, వాచా నెరవేర్చుతున్నామని అనుకుంటున్నాం. సమయం వృథా చేయాల్సిన అవసరం లేదు.

(శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డిచే అంతరాయం)

ఒక అంశం చెప్పి ముగిస్తాను. శాసనపరిషత్తులో 27 మంది సభ్యులు రిటైరై మన సభకు కొత్త సభ్యులు ఎన్నికైన తరువాత, పదమూడవ శాసనసభకు సభ్యులు ఎన్నికైన తరువాత కొత్తగా ఎన్నికైన వారందరికీ నివాస గృహాలు కేటాయించడంలో చాలా ఇబ్బంది పడుతున్నారు. కొత్తగా పార్లమెంటుకు ఎన్నికైన సభ్యులకు క్వార్టర్లు కేటాయించకపోతే మన రాష్ట్రం నుంచి ఎన్నికైన పార్లమెంటు సభ్యులకు ఆంధ్రప్రదేశ్ భవన్‌లో, లేకపోతే హోటళ్లలో వసతి కల్పిస్తున్నారు. ఆ ఖర్చును పార్లమెంటు భరిస్తుంది. ఇక్కడ కూడా ముఖ్యమంత్రిగారు తాత్కాలికంగా సౌలభ్యంకోసం ఈ మధ్య కొంత ఏర్పాటు చేశారు. ఆ విషయంలో ఇంకా ఉత్తర్వులు ప్రభుత్వంనుంచి వెలువడకపోయినా పది వేల రూపాయలు వసతి కొరకు, రెండు వేల రూపాయలు విద్యుత్, నీటి బిల్లులకోసం ఇస్తామని చెప్పారు. ఆ మొత్తానికి బయట కూడా వసతి దొరకుతుంది. ఇటువంటి పర్మనెంటు నేచర్ ఆఫ్ హౌసింగ్ ఉన్న తరువాత కూడా సడెన్‌గా వస్తాం . ఎపుడైనా అవసరం వచ్చినపుడు, జిల్లాలనుంచి హాస్పిటల్ పనిమీద లేక ఇంకేదైనా పనిమీద నగరానికి వచ్చినపుడు వారికోసం మేం మిమ్మల్ని ఒక రూం కేటాయించమని అడిగితే అపుడు కేటాయించడానికి అయినా హాస్టల్ ఉండాలి కదా! ఇపుడు హాస్టల్ మొత్తం నిండిపోయి, శాసనసభ్యులు, శాసనపరిషత్తు సభ్యులు బయట ఉంటున్నారు. గతంలో నేను కొత్త హాస్టల్ భవన శంకుస్థాపన గురించి ముఖ్యమంత్రిగారిని అడిగితే నాగేశ్వరరావుగారూ, మరలా మనమే వస్తాం, శాంక్షన్ చేస్తామని అన్నారు. With full throat he has said that. అదృష్టవశాత్తూ వారే వచ్చారు.

(అంతరాయం)

నేనేమీ అన్‌పార్లమెంటరీగా మాట్లాడలేదు. ప్రజలు ఆశీర్వదించారు. వారికి మరలా అధికారమిచ్చారు. ముఖ్యమంత్రిగారు ఇంతకు ముందు ఇదే సభలో అన్నారు. మరలా అధికారంలోకి మేం వస్తామన్నారు. కొత్త

భవనం నిర్మించడానికి నిధులు కావాలి. సభ్యులకు బయట వసతి కల్పించడానికి కూడా నిధులు ఖర్చు అవుతాయి. కావున వెంటనే హాస్టల్‌కు శంకుస్థాపన చేయాలని కోరుతున్నాను. ఈ వారంలో శాసనసభ్యులు, శాసనపరిషత్తు సభ్యులు ఉన్నప్పుడు మంచి రోజు చూసి శంకుస్థాపన చేయాలని మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఫలానా రోజున శంకుస్థాపన చేస్తామని ముఖ్యమంత్రిగారు చెబుతారని నేననుకుంటున్నాను. అలాగే కౌన్సిల్ బిల్డింగ్ కూడా వెంటనే కాకపోయినా శంకుస్థాపన చేయడానికి ఇబ్బంది ఏమీ లేదు. నాకు తెలిసినంతవరకు ప్రాథమికంగా పరిపాలనా అనుమతి ఇచ్చి ప్రారంభిస్తే వచ్చే సంవత్సరం నిధులు వచ్చినపుడు పనులు కొనసాగించడానికి వీలవుతుంది. కానీ ఆలస్యం చేయవద్దని కోరుతున్నాను.

మ.12.50

నేను ఒక సజెషన్ చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారిని ప్రశాంతంగా ఆలోచించమని కోరుతున్నాను. ఈ సభ congestion తో ఉంది. మీరు అక్కడ నుంచి నడిచి ఎక్స్‌పోజ్ అయి వస్తున్నారు. ఎక్స్‌పోజ్ అవకూడదని నేను అనడం లేదు. నాకు బాగానే ఉంది. ఎందుకంటే మీ రూములో ఎక్కువ కూర్చునేది నేనే. కానీ ఒకప్పుడు ఓల్డు హౌజ్ బాగానే ఉంది. నేనూ, రోశయ్య గారూ, కోన ప్రభాకరరావు గారు లాన్స్‌లో కూర్చుని కూడా మంచిగా మాట్లాడుకునే వాళ్లం. ఆ రోజులు వేరు. ఇప్పుడంతా చాలా మార్పు చెందిన యుగం. టెక్నలాజికల్ రెవల్యూషన్ వచ్చింది. అసెంబ్లీలో లైవ్ కెమెరాలు పెట్టి ఆంధ్రదేశంలో ఎవరు మంచి చేస్తున్నారు, ఎవరు చెడు చేస్తున్నారు, ఎవరు తిడుతున్నారు, ఎవరు అల్లరి చేస్తున్నారు, ఎవరు నిర్మాణాత్మకంగా మాట్లాడుతున్నారు, ఇవి కూడా తెలుసుకుంటున్నారు. నేనంటున్నాను the same facility should be extended. మొన్న సభలో మాట్లాడినప్పుడు problem of this area అని చెప్పారు. The technology has so much improved. సార్ ఇక్కడ ఒక ప్లగ్ ఆక్లేషన్ కెమెరా పెట్టి who ever is speaking లేకపోతే మీరు ఎవరికి చూపెట్టమంటే వారికి చూపెడదాం. దాని సిస్టమ్ అంతా బయట కంట్రోల్ చేస్తూ ఇక్కడ మనుషులు పెద్దగా లేకుండా ఉండే టెక్నిక్ వచ్చింది. అందుకనే నేను మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను, ఇబ్బందికరమైన పరిస్థితి ఏమీ లేదు. ఒకవేళ pandemonium వచ్చిందనుకోండి, let it be shown to the people, who is at fault. If I am at fault, people will definitely think. ఆ అవసరం లేదు. గవర్నమెంటు ఎక్స్‌ప్లైన్ చేసుకోవడానికి you are doing it in the other House and we are following it. ఇక్కడ కూడా అటువంటి అవకాశం ఉంటే చూడమని చెబుతున్నాను. ఇక్కడ అంత కంటే మంచి ప్రొసీడింగ్స్ మొదలు పెట్టి మీ నాయకత్వాన విలువైన చర్చలు జరుగుతున్నాయని నేను భావిస్తున్నాను. ఎంత అనుభవాలు ఉన్నప్పటికీ కూడా we are discharging our duties knowing fully well what we are doing. ఈ విధులు నిర్వర్తించడంలో పరిపూర్తిగా అవకాశాలు ఇవ్వమని కోరుతున్నాను. ఇక్కడ ఇబ్బంది ఉంది. మా అందరికీ కూడా బయటకు పోతే కూర్చోవడానికి అవకాశం లేదు. మీకు ఏమీ ఇబ్బంది లేకపోతే మళ్లీ ఒక్కసారి మీ అధికారులతో చర్చించి ఓల్డు హౌజ్‌లో...టెంపరరీగా ఇంకో రెండు సార్లు సమావేశమవుతాము. రెండు 12 రోజులో, రెండు 13 రోజులో.. మీరేదో సిస్టమ్ పెట్టారు కదా సంవత్సరానికి ఒకరోజు పెంచుతామని. మీరు అక్కడ పెంచితే ఇక్కడ కూడా పెంచినట్లు భావించి బహుశా ఇంకా 20 రోజులో, 25 రోజులో సభలో కూర్చుంటాము. జరుగుతున్న సమావేశాలు ఇంకో 5 రోజులుంది. ఇక్కడే సభను నడిపిస్తాం. వచ్చేసారి ఆ పాత సభలో కొంతకాలం కూర్చుందాం. మాకేమీ అభ్యంతరం లేదు. జాయింట్ సెషన్ వచ్చినప్పుడు మేము కూడా కూర్చుంటాము, వారు (శాసనసభ సభ్యులు) కూడా కూర్చుంటారు. అందుకని పర్మినెంట్ బిల్డింగ్ తయారయ్యే దాకా alternative arrangement to be made, if he agrees మనకేమీ భేషజాలు లేవు. We are fully convinced సభలోకి వెళితే దగ్గర దగ్గరకి ఉంటాయి. ఎంఎల్‌ఏలు, ఎంపీల ఇంటరాక్షన్ బాగుంటుంది. మంత్రులకి కూడా బాగుంటుంది. కొద్దిగా అవసరమైతే చిన్న, చిన్న మాడిఫికేషన్స్ చేసైనా

సరే మళ్లీ ఒకసారి దీర్ఘంగా ఆలోచించి దయచేసి అక్కడకు మారడానికి ప్రయత్నం చేస్తే, ముఖ్యమంత్రి గారు ఏ ఉద్దేశంతో అయితే సెకండ్ ఛాంబర్‌ని మనసా, వాచా కోరుకుని existence లోకి తీసుకొని వచ్చి మనం సమావేశం అవడానికి అవకాశం కల్పించారో దానికి పరిపూర్ణమైన న్యాయం చేసిన వాళ్లమవుతాం. మా విధులను మేము ఇంత కంటే బాగా నిర్వర్తించడానికి బాగుంటుంది. లేకపోతే నిర్వర్తించమని అనడం లేదు. ఎట్లా అయినా ఉన్న దాంట్లో నిర్వర్తించడానికే ప్రయత్నం చేస్తాం. ఇంత కంటే మెరుగైన పరిస్థితి వచ్చింది కాబట్టి ఎకలాజికల్ రెవల్యూషన్ వచ్చింది కాబట్టి వాటన్నింటిని అందుబాటులో మీరు పెట్టుకొని మాకు అందించి బాగా ఫుల్‌ఫ్లెడ్జ్‌గా జరిపించటానికి కావలసిన ఆలోచనలు చేయండి. చరిత్రలో ఫలానా వాళ్లు రద్దు చేసారని అంటారు, ఫలానా వాళ్ల టైములో క్రియేట్ చేశారని అంటారు, that history goes in his favour. కాబట్టి చరిత్రలో ఈ ఎనామలీ కూడా కరెక్ట్ చేసి సభ సరిగా సమావేశం అవడానికి కావలసిన ఆలోచనలు చేయండి. ఇంకొక మాట చెప్పి ముగిస్తాను.

మిస్టర్ ఛైర్మన్ : నెక్స్ట్ రామిరెడ్డి,

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : సార్, సార్,

మిస్టర్ ఛైర్మన్ : చాలా చెప్పారు. కడుపు నిండిపోయింది.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : నాకేమీ నిండలేదు సార్.

(సభలో నవ్వులు)

ఎక్స్ లెజిస్లేటర్స్, పదే, పదే వారిని పిలుస్తున్నారు. నేనైతే వెళ్లలేదు. ఎక్స్ లెజిస్లేటర్‌గా ఉన్నప్పుడూ వెళ్లలేదు. ప్రస్తుతం కూడా నేను ప్రతిసారి వెళ్లి కలిసే వ్యక్తిని కాను. ఎక్స్ లెజిస్లేటర్లు పదే, పదే సమావేశాలు జరిగి... వారినీ పిలిచారు. వారి దగ్గరకి అనేక సందర్భాల్లో వెళ్లారు. Please try to settle those problems once for all. ఈ పెన్షన్లకు సంబంధించి మేము అక్కడ మెంబర్లంగా ఉన్నప్పుడు కూడా చెప్పాము. మేము ఇక్కడకి వచ్చిన తరువాత కూడా చెబుతున్నాము. Whatever best is possible మన రాష్ట్రం ఇంత ఆర్థిక పరిపుష్టి సంపాదించిన తరువాత బాగా పనిచేయడానికి లెజిస్లేటర్ల వ్యవస్థ ఏర్పాటు చేయండి. ఇందులో ఏమీ తప్పు లేదు. బాగా పనిచేయాలి. Our Legislature should function well. అన్నీ ఎమినిటీస్ క్రియేట్ చేయండి. బాగా పని తీసుకోవడానికి ప్రయత్నం చేయండి. ఇందులో దుర్వినియోగం చేయవద్దు. డబ్బులు అవసరం లేకుండా సంపాదించే వాళ్లను, లేకపోతే పక్కదార్లు పట్టేవాళ్లను అదుపాజ్ఞలో పెట్టడానికి కూడా నేను చెప్పే సలహా బాగుంటుంది. రేట్లు పెరిగాయనుకోండి, డీజిల్ పెరిగిందనుకోండి, మన ఛార్జీలు కూడా పెరగాలి కదా ! మన జీతభత్యాలు పెరగాలనే పాయింటు నుంచి కాదు. Whatever is possible మంచిగా పనిచేయడానికి either Legislator of that House or this House ఈ మాజీ ఎంఎల్‌సీలకు కావలసిన సౌకర్యాలను ఒకసారి ప్రయత్నం చేసి పరిష్కారం చేయమని కోరుతున్నాను. ఈ సభను తిరిగి existence లోకి తీసుకొని వచ్చిన రాజశేఖర్‌రెడ్డి గారికి మరొకసారి మీ ద్వారా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

దీనికి పరిపూర్ణమైన పని విధానాన్ని ప్రవేశపెట్టడానికి, మేము చేయడానికి అవకాశం కల్పించమని మీ ద్వారా మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. బహుశా నేను 5 నిమిషాల సమయం ఎక్కువ తీసుకున్నాను. వారు క్రియేట్ చేస్తే మీరు మొన్న కూడా అన్నారు, మీరు ఇదే ప్రోటెం ఛైర్మన్‌గా ఉన్నారని. It is also a credit for me extended, by this Government. అందుకని వారికి (ముఖ్యమంత్రి గారికి) ధన్యవాదాలు, మీకు కూడా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : రామిరెడ్డి గారూ, 5 నిమిషాల్లో ముగించండి.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, ఈరోజు విధులు, బాధ్యతలకి సంబంధించిన అంశాన్ని మనం చర్చిస్తున్నాం. అందరూ చెప్పినట్లుగానే ఈ సభ ఏర్పడటానికి కృషి చేసిన ముఖ్యమంత్రి గారికి, మీకు ప్రత్యేకంగా అభినందనలు తెలియచేస్తున్నాను. రెండున్నర సంవత్సరాల అనుభవంతో ఈరోజు ఈ విషయం చర్చిస్తున్నాం. మేము సౌకర్యాలు ఏదో సరదా కోసం అడగటం కాదు. మా విధులను సక్రమంగా నిర్వర్తించటం కోసం కావలసిన వసతులు కల్పించాలనేది సభ్యులందరి అభిప్రాయం. దాని కొరకే మేము ఈ కమిటీలో ఉంటే, ఈ కమిటీలకు పోయినందువల్ల మాకు టిఏ, డిఏలు వస్తాయని కాదు. చాలా కమిటీలకు అసలు రాను కూడా రావు. కానీ మేము ప్రతి కమిటీకి న్యాయం చేయాలని ప్రయత్నం చేస్తున్నాం. ఈ రెండు సంవత్సరాల్లో మేము జిల్లా పరిషత్ మీటింగులకు వెళ్లాం. డిఆర్‌సీలకు వెళ్లినా లేకపోతే మండల పరిషత్ మీటింగులకు వెళ్లినా ఎంతో యాక్టివ్‌గా పార్టిసిపేట్ చేస్తున్న అనుభవం ఉంది. అంతేకాకుండా ఈరోజు ఈ సబ్జెక్ట్ మీద అందరికీ ఏకాభిప్రాయం ఉంది. ఒక్కరికి కూడా భిన్నాభిప్రాయం లేదు. అందుకని మా మిత్రులు కోరిన విషయాలను బాగా పరిశీలన చేయమని లైవ్ టెలికాస్ట్ అందరు ఏకగ్రీవంగా, మొదటి ప్రయారిటీగా చెప్పాలనుకున్న అంశం. మిగతా విషయాలన్నీ ప్రస్తావనకు వచ్చాయి కాబట్టి నేను వాటి జోలికి పోను.

Working Days పెంచాలి. అసెంబ్లీలో పొద్దునే ఉంటుంది కాబట్టి ఎక్కువ రోజులు చర్చిస్తున్నారు. పొద్దున లేకపోయినా మేము కూడా సమస్యల మీద చర్చించి మా అభిప్రాయాలు ప్రభుత్వానికి తెలియాలంటే working days పెంచి వివిధ అంశాల మీద చర్చను పెడితే ఉపయోగకరంగా ఉంటుంది. అట్లాగే సబ్జెక్ట్ కమిటీలను పెట్టాలనే కొత్త ప్రక్రియను కౌన్సిల్‌తోనే ప్రారంభిద్దాం. ఒకవేళ ముఖ్యమంత్రి గారు అంగీకరిస్తే అసెంబ్లీలో కూడా ఎక్స్‌టెండ్ చేయవచ్చు. అక్కడ ఎక్స్‌టెన్షన్ లేదు కాబట్టి మనం మానుకోవలసిన అవసరం లేదు. ఎందుకంటే మాకు తక్కువ సమయం వస్తున్నది కాబట్టి ఆ సబ్జెక్ట్ కమిటీలను తప్పకుండా ఏర్పాటు చేయాలని నేను కోరుతున్నాను. అన్నిటికంటే మేము కీలకంగా భావించేది GAD వాళ్లు ప్రొటొకాల్‌కు సంబంధించిన జీఓలను రెండు సంవత్సరాల్లో పదిసార్లు విడుదల చేశారు. క్రింది స్థాయి వరకూ పోతూనే ఉన్నాయి. కానీ ఎవ్వరూ పాటించడం లేదు. ముఖ్యంగా మేము ప్రాతినిధ్యం చేసిన వాటికి ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి మాత్రమే ఎకనాలెడ్జ్‌మెంట్ వస్తుంది. కనీసం ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ నుంచి గానీ, తక్కిన డిపార్టుమెంట్ల నుంచి గానీ ఎకనాలెడ్జ్‌మెంట్ రావడం లేదు. ఆ తరువాత యాక్షన్ టేకెన్ రిపోర్టు రావడం లేదు. ప్రాబ్లమ్ సాల్వ్ అయినా మా రిఫరెన్సు కూడా దాంట్లో పెట్టడం లేదు.

మ. 1.00

ఫోన్లమీద అధికారులతో మాట్లాడినప్పుడు కొంత మంది అధికారులు బాగా స్పందిస్తున్నారు. కొందరు అధికారులకు సెల్ ఫోన్లు ప్రభుత్వం ఎందుకు ఇచ్చింది? కనీసం పబ్లిక్ సర్వీస్ కోసం అయినా వినియోగపడాలి. ఎవరు ఫోన్ చేసినా ఎత్తరు. ల్యాండ్ లైన్‌కి ఫోన్ చేస్తే మీటింగ్‌లొ ఉంటారు. మళ్లీ వారు చేయరు. ఇదంతా

ఇలా ఉంటే మాకు ఇబ్బందిగా ఉంటుంది. ప్రొటోకాల్ ఉన్నది. ఉత్తర్వులన్నింటిని యధాతదంగా అమలుచే యాలి. మాకు సమావేశాలలో ప్రాతినిధ్యం ఉన్నప్పటికీ, మేము టిఏ, డిఏ.,కోసమని కాదు. ముఖ్యంగా మా నియో జకవర్గంలో మున్సిపాలిటి, జిల్లాపరిషత్, ఐటిడిఏ ఏదైనా అన్ని కమిటీలలో మాకు సమానమైన గౌరవం ఉండాలి. ఎంఎల్ఏ., అయితే ఆ నియోజకవర్గంలో ఉన్నారు. ఎంఎల్‌సి.,లు ఒకరు, ఇద్దరు నియాజకవర్గం నుండి ఉంటే, ఏ పనీ నియోజకవర్గంలో చేయడానికి అవకాశం లేకుండా ఉంటే, ఇక మాకు ఆ నియోజకవర్గం ఎందుకు? అది కూడా జనరలైజ్ చేయమనండి. మా ఊరికి, గ్రామానికి ఈ పని కావాలని అన్నప్పుడు పోయినసారి మా ప్రకాశం జిల్లాలో ఎంఎల్ఏలకు పని చేస్తాము, ఎంఎల్‌సిలు చెప్పింది మేము అంగీకరించమని ముక్కుసూటిగా చెప్పారు. ఈ పరిస్థితి అందరికి ఉందో, లేదో తెలియదు. ఖచ్చితంగా మా వారు రాజిపడి 60 శాతం లేక 30 శాతం చేయించుకు న్నారు. ఈ బేరాలేమిటి? ఎంఎల్ఏలు ఏ విధంగా ప్రాతినిధ్యం పనులు చేస్తున్నారు. ఎంఎల్‌సిలుగా మేము కూడా ఎన్నుకోబడ్డాము. ప్రజలకు ఉపయోగపడతాము. ఈ బేధాలేమిటి? రూ.40,000 జీతం ఎందుకు? కౌన్సిల్ సభ్యుల ఎన్నిక ఉపయోగపడేటట్లు తీర్చిదిద్దాలని మాకు స్టేటస్ పెంచాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. మోహన్‌రెడ్డిః ముఖ్యంగా, ఎంఎల్‌సిల విధులు, బాధ్యతల గురించి చర్చిస్తున్నాము. మేము చక్కగా మా బాధ్యతలు నిర్వర్తిసున్నాము. ఏమి చేసినా నియోజకవర్గంలో తిరుగుతున్నాము. సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాము. ప్రజల సమస్యలు పరిష్కారం చేయడానికి మా వంతు కృషి చేస్తున్నాము. ముఖ్యంగా రాజశేఖ రరెడ్డిగారి వల్ల ఈ కౌన్సిల్ వచ్చింది. ఎవరికీ అనుమానం లేదు. బేదాభిప్రాయం లేదు. ప్రత్యేకంగా వారికి కృతజ్ఞ తలు తెలియచేస్తున్నాను. నేను తమరిని కూడ కలిసాను. అప్పుడు తమరు ఎంఎల్‌సి కాలేదు. అయినా తమరికి ముందుగానే మీరు ఛైర్మన్ అవుతారని చెప్పాను. ఎంఎల్‌సి అవుతారని చెప్పాను. చెప్పానా, లేదా? తమరు చెప్పాలి. నా సిక్స్‌త్ సెన్స్ పని చేసింది.

( సభలో నవ్వులు )

ముఖ్యంగా ఎంఎల్ఏలకు, ఎంఎల్‌సిలకు చాలా తేడా ఉంది. ఎందుకు తేడా ఉండాలి? అంతకుముందు కౌన్సిల్ వచ్చినప్పుడు టీచర్ కాన్స్‌ట్యుయెన్సీ ప్రతినిధుల డామినేషన్, అల్లరి ఎక్కువ అయిందని బ్లేమ్ చేశారు. అది నిజమో కాదో తెలియదు. మేము మాత్రమూ రాజశేఖరరెడ్డిగారి వెంటనే ఉన్నాము, ఉంటాము. ఇప్పుడు కౌన్సిల్ వచ్చిన తరువాత పూర్వం ఎంఎల్‌సిలకు ఏ విలువ ఉందో అది ఇప్పుడు లేదు. ఆ విలువ ఉండాలంటే ముఖ్య మంత్రి కలెక్టర్‌గారి సమావేశంలో ఖచ్చితంగా చెప్పాలి. ఎంఎల్ఏలు, ఎంఎల్‌సిలు అందరిని సమానంగా చూడాలి. ఎక్కువ తక్కువ చూస్తే జాగ్రత్తలని కాగితం ఇస్తే లైన్ అంతా సెట్ అవుతుంది.

మిస్టర్ ఛైర్మన్ః లైబ్రరీకి ఎక్కువ సమయం కేటాయిస్తే బాగుంటుంది. లైబ్రరీకి ఎవరూ పోవడం లేదు.

శ్రీ బి. మోహన్‌రెడ్డిః మైక్ చూస్తే తెలుస్తుంది. మేమంతా వంగి మాట్లాడాలి. ఇది ఇబ్బంది. కౌన్సిల్‌లో మైక్ సరిగ్గా లేదు. తమరు ఇక్కడకు వచ్చి మాట్లాడితే తెలుస్తుంది. తమరు కూర్చున్న చోట మైక్ ఉంది. ముఖ్య మంత్రి, రోశయ్యగార్లకు రెండు, రెండు పెట్టారు. వారు బ్రహ్మాండంగా మాట్లాడడానికి అవకాశం ఉంది. మాకు మైక్ ఆన్ కావాలి, నిలబడాలి. మైక్ సరిగ్గా పెట్టాలని కోరుతున్నాను. రెండవ విషయం, జిల్లా పరిషత్ మీటింగ్స్‌లో టిఏ, డిఏ అడుగుతున్నామా? మా జిల్లాలో పిలవలేదు. పిలిస్తే గ్యారెంటీగా వెళతాము. కాంగ్రెస్ ప్రభుత్వ పథకా లను ప్రచారం చేస్తాము. గట్టిగా మాట్లాడతాము. ఎందుకు పిలవరో తెలియదు. మేము కూడా ఎన్నుకోబడ్డ నియోజకవర్గ ప్రజాప్రతినిధులం. మేము పోవడానికి వీలు లేదని చెప్పి నిర్ధారించిన కలెక్టర్ ఏవరు? జిల్లా పరిషత్

ఛైర్మన్ ఎవరు? 40,60 ఊళ్ల మంది ఎంఎల్‌ఏని ఎన్నుకుంటున్నారు. 80 ఊళ్లకు వారు పోవడం లేదా? కాబట్టి మమ్ములను కూడా అలాగే పిలవాలి. ప్రొటోకాల్ అమలు చేస్తే చేయమనండి, లేకుంటే లేదు. దాని వెంట వెళ్లాలని లేదు. నాలుగు జిల్లాలకు ఎన్నిక అయ్యాము. నాలుగు జిల్లాల్లో మీటింగులకు వెళ్లాలి. స్పెషల్ ఇన్వైటి అయినా ఏమి పేరు పెడతారో తెలియదు. వారి ఇష్టం. మొన్న ఉట్నూరులో డిఆర్‌సిలో పిలిచారు. ఐటిడిఏకి పిలవలేదు. డిఆర్‌సి మూడు గంటలకు అనుకుంటే, నేను కరెక్ట్‌గా మూడు గంటలకే అక్కడ ఉన్నాను. అక్కడ ఐటిడిఏ మీటింగ్ జరుగుతోందన్నారు. మిమ్ములను పిలవలేదని వారన్నారు. అప్పుడు నాకు చాలా బాధ కలిగింది. మీరు ఎవరు నన్ను పిలవకుండా ఉండడానికిఅని నేను అన్నాను. నా నియోజకవర్గంఅని చెప్పాను. నామినేటెడ్ మెంబర్ అయినా ఊరుకోరు. నేను ఎలెక్టడ్ మెంబర్. నన్ను రావద్దని అనడానికి మీరు ఎవరని ప్రశ్నించాను. వెంకటరావు, ఎంఎల్‌సి గారికి, ప్రేమ్‌సాగర్ రావుగారికి నేమ్ బోర్డ్స్ పెట్టారు. నాకు బోర్డ్ కాదుకదా, ఛైర్ కూడా వేయలేదు. ఎవరయినా అలా అయితే ఊరుకుంటారా? నేను ఛైర్ వేయించుకొని కూర్చున్నాను. నేను ఊరుకుంటానా?

(సభలో నవ్వులు )

ఎన్నుకొన్న నియోజకవర్గంలో ఆహ్వానం లేకుండా ఉంటే ఎంత అవమానకరం? కలెక్టర్ ఐఏఎస్ అయితే ఏమిటి? గతంలో ఎంఎల్‌సిగారు మాట్లాడుతూ ఉంటే గ్యాలరీ నుండి చూసేవారము. వారితో సెక్రటేరియట్‌కి వెళితే సదరు సెక్రటరిగారు లేచి నిలబడి కూర్చోండిఅని అనేవారు. ఇప్పుడు ఎక్కడకు వెళ్లినా వారు నిలబడడం లేదు, కూర్చోమనడం లేదు. వారు లేవాలని మా కోర్కె కాదు. మార్పు ఖచ్చితంగా ఉంది, ఎందుకు ఈ మార్పు వచ్చిందని అడుగుతున్నాను. ఎంఎల్‌సిల గౌరవానికి మార్పు వచ్చింది. కౌన్సిల్‌ని రాజశేఖరరెడ్డిగారు తీసుకువచ్చారు. రెండవ అభిప్రాయం లేదు. మమ్ములను వారితో సమానంగా చూడకున్నా కొంచెం ఎక్కువ, తక్కువయినా చూడాలి. మమ్ములను వదిలిపెట్టేస్తే ఎలా? అసెంబ్లీలో లైవ్ టెలికాస్ట్ ఉంది. ఇక్కడ కూడా పెడితే కొట్లాడుకుంటారని అంటే, అక్కడ కూడా లైవ్ టెలికాస్ట్ తీయించండి. అక్కడుంటే ఇక్కడ కూడా ఉండాలి. తమ ఫోటో టివిలో రావాలని తమరికి మనసులో లోపల ఉంటుంది. పెద్ద మనిషి కదా. బయటకు చెప్పరు.

MR.CHAIRMAN: Now, I want to clear don't put your opinion on me. To save the truth I want to go on record.

శ్రీ బి. మోహన్‌రెడ్డిః తమ ద్వారా నేను చెప్పేదేమంటె, ఎవరికయినా తన బొమ్మ టి.విలో రావాలని, తాము మాట్లాడింది టివిలో కనబడాలని అనుకుంటారు, కోరుకుంటారు. మంచిగా మేము మాట్లాడుతున్నది ప్రజలు వినాలని మేమూ కోరుకుంటాము. అందులో తప్పు ఏమి ఉంది? తమ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరేదేమంటే, అక్కడ లైవ్ టెలికాస్ట్ ఉంది. ఇక్కడా ఉండాలి. ఉండేలా చేయమనండి. స్థలం లేకుంటే నాగేశ్వరరావుగారు చెప్పినట్లుగా అరగంటకి ఒకటి రిలీజు చేయాలని కోరుతున్నాము. ప్రజలు ఏది ముఖ్యమైతే అదే చూస్తారు. కాబట్టి అక్కడ లైవ్ టెలికాస్ట్ లేకుంటే ఇక్కడ కూడా అవసరం లేదు. అక్కడా ఉండాలి, ఇక్కడా ఉండాలి. లైవ్ టెలికాస్ట్ లేకపోవడంవల్ల శాసనమండలి ఫలానా తారీఖున ప్రారంభం అవుతూ ఉంటే అసెంబ్లీ ప్రారంభమవుతోందన్నారు కానీ అసెంబ్లీ, శాసనమండలి ప్రారంభమవుతోందని ఎక్కడా వ్రాయలేదు. వ్రాస్తే చూపించమనండి.

మ.1.10

అధ్యక్షా, ప్రస్తుతం మూడు, నాలుగు రోజుల నుండి శాసనమండలి సమావేశాలు జరుగుతున్నట్లు, మా పేర్లు అయితే ఇవ్వలేదు కాని ఇద్దరు, ముగ్గురు ఎం.ఎల్.సీలు మాట్లాడినట్లు మీడియాలో పేర్లు ఇస్తున్నారు కాబట్టి

శాసనమండలి సమావేశాలు కూడా జరుగుతున్నట్లు ప్రజలకు తెలుస్తోంది. శాసన మండలి సమావేశాల గురించి లైవ్ ఇస్తే శాసనమండలి ఎంత బాగా నడుస్తుందనేది ప్రజలకు తెలుస్తోంది. రాజశేఖర రెడ్డి గారు శాసనమండలిని పునః ప్రారంభించడం వల్ల ఏ విధంగా ఉపయోగముంటుందనేది లైవ్ ద్వారా ప్రజలకు తెలియడానికి అవకాశం ఉంటుంది. రెండు సభల సమావేశాల గురించి లైవ్ ఇస్తే ప్రజలు ఏది ఇష్టం ఉంటే అది చూస్తారని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. రెండవది, శాసనమండలి సభ్యులు మంత్రులుగా లేకపోతే శాసనమండలికి విలువ ఎట్లా వస్తోంది? మండలి ప్రారంభించి రెండు సంవత్సరాలు అయినా మొన్నటి వరకు ఒక్క మంత్రి కూడా ఇక్కడి నుండి లేరు. రోశయ్య గారు ఈ మధ్యనే ఇక్కడ నుండి మంత్రిగా నియమించబడ్డారు. శాసన మండలి నుండి మహారాష్ట్రలో ఆరుగురు, కర్నాటకలో ఐదుగురు అలా శాసనమండలి ఉన్న ప్రతి రాష్ట్రంలోను ఐదారుగురు మంత్రులున్నారు. ఇక్కడ నుండి రోశయ్య గారి ఒక్కరితో ప్రారంభమయింది కాబట్టి నేను కాదనడం లేదు. ఇక్కడ కూడా ఐదారుగురికి మంత్రి పదవులు ఇస్తే శాసనమండలి విలువ కూడా పెరుగుతోంది. శాసనమండలిలో కూడా మంత్రులున్నారనే భావన ప్రజలలో కలుగుతుంది. గతంలో, ముఖ్యమంత్రిగా చేసిన భవనం వెంకట్రామ్ గారు శాసనమండలి నుండి వెళ్లిన వారే. అప్పుడు ఆయన విద్యాశాఖ మంత్రిగా ఉండే వారు. రాజశేఖర రెడ్డి గారు కూడా గతంలో విద్యాశాఖ మంత్రిగా ఉండి ముఖ్యమంత్రి అయ్యారు. పివి నరసింహారావు గారు కూడా విద్యాశాఖ మంత్రిగా ఉండి ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి అయ్యారు. విద్యాశాఖ మంత్రికి, ముఖ్యమంత్రికి ఆ విధంగా లింక్ ఉన్నది. అహ్మదుల్లా గారు కూడా ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలున్నాయి.

(నవ్వులు)

ఎందుకంటే, విద్యాశాఖ మంత్రి నుండి నేరుగా ముఖ్యమంత్రి అవుతున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : కోటాను ఏమి ఫిక్స్ చేయలేదు.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఇక్కడున్న క్యాంటిన్ పరిస్థితి ఏమీ బాగా లేదు. అసెంబ్లీలో ఉన్న క్యాంటిన్ పరిస్థితి చూస్తే చాలా షాందార్ ఉంది.

(నవ్వులు)

ప్రెస్ వాళ్లు కుర్చీలు వేయించండని కోరితే మీ దృష్టికి తీసుకువచ్చి బయట కుర్చీలు వేయిస్తే దానికి ప్రెస్ వాళ్లు తృప్తిగా లేరు. ప్రెస్ వాళ్లకు కూడా లోపల అరేంజ్ చేస్తే మనకేమి ఫరక్ పడదు. ఇంతకు ముందు లాగానే పెట్టండి. లోపల పెట్టినా, బయట పెట్టినా శాసనమండలికి ఎంత ప్రాముఖ్యత రావాలో అంతే వస్తుంది. బయట కుర్చీలు వేస్తే ప్రెస్ వాళ్లు ఫీల్ అవుతున్నారు.

విశ్వవిద్యాలయాల బోర్డులలో ఎం.ఎల్.సీలను మెంబర్లుగా వేస్తామని చెప్పి చెన్నారెడ్డి గారు వెళ్లిపోయారు. దివాకర్ రెడ్డి గారు ఎం.ఎల్.సీలకు జిల్లాపరిషత్‌ల నుండి ఆహ్వానాలు వస్తాయని చెప్పి ఆయన మంత్రి పదవిలోకి మరల రాలేదు.

(నవ్వులు)

ఒకళ్లేమో వెళ్లిపోతే మరొకరు మంత్రిగా రాలేదు. వీళ్లు నెగిటివ్‌గా తీసుకుంటున్నారు. శాసనమండలి సభ్యులకు ఎప్పుడైతే బోర్డులలో శాశ్వత సభ్యత్వం కల్పిస్తారో అప్పుడే మంత్రులు శాశ్వతంగా అధికారంలో ఉండటానికి అవకాశం ఉంటుంది. విశ్వవిద్యాలయాలలో మెంబర్లుగా ఎం.ఎల్.సీలను వేస్తే డామినేట్ చేస్తారనేది వాస్తవం కాదు. విశ్వవిద్యాలయాలలో మెంబర్లుగా ఎం.ఎల్.సీలను వేస్తే తప్పకుండా న్యాయం జరగడంతోపాటు లాభాలున్నాయనే విషయాన్ని మీ ద్వారా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. కౌన్సిల్ అంటే పునరావాస కేంద్రంగా ఉండకూడదనేది నా అభిప్రాయం. ఉన్న కొద్ది రోజులు గౌరవంగా ఉండాలి. పదవి లేకపోతే పోయేది ఏమీ లేదు. గతంలో యూనియన్ లీడర్‌గా చాలా సంవత్సరాలు చేశాను. ఇప్పుడున్న ఎంఎల్‌సీల ముందు లైడిటెక్టర్ పెట్టి ఎంఎల్ఏ కావాలా, ఎంఎల్‌సీ కావాలా అని కోరుకోమంటే ఎంఎల్ఏనే కావాలని కోరుకుంటారు. ఒకళ్లు కూడా ఎంఎల్‌సీ కావాలని కోరుకోరు.

(నవ్వులు)

దానికి కారణం ఏమిటంటే, శాసనసభకు ఎక్కువ ప్రాముఖ్యతను ముఖ్యమంత్రి గారు ఇస్తారు కాబట్టి అందరూ శాసనసభకే పోవాలనుకుంటారు. ముఖ్యమంత్రిగా ఎవరున్నా శాసనసభకు ప్రాముఖ్యతను ఇవ్వాల్సిందే. ఎంఎల్ఏల నుండే ముఖ్యమంత్రి ఎన్నుకోబడతారు కాబట్టి దాని ప్రాముఖ్యత దానికి ఉంది. అది సహజమే కాని అదే సమయంలో ఎంఎల్‌సీలకు కొన్ని చైర్మన్ పోస్టులు, టీటీడి బోర్డులో మెంబర్లుగా ఇవ్వాలి. ప్రస్తుతమున్న టీటీడీ బోర్డులో మెంబర్లుగా ఎంఎల్ఏలకే అవకాశం ఇచ్చారు కాబట్టి దీని గురించి ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఇదంతా ముఖ్యమంత్రి గారి ఇష్టం కాబట్టి కాదనడం లేదు. అలానే, ఎం.ఎల్.సీ లకు సెక్యూరిటీగా చిన్న, చిన్న తుపాకులు ఇచ్చారు. ఆ చిన్న గన్‌లను లోపల పెడితే వాళ్లు సెక్యూరిటీ వాళ్లో, స్నేహితుడో అనేది తెలియదు. సెక్యురిటీ వాళ్లు భుజం మీద తుపాకి పెట్టుకుంటే చూచే వాళ్లకు కూడా వీరు ఎం.ఎల్.ఏ అనో, ఎం.ఎల్.సీ అనో ప్రజలకు అభిప్రాయం కలుగుతోంది.

(నవ్వులు)

అప్పుడు అవతల వాళ్లు కూడా ఏమి ఎటాక్ చేయకూడదని జాగ్రత్తగా ఉంటారు కాబట్టి పెద్ద గన్ ఉండాలనేదే నా అభిప్రాయం. ఎంఎల్ఏలకు, ఎంఎల్‌సీలకు ఇచ్చే సెక్యూరిటీలో తేడా ఉండడమనేది మంచి పద్ధతి కాదని నా ఆలోచన. ఎంఎల్‌సీలకు అరేంజ్ చేసే తుపాకులలో తారతమ్యం ఉండకూడదనే విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. గత కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోను, ప్రస్తుత రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వంలోను ఎంఎల్‌సీలకు ఇళ్ల స్థలాలు ఇచ్చారు. ఎం.ఎల్.సీలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే ధైర్యం, సత్తా కాంగ్రెస్ ముఖ్యమంత్రులకే ఉందని దీనిని బట్టి తెలుస్తోంది. ఇళ్ల స్థలాలకు సంబంధించిన విషయం మీద కోర్టులో కేసు ఉంది కాబట్టి ప్రభుత్వం ఇప్పుడు ఏ నిర్ణయం తీసుకోలేని పరిస్థితిలో ఉంది. ఎంఎల్‌సీలకు కావలసిన అన్ని సౌకర్యాలను, సదుపాయాలను కల్పించవలసిందిగా గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారిని మరొకసారి కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు కృతజ్ఞతలు తెలియచేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి (అసెంబ్లి) : అధ్యక్షా, ఎంఎల్‌సీల కర్టిసీస్, ప్రొటోకాల్ మీద ఇప్పటివరకు గౌరవ సభ్యులు వ్యక్తపరచిన అభిప్రాయాలతో ఏకీభవిస్తున్నాను. ముఖ్యంగా, ప్రియతమ నాయకురాలు సోనియాగాంధీ గారి చొరవతో రాజశేఖర రెడ్డి గారి వల్ల రెండు సంవత్సరాల క్రితం శాసనమండలి వచ్చిందనే విషయం మనందరికి తెలుసు. MLC అంటే Member of Leisure Council. Leisure అనే పదాన్ని ఎందుకు చెపుతున్నానంటే not

in hurry, time spent not working in an unhurried way without hurry. అధ్యక్షా, ఎంపీ పదవి ఎలా ఉందో చూడండి. మెంబర్ ఆఫ్ పార్లమెంట్ అంటే ఆయన లోక్‌సభ సభ్యుడా లేక రాజ్యసభ సభ్యుడా అనేది తెలియదు. ఎంపీ ఈజ్ ఎంపీ. కాని ఇక్కడ ఎంఎల్ఏ కు అయితే ఎంఎల్ఏ అని ఉంటుంది కాని ఎంఎల్‌సీ అంటే చెప్పుకోవాల్సిన పరిస్థితి ఉంది. ఎందుకంటే, రాజ్యాంగా స్ఫూర్తికి విరుద్దంగా శాసన మండలి రద్దు అయి మరల చాలా కాలం విరామం తరువాత పునః ప్రారంభించడం వల్లనో లేక మరే కారణం వల్లనో ఈ పరిస్థితి వచ్చింది. అధ్యక్షా, ఎంఎల్‌సీలకు మీ రక్షణ ఉన్నప్పటికీ, అధికారాలు ఇస్తున్నప్పటికీ, ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నప్పటికీ కూడా అమలులో కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ప్రభుత్వానికి రెండు సభలూ రెండు కళ్లు వంటివి కాబట్టి అధికారాలు, సౌకర్యాలు రెండింటికి సమానంగా ఉంటే బాగుంటుందని, అర్థవంతంగా ఉంటుందనే గౌరవ సభ్యులందరి అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాను. కర్టసీస్‌ను విస్తరింప చేయడంలో కాని, ప్రొటోకాల్ పాటింటడంలో కాని ఎంఎల్ఏ లకు ఎంఎల్‌సీలకు కొంత తేడా కనపడుతోంది. ప్రారంభోత్సవాల సమయంలో శిలాఫలకాల మీద కూడా లోకల్ ఎంఎల్ఏ ప్రభావం వల్లనైతే నేమి లేక మరో కారణం వల్లనైతే నేమి కొన్ని చోట్ల ఎంఎల్‌సీ అన్న దగ్గర బూతద్దం పెట్టి చూడవలసిన పరిస్థితి ఉంది. ఉదాహరణకు, పొంగులేటి సుధాకర రెడ్డి అని రాయడానికి బదులు పి.ఎస్. రెడ్డి, ఎంఎల్‌సీ అని రాస్తారు. అక్కడున్న లోకల్ అధికారులను అడిగితే మేము రాసాం కదా అంటారు. నాకైతే ఇటువంటి సంఘటనలు జరగలేదు కాని నా దృష్టికి వచ్చిన సంఘటనలను చెపుతున్నాను. ఆ రకంగా ఎంఎల్‌సీల పరిస్థితి ఉందని తెలియచేస్తున్నాను. ఇక్కడున్న క్యాంటిన్ పరిస్థితి గురించి గౌరవ సభ్యులు చెప్పారు కాబట్టి రిపీట్ చేయడం లేదు. పువ్వాడ నాగేశ్వరరావు గారు చెప్పినట్లు హౌస్ షిఫ్టు అనేది సాధ్యమైతే పరవా లేదు కాని, ఈ లోపు పాత హాల్ ఏదైతే ఉన్నదో దానిని చిన్నగా ఒక సెంట్రల్ హాల్ లాగా పెడితే, కేఫ్టేరియా పెడితే బాగుంటుందని నా అభిప్రాయం. ఇటీవల శాసనమండలికి సెలవు ప్రకటించినప్పుడు..., నా లాంటి వారు పర్సనాలిటీ ఉన్నవారు ఏదో చొరవతో, ఐడెంటిఫికేషన్‌తో ముందుకు చొచ్చుకుపోగలరు కాని, మన కాంపౌండ్‌లోనే శాసనసభ దగ్గర ఎంపీలను, ఎంఎల్‌సీలను గేట్ దగ్గర ఆపేశారు. ఆ చర్యతో ఎంపీలు, ఎంఎల్‌సీలు అవమానంగా ఫీల్ అయి వెనుకకు పోయిన సంఘటలు జరిగాయి. పోలీసులను నేను తప్పు పట్టడం లేదు కాని రెవ్యూ చేసేటప్పుడు శాసనసభ సెక్రటేరియట్‌కు స్పెసిఫిక్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వండని కోరుతున్నాను. రెండు సభలు శాసనాలు చేసే చట్టసభలు కాబట్టి సమాన హక్కులుండాలి. ప్రొటోకాల్ ప్రకారం ఛైర్మన్ తరువాతే స్పీకర్ వస్తారు. జీవో ప్రకారం ప్రొటోకాల్ ఏమిటంటే ఎంపీ, ఎంఎల్‌సీ తరువాత ఎంఎల్ఏ వస్తారు. ఇంత బ్రహ్మాండంగా అవకాశమిచ్చారు. కొంతమంది గౌరవ సభ్యులు ఏదో వంకర మాటలు మాట్లాడినప్పటికీ, ఇక్కడకు రావాలనే పరిస్థితి క్రియేట్ అయినప్పటికినీ మేమందరం కూడా we are very proud of Mr. Y.S.Rajasekhara Reddy and we are very proud of Smt.Sonia Gandhi. మా అందరిలో కూడా చాలా కపాసిటీ ఉంది. ఎంఎల్ఏలకు డైరెక్ట్‌గా పబ్లిక్‌తో టచ్ ఉన్నప్పటికీ ఎంఎల్‌సీలకు కూడా ప్రజలతో చాలా సంబంధాలున్నాయి. ఎంఎల్‌సీలంటే ఎంఎల్ఏల కంటే ఎక్కడా తక్కువ కాదు. ఇక్కడున్న వారిలో చాలా మంది చాలా, చాలా మూవ్‌మెంట్స్‌నుండి, ఉద్యమాల నుండి వచ్చిన వాళ్లున్నారు. తెలివిగల వాళ్లున్నారు కాబట్టి వివక్షత ఉండడం అనేది బాగుండదు. భావ్యం కూడా కాదు. సవతి తల్లి ప్రేమ అనేది ఎక్కడా కనపడకూడదనేది నా భావన కాబట్టి ఆ దిశలో చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కోరుతున్నాను. ఎంఎల్‌సీలకు ప్రొటెక్షన్ ఇవ్వాలి. ఎంఎల్‌సీలకు గౌరవమర్యాదలు ఎట్టి పరిస్థితిల్లో తగ్గకూడదు.

మ.1.20

నేనెందుకంటున్నానంటే –Member of Leisure Council కాదు Member of Legislative Council అని ఉంటే బాగుంటుంది. అసలు Member of Legislature ఉంటే బాగుంటుంది. ఆయన MLA కావచ్చు, MLC

కావచ్చు. MP లాగా ML అని పెడితే బాగుంటుంది. టోల్ గేట్ దగ్గర MLC అంటే ఓహో ఇదికూడా ఒకటి ఉందా అనే పరిస్థితి కాకుండా ఉంటుంది. ముఖ్యమంత్రిగారి సమక్షంలో ఈ నాటి కరువు పరిస్థితిలో మాకున్న ప్రివిలేజెస్, గురించి మాట్లాడడం భావ్యం కాదు, బయట ప్రజలు కూడా ఇలాంటి పరిస్థితులలో వీళ్లు ఇలాంటి ఫెసిలిటీల గురించి మాట్లాడుతున్నారనిఅనుకుంటారు గానీ in compulsion మా స్టేటస్, డిగ్నిటీ, మా ప్రొటెక్షన్, కానిస్టిట్యూషనల్ రైట్స్ కాపాడే పరిస్థితులలో అన్ని చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాను. ఇవాళ కరువు పరిస్థితులలో మాకు కల్పించే ఫెసిలిటీలలో తగ్గించే కార్యక్రమంలో, పొదుపు చర్యలలో భాగంగా నావంతుగా నేను ప్రభుత్వం చెప్పిన విధంగా పాటిస్తానని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు కూడా ఇందుకు సహకరిస్తారని నేను భావిస్తున్నాను. ఎందుకంటే ఎంతో విశ్వసనీయత ఉన్న ముఖ్యమంత్రి, దమ్మున్న ముఖ్యమంత్రికాబట్టి ఇటువంటి పనులు చేస్తున్నప్పుడు మనం సహకరించాలి. శాసనాలు చేసే సభలో ఉన్న సభ్యులమందరమూ కలిసి ఆ దిశలో austerity measures లో ప్రభుత్వానికి సహకరించవలసిన బాధ్యత మనపై ఉన్నది. ఎకానమీ టికెట్లు, ఇంకేరకమైన పొదుపు చర్యలకైనా మేము సిద్ధంగా ఉన్నామని సభద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి తెలియచేస్తున్నాము. మాకున్న రైట్స్ ప్రకారం, ప్రొటెక్షన్, ఫెసిలిటీలు, కర్టెసీలు తప్పకుండా ఉండేటట్లు చూడవలసిందిగా కోరుతున్నాము. ఈ విషయమై క్రింది స్థాయి అధికారులకు కూడా మెసేజ్ వెళ్లాలి. ఉప్పు, కారం, అన్నీ సమపాళ్లతో ఉన్న కూరలున్న భోజనం తింటే బాగుంటుంది, చప్పటి భోజనంలాగా కాకుండా శాసన మండలిలో సభ్యుల ఫెసిలిటీలు కూడా శాసనసభ సభ్యులకు ఇచ్చిన విధంగా సమపాళ్లలో ఉండాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాము. ఇలాంటి కరువు పరిస్థితులలో in a true letter and spiritతో చెయ్యవలసిందిగా కోరుతున్నాను. యాక్చువల్ శాలరీలో 20% కట్ అని అన్నట్లున్నారు. If I believe subject to correction కానీ మాకు వచ్చే నలభైవేలల్లో ఇరవైశాతం వర్తించేటట్లు మేమందరం ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్‌కు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. అన్ని ఫెసిలిటీలో whatever we are getting privileges as MLCs దాంట్లో ఈ సంవత్సరం వరకు 20% ఈ ప్రభుత్వానికి ఉడతా భక్తిగా సహాయం చెయ్యడానికి నా వరకు నేను సిద్ధంగా ఉన్నాను. ఎమ్ఎల్‌సిల ప్రివిలేజెస్, కర్టెసీ విషయంలో ముఖ్యమంత్రిగారు సంబంధిత అధికారులకు ఆదేశాలిస్తారని ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

(ఈ దశలో సభ్యులు శ్రీ బి. మోహన్ రెడ్డి గారు కరువుపై తాము కూడా కొంత మొత్తాన్ని డొనేట్ చెయ్యడానికి సిద్ధంగా ఉన్నామని తెలియచేశారు. )

మిస్టర్ ఛైర్మన్ : మొత్తం హౌస్‌కు సంబంధించిన సభ్యులందరూ కలిసి కరువుపై ఇంత డొనేట్ చేస్తామని మాట్లాడుకొని ఏకాభిప్రాయానికి వచ్చిన తరువాత చెపుదాము. That we will discuss outside the House and announce. ఫ్లోర్ లీడర్లతో మాట్లాడి అనౌన్స్ చేద్దాము.

శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్ : నేను గతంలో ఒక డిఆర్‌సి మీటింగ్‌కు నల్గొండ వెళ్లాను. ఒక ఎమ్ఎల్‌ఏ గారు I don't want to name him. ఆయన ప్రజా సమస్యలపై నీకేం తెలుసయ్యా ముందు నన్ను మాట్లాడనివ్వు అన్నారు. అంటే ఎమ్ఎల్ఏ గారే ఎమ్ఎల్‌సీలను ఆ విధంగా చూస్తున్నారంటే ఇక మిగతావాళ్ల పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించండి. అధ్యక్షా, తమరు మమ్మల్ని హెడ్‌మాస్టర్‌లాగా డిసిప్లెన్‌లో పెడుతున్నారు. మేము స్కూల్ హెడ్‌మాస్టరుకు కూడా భయపడలేదు, మీకు భయపడుతున్నాము. ప్రతిరోజు మనం ప్రజాసమస్యలమీదనే చర్చిస్తున్నాము. ఆ సమస్యలమీద మన చర్చలు ప్రజలకు తెలియాలంటే శాసనసభలోలాగా ఇక్కడ కూడా లైవ్ టెలికాస్ట్ జరగాలి. ఈ సభకూడా ప్రజా సమస్యలపైన సమానంగా స్పందిస్తోంది, ఇక్కడ కూడా అర్థవంతమైన

చర్చలు జరుగుతున్నాయనే అభిప్రాయం ప్రజలకు మనం కలిగించిన వాళ్లం అవుతాము. నేను మీ ద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురాదల్చుకున్నదేమంటే –

- From time to time several instructions are being issued. స్టేట్ గవర్నమెంట్‌లో కేంద్రప్రభుత్వం నుండి ప్రొటోకాల్‌గురించి ఆర్డర్స్ వస్తున్నాయి. కానీ అవి ఇంప్లిమెంట్ కావడం లేదు. ప్రొటోకాల్ ప్రొసీజర్ వయొలేట్ అవుతున్నది. మేము ఇచ్చే లెటర్లకు ఎకనాలెడ్జ్‌మెంటు రావడం లేదు. I am very sorry to say that I have not received any single acknowledgment so far expect from the Chief Minister's Peshi. చాలామంది ఆఫీసర్లకు ప్రోటోకాల్ ప్రకారం ఎమ్‌ఎల్‌ఏలను, ఎమ్‌ఎల్‌సిలను ఏ విధంగా గౌరవించాలో తెలియదు. మేము ఛీఫ్ సెక్రటరీగారికి కరస్పాండెన్స్ పంపిస్తే రొటీన్ కరస్పాండెన్స్‌కింద చూస్తున్నారు కాబట్టి అఫీషియల్ రెవ్యూస్‌లో ప్రొటోకాల్ ప్రొసీజర్‌ను అధికారులకు చెప్పవలసిందిగా కోరుతున్నాను. గ్రాడ్యుయేట్ రెప్రజెంటేటివ్స్‌గా ఈ హౌస్‌లో దాదాపు 8 మంది సభ్యులము ఉన్నాము. మాకు ఒక్కొక్కళ్లకి రెండునుండి నాలుగు జిల్లాలు ఉన్నాయి. నేను 3 జిల్లాలను రెప్రజెంట్ చేస్తాను. నేను గతంలో కూడా ఈ విషయమ్మై అడిగాను. మాకు జిల్లాలోని అన్ని మీటింగ్స్‌లో special invitee గా ఆహ్వానించే సాంప్రదాయం పెట్టాలి. గతంలో ఇదే హౌస్‌లో గవర్నమెంట్ ఎష్యూరెన్స్ ఇచ్చింది. Administrative instructions ఇస్తాన్నారు గానీ కానీ అది జరగలేదు. మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని మళ్లీ అటువంటి ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వమని కోరుతున్నాను. మేము ఎన్నికైన ప్రాంతాల సమస్యలను ప్రస్తావించాలి కదా. ఆ గౌరవం లేక చాలా ఇబ్బందులు పడుతున్నాం .

- వైఫై ఇంటర్‌నెట్ ఫెసిలిటీని శాసనసభలో క్రియేట్ చేశారు. అదేవిధంగా ఓల్డ్ అండ్ న్యూ ఎమ్‌ఎల్‌ఏ క్వార్టర్స్‌లో కూడా పెడితే మెంబర్లకు అనుకూలంగా ఉంటుంది. మనం కంప్యూటర్ యుగంలో ఉన్నాం. దానికి పెద్దగా ఖర్చు కూడా కాదు. ఈ విషయమ్మై ముఖ్యమంత్రిగారిని తగుచర్యలు తీసుకోవలసిందిగా తమద్వారా కోరుతున్నాము.

- కమిటీ హాల్స్ విషయమ్మై ఓల్డ్ అండ్ న్యూ ఎమ్‌ఎల్‌ఏ క్వార్టర్స్‌లో మేము ప్రెస్ మీట్ పెట్టాలన్నా, లేక వంద మందితో సమావేశం జరపాలన్నా ఇబ్బంది అవుతోంది. అందుకు ఒక కమిటీ హాల్‌ను ఏర్పాటు చేసి నామినల్‌గా ఫీజును కలెక్ట్ చేసుకుంటే బాగుంటుంది. ప్రెస్, మీడియా వాళ్లతో మీటింగ్స్ అయినప్పుడు లైవ్ టెలికాస్ట్ ఉండే విధంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఇది మినిమమ్ ఫెసిలిటీ. దీనిని ప్రొవైడ్ చెయ్యవలసిందిగా తమద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాము.
- టిటిడి, అర్బన్ అథారిటీ, స్టేట్ కార్పొరేషన్, డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్‌లో సమావేశాలలో ఎమ్‌ఎల్‌ఏలతోబాటు ఎమ్‌ఎల్‌సీలను కూడా పిలిచేటట్లుగా చూడాలి.
- ఎష్యూరెన్స్ కమిటీ ఛైర్మన్ పదవి అపోజిషన్ పార్టీకి ఇచ్చేటటువంటి కొత్త సాంప్రదాయాన్ని ఈ ప్రభుత్వం మొదలు పెడితే బాగుంటుంది. ఇటువంటి పద్ధతి బీహార్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో ఉన్నది. అసెంబ్లీలో P.A.C Chairman పదవిని అపోజిషన్ వారికి ఇచ్చే సాంప్రదాయాన్ని ఆల్‌రెడీ కొనసాగిస్తున్నారని తమ దృష్టికి తీసుకువస్తున్నాను.
- అదే విధంగా ఓల్డ్ అండ్ న్యూ ఎమ్‌ఎల్‌ఏ క్వార్టర్స్‌లో లైబ్రరీ ఫెసిలిటీని కొనసాగించాలి.
- సెక్యూరిటీ విషయంలో కూడా డిస్పారిటీ ఉన్నది. ఎమ్‌ఎల్‌ఏలకు ఇద్దర్ని ఇస్తున్నారు. మాకు కూడా 1+1 ఇవ్వండి. ఒక్కక్కరినే ఇవ్వడం వల్ల, వాళ్లు కారీ చేసేది చిన్న వెపన్ అవడం వల్ల నా పక్కన ఉన్నది

గన్ మానా లేక ఫ్రెండా అనేది తెలియడంలేదు. మనవెంట సెక్యూరిటీ ఉన్న విషయం బయటవాళ్లకు తెలిస్తేనే మన రిస్క్ 50% తగ్గుతుంది. కాబట్టి లాంగ్ వెపన్ ఇచ్చే విషయం పరిశీలించాలి. ఎందుకంటే సెక్యూరిటీ పరంగా ఇది మాకు చాలా ఆందోళన కలిగించే విషయం. ఎమ్ఎల్ఏలకు సెక్యూరిటీ ఏ విధంగా ఇచ్చారో అదే విధంగా ఇక్కడకూడా ప్రొవైడ్ చెయ్యాలి.

మ. 1.30

న్యూ ఎం.ఎల్.ఏ క్వార్టర్స్‌లో గేట్లకు సంబంధించి – ఇందులో సమావేశాలు జరుగుతున్నప్పుడు entry gate దగ్గర రావడానికి, వెళ్ళడానికి చాలా congestedగా ఉంటోంది. Both gatesని తెరిపించండి, other side gateని వాడితే, ఒకటి exitకి, ఒకటి entryకి పనికివస్తుంది. వీటిని సెక్యూరిటీ పరంగా మూసివేశారని తెలిసింది. దయచేసి వీటిని కూడా పరిశీలించమని కోరుతున్నాను.

పార్లమెంట్ పద్ధతిలో వలెనే ఇక్కడ కూడా స్టాండింగ్ కమిటీస్ ఉంటే బాగుంటుందని, ఈ కమిటీస్ గురించి ఇంతకుముందే సభ్యులు, రోశయ్యగారు కూడా చెప్పారు. నా అనుభవంతో నేను కూడా చెపుతున్నాను, పార్లమెంట్‌లో ఉన్నటువంటి స్టాండింగ్ కమిటీస్ చాలా responsiveగా అక్కడ డిపార్టుమెంట్లు పనిచేస్తాయి, lot of information ఇస్తాయి. సభ్యులు కూడా వారి అభిప్రాయాన్ని ఆ కమిటీలలో వ్యక్తపరచడానికి అవకాశం ఉంటున్నది. Governanceలో వారు పాలుపంచుకొనే అవకాశం కూడా కనపడుతోంది. అదేవిధంగా ఉభయ సభల నుంచి కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు కనుక అంగీకరిస్తే, స్టాండింగ్ కమిటీలు వేసినట్లయితే, గవర్నెన్స్ గురించి సంపూర్ణ అవగాహన సభ్యులందరికీ ఏర్పడుతుంది. Functioning of Government గురించి, చాలా సందర్భాలలో ఇక్కడున్నటువంటి సభ్యులకు తెలియకపోవడం వల్ల, ఎక్కువ ప్రశ్నలు వేస్తున్నారు. కావున స్టాండింగ్ కమిటీలు ఏర్పాటు చేసే విషయాన్ని చాలా ప్రాముఖ్యమైన అంశంగా భావించి, గౌరవ ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని వీటిని ఏర్పాటు చేయాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, అందరూ ఫ్లోర్ లీడర్స్‌కి ఎక్కువ అవకాశం ఇస్తారు, నేను ఇండిపెండెంట్ అభ్యర్థిని కాబట్టి నాకు సభలో మాట్లాడడానికి రెండు నిమిషాలే మాట్లాడమంటారు నేనేమి చెయ్యాలి?

MR. CHAIRMAN : Mr.Subba Reddy it is 1.30 P.M. Now, I am going to close. Please, conclude. You are the only representative for all independent Members.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : థాంక్యూ సర్. ఎందుకంటే, గౌరవ ముఖ్యమంత్రిగారు బయటకు వెడితే ఎందుకు మాట్లాడాలిలే అనుకున్నాను, నా అదృష్టం కొద్ది వారు తిరిగి సభకు వచ్చారు. ఇక్కడున్న సభ్యులకు, ముఖ్యమంత్రిగారికి నేను ఎవరైనది, ఏమిటనేది తెలుసు.

(సభలో నవ్వులు)

మొదటిది – పార్లమెంట్‌లో బెస్ట్ పార్లమెంటేరియన్ అనే దానిని ఏర్పాటు చేశారు. ఇక్కడ కూడా బెస్ట్ ఎం.ఎల్.ఏ.లు, ఎం.ఎల్.సి.లు అని ఏర్పాటు చేస్తే బావుంటుందని నా సలహా.

MR. CHAIRMAN : That proposal is there before me and the Speaker.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, ఆయా నియోజకవర్గాలలో ఉన్నటువంటి టీచర్లు, గ్రాడ్యుయేట్ ఎం.ఎల్.సి.లను యూనివర్శిటీలో Executive Council Membersగా పెట్టాలనేటటువంటిది రెండవ విషయం. స్థలాలకు అలాట్‌మెంట్ అయిపోయిందని గౌ.సభ్యులు ఇంద్రసేనారెడ్డిగారు చెప్పారు. అది కోర్టులో ఉందని, ఆ పరిస్థితిని త్వరగా పరిష్కరించే ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను. శ్రీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ కరువుకు సంబంధించి అందరూ స్పందించవలసిందని అన్నారు, ఆయనే కాకుండా సభ్యులు ప్రతి ఒక్కరూ కూడా స్పందించినట్లయితే బాగుంటుంది. ఏదైనా మీ ఆదేశం ప్రకారం మేమంతా నడుచుకుంటాం. ఎం.ఎల్.సి.లకు నిధులు అడిగితే, ఎం.ఎల్.ఏ.లకు కూడా నిధులు తీసేశామన్నారు, ఈ విషయం చాలా బాధాకరం. క్రిందటిసారి సభలో పుత్తా నరసింహారెడ్డిగారున్నారు, ఇప్పుడు లేరు, మొత్తం 75 మంది సంతకాలతో ఒక రిప్రజెంటేషన్ తయారుచేసి గౌరవ ముఖ్యమంత్రిగారికి ఇచ్చాము. ఆయన ఆలోచన చేస్తామని చెప్పారు. ప్రస్తుత పరిస్థితి బాగుండలేదు. నా యొక్క అభ్యర్థన ఏమిటంటే, ఇతర రాష్ట్రాలలో కూడా కరువు పరిస్థితులు ఉన్నాయి కావున, వారికి కూడా నిధులు శాంక్షన్ చేసి, through MLA, through MLCల ద్వారా వచ్చిన నిధుల మొత్తాన్ని కరువుకు సంబంధించి ఖర్చు పెట్టే ఆలోచన చెయ్యాలని కోరుతున్నాను. ప్రాతినిధ్యానికి సంబంధించి అధికారులు ఎన్ని ప్రోటోకాల్స్ ఎన్నిరకాల జీవోలు ఇచ్చినా, C.M పేషీ తప్ప మిగతా ఏ అధికార వర్గం కూడా స్పందించడం లేదు. రిప్రెజెంటేషన్స్ తీసుకున్న తరువాత – అసలు ఏమి జరుగుతోంది, అన్న దానికి సంబంధించి ఎటువంటి ఇంటిమేషన్ లేకపోవడం అనేది చాలా బాధాకరంగా ఉంది, ఈ విషయాన్ని కూడా సీరియస్‌గా తీసుకుని పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. శాసనమండలికి సంబంధించి working daysని పెంచాలని కోరుతున్నాను. నియోజక వర్గ పరిధిని తీసుకుని, ఓటర్లున్నచోట మాత్రమే ప్రోటోకాల్ వర్తిస్తుందని ఇంతకు ముందు జీవో ఇవ్వడం జరిగింది. నేను కడప కార్పొరేషన్ పరిధిలో ఉన్నాను. నా రిక్వెస్ట్ ఏమిటంటే నేను కడప కార్పొరేషన్ పరిధిలో ఎక్స్ అఫీషియో మెంబర్‌గా ఉన్నా, జిల్లా పరిషత్ జనరల్ బాడీకి పిలవడం లేదు. వాటికి సంబంధించి స్పెషల్ ఇన్వైటీస్‌గా గానీ పిలిచినా వెడతాము, కావున మాకు అటువంటి గౌరవాన్ని కల్పించవలసిందిగా కోరుతున్నాను. అందరికీ జిల్లాపరిషత్ జనరల్ బాడీస్‌లో పాల్గొనే అవకాశాన్నయినా కల్పించాలి. ఇక తరువాత విషయం ఉపాధ్యాయ ఎం.ఎల్.సి.లు కేవలం ఎడ్యుకేషన్‌కి సంబంధించిన ప్రశ్నలే వేయాలా లేక ఇతరత్రా ప్రజాసమస్యల మీద స్పందించే అవకాశం ఉందా? ఎందుకంటే గౌరవ సభ్యులు అప్పుడప్పుడూ ఎడ్యుకేషన్ గురించి మాట్లాడకుండా, ఇవన్నీ ఎందుకు మాట్లాడతారని కొంత మంది అంటుంటే కొంత ఇబ్బందికరమైన పరిస్థితి ఉన్నది, దయచేసి ఈ విషయాన్ని కూడా గమనించవలసిందిగా కోరుతున్నాను. వీరు కూడా ప్రజాప్రతినిధులే. వీళ్లు కూడా elected bodyగా వచ్చినటువంటి వారే, వీరు కూడా సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉద్యమాలను నిర్వహించినటువంటి వారే కావున ప్రజల యొక్క సమస్యలను కూడా ఫోకస్ చేసేటటువంటి అవకాశం కల్పించవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా మిమ్మల్ని ప్రత్యేకంగా కోరుతున్నాను.

నియోజక వర్గంలో వివిధ పనుల గురించి. గౌ. ముఖ్యమంత్రిగారు మేము లెటర్ పెట్టంగానే yes sanction అని వ్రాశారు. నా గ్రామంలో ఒక దేవాలయం నుంచి ఇంకొక దేవాలయం వరకు ఒక సిమెంట్ రోడ్డు వేయడానికి లెటర్ వ్రాశాను. ఇంతవరకు ఆ అమౌంట్ శాంక్షన్ చేయలేదు. కారణమేమంటే లోకల్

ఎం.ఎల్.ఎ.లను అడగముంటారు. ఇలా కొన్ని ఇబ్బందులున్నాయి. రోడ్లు వేయించడం, మంచినీటి సౌకర్యాలు కల్పించడం, గ్రామాలలో ఉన్నటువంటి చిన్న చిన్న ఇబ్బందులు, మొదలైనటువంటి వాటికి సంబంధించి ఏమైనా విజ్ఞాపనలు ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెడితే, ఆయన, ఇతర మంత్రులు స్పందిస్తున్నారు కానీ, క్రింది స్థాయికి వెళ్ళే సరికి అక్కడ నుంచి కదలడం లేదు. కనుక ఈ విజ్ఞాపనలు క్రింది స్థాయి అధికారుల వద్దకు వెళ్ళడం లేదని, ఆ కార్యక్రమాలు సజావుగా నిర్వహించడం లేదనే అంశాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఎం.ఎల్.సి.గా ఈ సభలో వచ్చామంటే, ఇది చాలా గౌరవమైన విషయం, credit goes to Sri Y.S. Rajasekhara Reddy, and Smt.Sonia Gandhi మరియు మీ అందరి సహకారంతో ఇంతవరకూ రాగలిగాము. 23 సంవత్సరముల తరువాత ఈ సభ పునరుద్ధరించబడి, టీచర్ ఎం.ఎల్.సి.ల వలన కౌన్సిల్ పోయింది అన్న విషయం కాకుండా, తిరిగి టీచర్ ఎం.ఎల్.సి.ల వలనే పునరుద్ధరించబడి అందరి ప్రజా సమస్యలు పరిష్కరించి చూరగొనేటటువంటి గౌరవ సభగా ఉండాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

MR.CHAIRMAN: Now, the House is adjourned to meet again tomorrow at 10.00 A.M.

(The House adjourned at 1.38 P.M. to meet again on Tuesday, the 25th August, 2009, at 10.00 A.M.)